ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
10-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 310, పేజీలు : 10+4 వెల : 6.50


ఆయుధ వ్యాపారి విక్టర్ బౌట్‌ను రష్యాకు అప్పగించిన అమెరికా

ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ 5లో

# 'అల'కల్లోలం



సముద్రతీరంలో ఎగసిపడుతున్న అలలు

## మాండూస్ తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

## నెల్లూరు, చిత్తూరు జిల్లాలు సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవు

## కాకినాడ- ఉప్పాడ తీరంలో 10మీటర్లు ముందుకు వచ్చిన సముద్రం

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మాండూస్ తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి.సాధారణ జల్లు వానలుగా ఉన్న ఇవి మోస్తరు నుంచి భారీ వర్షాలుగా మారే అవ కాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి.మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి..ఇప్పటికే సముద్ర తీరాల్లో తుఫాను ప్రభావంతో అలలు ఎగసి పడుతున్నాయి.దీంతో ఆయా ప్రాంతాల్లో బీచ్‌ల సందర్శనాన్ని నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశించింది.పార్కులను మూసివేసింది.తుఫాను ఉధృతమయ్యే చోటు చేసు కునే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నెల్లూరు, చిత్తూరుతో సహా పలుజిల్లాల్లో పాఠశాలలకు, కళా శాలకు సెలవులను ప్రకటించారు.నెల్లూరు జిల్లాలో మాండూస్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తుఫానుకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్షను నిర్వహించారు. తిరుపతి జిల్లాలో తుఫాను ప్రభావం ఉండే అవ కాశాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సహాయక చర్యలు ము మ్మరం చేసారు.తిరుపతిలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రజలకు సహాకయక చర్యలు చేపట్టారు.తిరుపతిలో నగర పాలక సంస్థ కమీషనర్ అనుపమ ఆధ్వర్యంలో ఈ సహాయక చర్యలు జరుగుతున్నాయి. బాధితులకు సహాయంగా ఉండేందుకు నగర పరిధిలో హెల్ప్‌లైన్ నెంబరును ఏర్పాటు చేసారు. మాండూస్ తుఫాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లాలో వాతారణం చల్లబడింది. ఆకాశం మేఘావృ ≫2

### మూడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్

**చెన్నై:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ మాండూస్ తీవ్ర తుపాన్ అతి తీవ్ర తుపాన్‌గా మారే సూచనలున్నాయని భారత వాతావరణ విభాగం(ఐఎండి) తెలిపింది. పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య శుక్రవారం అర్ధరాత్రి లేదా శనివారం తెల్లవారుజామున ఇదితీరందాటనుందని పేర్కొంది. తీరం దాటే సమయంలో 89 నుంచి 117 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నదని తెలిపింది. దాంతో, తుపాన్ ప్రభావం చూపే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రా ల్లోని పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్ ≫2

# ఆహార శుద్ధి రంగంలో రాష్ట్రం ప్రత్యేకం

## శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకు..

### ఈ రంగంలోకి ఉద్యానసాగు పరిధిలోని అన్నిపంటలు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారశుద్ధి రంగంలో మేక్ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కన్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు ఆదేశించారు.రైతులను ఉద్యానపంటల సాగులో ప్రోత్స హించేందుకు అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సా హన్ని అందిస్తోందని తెలిపారు.వ్యవసాయాన్ని అత్యంత కీలక ఆర్థిక వనరుగా గుర్తించినట్లు సీఎం తెలిపారు. వ్యవసాయరంగంలో కౌలు,చిన్న,సన్నకారు రైతాంగానికి భాగస్వామ్యాన్ని అందిస్తున్నామన్నారు.వారికి రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తున్నామన్నారు.అన్ని రకాల రాయితీలను వారి అందిస్తోన్నట్లు వివరించారు.ఆహారశుద్ధి రంగంలో కొత్త విధానం అమలు ద్వారా ప్యాకేజింగ్ పరిశ్రమకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతు ఆధారిత విధానంగానే దీనికి ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యానపంట సాగు, వాణిజ్యపంటల సాగును మార్కెట్ స్థితి గతులకు అనుగుణంగా ప్రోత్స హిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు వీలుగా నూతన ఆహారశుద్ధి విధానం అమల్లోకి వచ్చినందున రైతుభరోసా కేంద్రాలు ప్రాధమిక ప్రాసెసింగ్ కేంద్రాలుగా మారనున్నట్లు ముఖ్యమ ంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు నైపుణ్యాభివృద్ధి సంస్థలు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ల అభివృద్ధి, ఆహార న్యాణ్యతా పరీక్ష కేంద్రాలు, విత్తన నిర్వాహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో వ్యవసాయ.ఉద్యానశాఖాధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రాసెసింగ్ రంగంలో మామిడి,అరటితో ,చినీ,బత్తాయిలతో పాటుగా టమోటోను ప్రోత్స హించాలన్నారు.ఉద్యానరంగంలో అన్ని ఉత్పత్తులను ప్రాసెసింగ్ రంగంలోకి తీసుకుని రావడం వలన రైతు సాగుపై మరింత ఆసక్తి పెరుగుతుందన్నారు,దీనితో పాటు ఆర్థికంగా పరిపుష్టంకాగల మనే నమ్మకం,గ్యారెంటీని కలుగుతుందన్నారు. రైతుకు ఆ దిశలో భరోసాను ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. వ్యవసాయరంగాన్ని మనం ప్రధాన ఆర్థికవనరుగా భావిస్తున్న దశలో రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులు, ఇతరం శాలపైన ఆయన అధికారులనుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.ఆయా పథకాలను అమలు చేసే క్రమంలో అనుసరించాల్సిన విధానాలపై పలుమార్గదర్శకాలు, ≫2



## సకల సమాచారంతో టిటిడి ప్రత్యేక యాప్

### త్వరలో భక్తుల చేతుల్లోకి

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న నేపధ్యంలో వెంకన్న దర్శనంతోబాటు స్వామివారికి నిర్వహించే సేవల టిక్కెట్లను,గదుల సౌలభ్యాన్ని,టిటిడి నోటిఫికేషన్స్ వంటి సమాచారం నేరుగా భక్తుల చెంతకే అందుబాటులో తీసుకువచ్చే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఐటి విభాగం కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. గతంలో గోవిందయాప్ పేరుతో ప్రస్తుతం దేవుని పేరుస్ఫురించేలా టిటిడి నూతన యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా శ్రీవారి భక్తులు దేశ విదేశాల్లో ఎక్కడ నుండైనా సులభంగా ఇష్ట దైవమ్ గోవిందుని దర్శనానికి సంబంధించిన సమాచారమేగాకుండా టిటిడి తీసుకునే అన్ని రకాల సకల సమాచారం భక్తులు సులభంగా పొందనున్నారు. ఇప్పటికే భక్తులు తిరుమలకు రావడానికి ముందుగానే ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వసతి కోసం గదులు బుక్ చేసుకునే సదుపాయం మాత్రమే ప్రస్తుతం అం దుబాటులో ఉంది. ఇదికూడా అనేక విధాలుగా అమలవుతోంది. అయితే అన్నీ ఒకేచోట అందు బా టులో ఉంచేలా టిటిడి ఒక నూతన యాప్‌ను రూ పొందించింది, వీలైనంత త్వరలోనే భక్తుల చెంతకు దీన్ని తీసుకువస్తున్నారు. ప్రస్తుతం టిటిడిలో శ్రీవారి దర్శనానికి సంబంధించి ఆర్జితసేవలను భక్తులు సులభంగా బుక్‌చేసుకునేందుకు వీలుగా ఆన్ లైన్‌లో టిటిడి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ≫2

# సాయుధ దళాల సేవలే ఆదర్శం

## వీరనారీమణులకు గవర్నర్ ఘనసత్కారం

## సాయుధ దళాల పతాక నిధికి లక్ష విరాళం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సాయుధ దళాలు దేశానికి అందిస్తున్న సేవలు అందరికి స్ఫూర్తిదాయకమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హారిచందన్ ప్రశంసించారు. రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయుధ దళాల పతాక దినోత్స వం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో హోంమంత్రి తానేటి వనితతో కలిసి వీరనారీ మణులు గవర్నర్ హారిచందన్‌తో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ సరిహద్దుల రక్షణకే సాయుధ దళాలు పరిమితం కాకుండా అంతర్గత సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, భూకంపాలు తదితర క్లిష్టపరిస్థితుల్లో వారు సమాజానికి అండగా నిలుస్తున్నారన్నారు. ప్లాగ్‌డే వారిని ప్రతి సంవత్సరం వారిని గౌరవించుకుంటున్నామన్నారు. సాయుధ దళాల శౌర్యం, విధి నిర్వహణ పట్ల అంకిత భావం మరువలేనిదన్నారు,అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యం దేశానికి భిన్న రూపాలలో సహయకారిగా ఉందన్నారు. యుద్ధ క్షేత్రంలో ప్రత్యర్థులపై సమరబేరీ మోగించి అత్యున్నత త్యాగాలతో వారు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. మాతృ భూమి రక్షణలో తమ ఆత్మీయులను కోల్పోయిన వీర నారీమణులను ఈ సందర్భంగా సన్మానించడం మన అదృష్టమన్నారు.2021 సాయుధ దళాల పతాక దినోత్సవం నేపథ్యంలో అత్యధిక నిధులను సమీకరించిన ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు ప్రసన్న వేంకటేష్, ప్రశాంతిలు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు,రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ డైరెక్టర్ వెంకట రెడ్డి గవర్నర్‌కు పతాక దినోత్సవ స్టికర్‌ను అందించారు.ఆయన అందించిన పతాక నిధిని స్వీకరించారు.గవర్నర్ హారిచందన్,హోంమంత్రి తానేటి వనితలు వీరనారీమణులు ఐశ్వర్య,లక్ష్మి, సత్యకళ, మమతలతో పాటు నాయక్ సుభాన్ షేక్, గ్యాలంట్రీ అవార్డు పొందిన ఆంజనేయులకు పురస్కారం అందించారు.వీరితో పాటుగా రెండవ యుద్ధంలో పాలు పంచుకున్న నిమ్మగడ్డ నాగభూషణంలు ఒక్కొక్కరికి రూ.25వేల నగదు పురస్కారాన్ని అందించారు.సాయుధ దళాల పతాక నిధికి గవర్నర్ స్వయంగా రూ.లక్ష విరాళం అందించారు.




సాయుధ దళాల పతాక దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హారిచందన్

# జి20పై ప్రధాని సమావేశం

## విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గవర్నర్, సిఎం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** జీ-20సదస్సు సన్నాహకాలపై భారత్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పలు రాష్ట్రాల సీఎంలు, లెప్టినెంట్ గవర్నర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం తరపున గవర్నర్ బిశ్వభూషణ్ హారిచందన్,ఏపీ సీఎం జగన్ పాల్గొన్నారు.జీ-20 సదస్సు సన్నాహాకాలకు విశాఖ పట్టణం వేదిక కావడం తమ రాష్ట్రానికి దక్కిన అవకాశంగా పేర్కొన్నారు.ఈ సదస్సు అత్యంత విజయవంతం కావడానికి ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.దేశవ్యాప్తంగా జరగబోతున్న సదస్సులో ఏపీకి కేంద్ర అధిక ప్రాధాన్యతను లభించింది. ఫిబ్రవరి,ఏప్రిల్‌లో మూడు సదస్సులను ఏపీలో నిర్వహిం చాలనే యోచనలో ప్రధాని ఉన్నారు.ఈ ఏడాది డిసెంబరు నుంచి వచ్చే ఏడాది నవంబర్ వరకు సదస్సులు, వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో భాగంగా దేశంలోని 56 నగరాలు.పట్టణాల్లో వివిధఅంశాలకు సంబంధించి 200 సదస్సులు నిర్వహించబోతుంది.ఏపీ నుంచి విశా ఖపట్టణాన్ని సదస్సుకోసం కేంద్రం కోసం ఎంపిక చేసింది.ఈ సదస్సుల నిర్వహణలో సహకరించాలని ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాలను కోరారు.

## విశాఖ నుంచే మళ్లీ ఎంపిగా పోటీచేస్తా



### సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీ నారాయణ వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విశాఖ నుంచే తాను మళ్లీ ఎంపీగా పోటీచేస్తానని, ఏ పార్టీ తరపున పోటీచేస్తున్నదీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల భర్తీ నేపధ్యంలో ఆయా అభ్యర్థుల్ని దృష్టిలో వుంచుకొని నిరుద్యోగ యువతకు జేడీ ఫౌండేషన్ ద్వారా పోటీ పరీక్షల శిక్షణ నిమిత్తం హెచ్‌వైడీఎస్ ఊపీసీఈ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచితంగా శిక్షణ ఇచ్చే నిమిత్తం ఆ అంశాన్ని ప్రకటించేందుకు గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు లక్ష్మీనారాయణ బదులిచ్చారు. ఏ పార్టీ నుంచి ఎంపీగా పోటీచేస్తున్నదీ నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేస్తూనే స్వతంత్రంగా పోటీచేసే అకాశం ఉందని కూడా వివరించారు. గత ఎన్నికల్లో తన అజెండా ఏంటనేది బాండ్ పేపర్ ద్వారా తెలియజేశానని, తాను చెప్పింది చేయకపోతే క్రిమినల్ కేసులు పెట్టుకోవచ్చన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి పోతాయని చాలా మంది అంటున్నారని, ఆ విధంగా చేస్తే బావుంటుందన్నారు. అన్ని పార్టీలు కలిసి కూర్చొని మాట్లాడితే సమస్యలే ఉండబోవని ఆయన స్పష్టంచేశారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు 'వైసిపి' క్షమాపణ చెప్పాలి

### రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేందుకే సమైక్యమంటూ 'సజ్జల' వ్యాఖ్యలు

### జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్

**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఏపీ ఉమ్మడి రాష్ట్రం కాగలిగితే మొదటి స్వాగతించేది వైసీపీనే అని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యనాయకులు మాట్లాడటం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలను అవమానించడమేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌ను గౌరవిస్తామని, దానికి అనుగుణంగా పనిచేస్తామని వైసీపీ 2012 ప్లీనరీ తీర్మానం చేసి, ఇప్పుడు ఇరు రాష్ట్రాలు కలిసిపోతే స్వాగతిస్తామని చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సీతంపేట సమీపంలో వున్న పబ్లిక్ లైబ్రరీలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలన చేతకాక ప్రజలను పక్కదారి పట్టించేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు ఇరు రాష్ట్రాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరిపాలన చేతకాక వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, మూడు రాజధానుల పేరు చెప్పి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆయన ముఖ్య సలహాదారు హోదాలో ప్రభుత్వ నిర్ణయంగా ఆ మాటలు చెప్పారు అనుకోవాలా? ఏ హోదాలో ఆ విషయం వెల్లడించారో తెలి యాలన్నారు. ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు.



**మొదటి మూడు నెలల్లోనే ఆస్తులు ఇచ్చేశారు**

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి నిజంగా రాష్ట్రం మీద ప్రేమే వుంటే ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే మన రాష్ట్రం అధీనంలో వున్న ఉమ్మడి ఆస్తులను తెలంగాణ ప్రభుత్వానికి ఎందుకు బదలాయించారు? తెలంగాణ రాష్ట్రంలో వాళ్ళు కొత్తగా ఏర్పడిన జిల్లాకో కలెక్టరేట్ నిర్మించుకుంటుంటే.. ఇక్కడ ఎందుకు కట్టలేకపోతున్నారో? సమాధానం చెప్పాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్ ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఎంపీలతో రాజీనామా చేయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు? ప్రజల మధ్య చిచ్చు పెట్టి వారి చేతకాని తనాన్ని కప్పిపు చ్చుకోవాలని చూస్తున్నారన్నారు. ఇటువంటి రాజకీయాలు చేయడానికేనా ప్రజలు 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించిందా? అని ప్రశ్నించారు.

# పిఎం గతిశక్తి కింద రూ. 202 కోట్లు

### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ప్రధానమంత్రి గతిశక్తి కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సోంప్రకాష్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైయస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. 5వేల కోట్ల రూపాయల వ్యయంతో రూపొందించిన ప్రధాన మంత్రి గతిశక్తి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 202 కోట్లు కేటాయించినట్టు మంత్రి చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్రాలకు స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇవెస్టిమెంట్ స్కీం కింద రాష్ట్రాలకు వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణా మంజూరుకు లక్ష కోట్ల రూపాయలు అదనంగా కేటాయించినట్టు తెలిపారు. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ అనేది జీఐఎస్ ఆధారిత డిజిటల్ కాంపోనెంట్. అందులో వివిధ మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన పోర్టల్స్ను, 2021 అక్టోబర్‌లో ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. ఏకీకృత ప్రణాళిక రూపొందించడం, ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించడం, ఏకకాలంలో అమలు పరచడం, ఖర్చులు, సమయం ఆదా చేయడం ప్రాజెక్టు మానిటరింగ్ పథకం లక్ష్యాలను చెప్పారు. వివిధ మంత్రిత్వశాఖలు డిపార్ట్‌మెంట్ల ద్వారా దేశ వ్యాప్తంగా వివిధ ఎకనమిక్ జోన్లకు మల్టీ మోడల్ కలెక్టివిటీని అభివృద్ధి చేసి తద్వారా లాజిస్టిక్ వ్యయం ఆదా చేయడం ప్రాజెక్టు ముఖ్యఉద్దేశం. మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు, వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలు, డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయం కోసం కేబినెట్ సెక్రటరీ అధ్యక్షతన ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్‌తో నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్‌ను సంస్థాగతంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో కేంద్ర మం త్రిత్వశాఖలు డిపారుట్మెంట్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి సుమారు 2వేల డేటా లేయర్లు అప్‌లోడ్ చేసినటుట తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వఖాలు, డిపార్టుమెంట్ల ద్వారానే కాకుండా ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ డిపార్లమెంట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూపుల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు మంత్రి సోం ప్రకాష్ తెలిపారు.

**డేటా ప్రొటెక్షన్ బిల్లుపై సంప్రదింపులు...**

ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు-2022 పేరుతో ఒక ముసాయిదా బిల్లును రూపొందించిందని, ప్రస్తుతం ఈముసాయిదా బిల్లు సంప్రదింపుల దశలో ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ డేటా ప్రొటెక్షన్ బిల్లులో వినియోగదారుల హక్కులు, విధులు, వారి వ్యక్తిగత సమాచార భద్రత, ఫిర్యాదు విధానం వంటి అంశాలను పొందుపరిచినట్టు మంత్రి తెలిపారు. గూగుల్ ద్వారా వినియోగదారుని లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? దీనిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు? అన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఇతర దేశాల్లో గూగుల్ ద్వారా వినియోగదారుల లోకేషన్ అక్రమంగా ట్రాకింగ్ చేస్తున్నట్టు మీడియా కథనాల ద్వారా తమ దృష్టికి వచ్చింది. అటువంటి సంఘటనలు మనదేశంలో జరిగినట్టు ఎటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి రాలేదని మంత్రి చెప్పారు.



## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారు, బైక్‌ఢీకొని ముగ్గురి మృతి 3లో

ఆవిష్కరిస్తామన్న తెలంగాణ సిఎం కెసిఆర్

వచ్చేది రైతు ప్రభుత్వమే..

అబ్‌కీబార్ కిసాన్ సర్కార్ నినాదంతో ముందుకు

బిఆర్ఎస్ పతాకావిష్కరణ

కర్ణాటకతోనే జాతీయ రాజకీయ ప్రస్థానం

బిఆర్ఎస్ ఆవిర్భావానికి హాజరైన కుమారస్వామి, ప్రకాష్‌రాజ్

తెలంగాణ భవన్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

# ఎర్రకోటపై గులాబీ జెండా!





కర్ణాటక మాజీ సిఎం కుమార స్వామిని ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్9:** దేశ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారథ్యంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ఏర్పాటైంది. తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పేరు భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్పు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావానికి సంబంధించి ఈసీ పంపిన లేఖపై కెసిఆర్ సంతకం చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో తొలుత కెసిఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఈసీ పంపిన లేఖను అంగీకారం మధ్యాహ్నం ఒంటి గంట 20 నిమిషాల దివ్య ముహూర్త సమయంలో పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సంతకం చేశారు. దీంతో భారత్ రాష్ట్ర సమితి అమల్లోకి వచ్చినట్లయింది. కెసిఆర్ సంతకం చేసిన లేఖను అధికారికంగా ఈసీకి పంపనున్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా కర్ణాటక మాజీ సిఎం, జేడీఎస్ నేత కుమారస్వామి, ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్,రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు తొలి పలుకులతో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు మాట్లాడారు. ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.బాణ సంచా కాలుస్తూ ఆ పార్టీ కార్యకర్తలు,నేతలు సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పతకాన్ని ఎగుర వేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆనాడు పిడికెడు మందితో మొదలై ఉప్పెనలా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న..ఊహించని రీతిలో దేశానికే మార్గదర్శనం చేస్తున్నాం అని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్లు భారత ప్రజలు అవకాశమిస్తే రెండేళ్లలో బిఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలకు సైతం 24 గంటల కరెంట్ అందించగలమన్నారు. సంవత్సరానికి 25లక్షల కుటుంబాలకు దళితబంధు అందించగలమన్నారు. దేశాన్ని నూతన ఆలోచన దిశగా వినూత్న ప్రగతి ఒరవడిని సృష్టించడానికి బిఆర్ఎస్ నడుం కడుతుందన్నారు. రాజకీయాల్లో ప్రజలే గెలవాలనే పద్ధతి బిఆర్ఎస్ ద్వారా శ్రీకారం చుట్టబడాలని, దేశానికి దేశమే సమాన హక్కులతో పరిఢవిల్లబడాలని తెలిపారు. పాలనలో నియంతృత్వ ధోరణి పోవాలె, ఫెడరల్ స్ఫూర్తి కొనసాగాలె,స్వయం పాలన విధానం అమలు కావాలన్నారు.

దేశ సౌభాగ్యం కోసం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న దేశ రైతాంగం కోసం, ఉత్పత్తి కులాలు,సబ్బండ వర్గాల సౌభాగ్యం కోసం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. రాబోయే కర్ణాటక ఎన్నికల్లో మనం జెడిఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిస్తూ ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. కర్ణాటక ఎన్నికల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొని జెడిఎస్ పార్టీని గెలిపించి కుమారస్వామిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.బిఆర్ఎస్ జాతీయ రాజకీయ ప్రస్థానం కర్ణాటకతోనే ప్రారంభమవుతుందని వివరించారు. డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించు కుందామని, అదే రోజు బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పార్టీ ముఖ్యులంతా 13వ తేదీ సాయంత్రానికి ఢిల్లీ చేరుకోవాలని ఆదేశించారు. మరో రెండు,మూడు నెలల్లో సొంత బిఆర్ఎస్ భవనం పూర్తవుతుందని, అక్కడి నుంచే పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించుకోవచ్చునన్నారు. దేశ పరివర్తన కోసమే బిఆర్ఎస్ ఏర్పడుతుందని, ఢిల్లీ ఎర్రకోటపై ఎగిరేది గులాబీ జెండానేనని నినదించారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యుల సంఖ్య 60లక్షలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు,మంత్రులు,చైర్మన్లు,సర్పంచులు లక్షలాది మంది నాయకత్వం తయారైందన్నారు. వెనుకబడిన ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రాంతాన్నే ఇంత గొప్పగా అభివృద్ధి చేసుకున్నప్పుడు రత్నగర్భ అయిన భారత దేశాన్ని ఇంకెంత గొప్పగా అభివృద్ధి చేసుకోగలమన్నారు. అద్భుతమైన జల వనరులు,సాగు భూమి,సమ శీతోష్ణ వాతావరణం ఈ ప్రపంచంలో మరే దేశానికీ లేదు. మనకున్న వనరులు ప్రపంచంలోనే అతిపెద్ద ఫుడ్ చైన్ దేశంగా ఇండియా మారాల్సి ఉండేదని చెప్పారు. మానవ వనరులు వాడుకోలేకపోతున్నామని, అద్భుతమైన యువ సంపత్తి నిర్వీర్యమై పోతున్నదన్నారు. యువతను మత్తోన్మాదులుగా మార్చే కుట్రలు జరుగుతున్నాయని, దీన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇది బిఆర్ఎస్ నుంచే ప్రారంభం కావాలని, ఈమేరకు దేశంలో భావజాల వ్యాప్తిని,దేశ ప్రజలను చైతన్యం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఉత్తమమైన,గుణాత్మకమైన మార్పు కోసం ఉన్నత స్థాయికి చేరుకునే దేశ ప్రగతి కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని, ఇన్నాళ్లు మనం కొనసాగిస్తూ వచ్చిన అదే అంకితభావంతో ముందుకు పోదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా, నూతన విధానాలను అమల్లోకి తెద్దామన్నారు. 40వేల కోట్ల ఎకరాల సాగు భూమి ఉండి, 70వేల టిఎంసీల నీటి వనరులుండి,రైతులు ధర్నాలు ఇంకెంత కాలం? ఆకలి ఇండెక్స్‌లో మనం ఎందుకు వెనుకబడి ఉన్నాం? ఎన్నో ఉద్యమాలు వచ్చినా ఈ దేశంలో పరిస్థితి ఎందుకు మారడం లేదు? అని ప్రశ్నించారు. రాజకీయాలంటే ఒక పార్టీ ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం కాదు, ఎన్నికల్లో ప్రజలు గెలవాలె,ప్రజాప్రతినిధులు గెలవాలె. సరిగ్గా ఇదే పరివర్తన కోసం ఏర్పాటైందే బిఆర్ఎస్ పార్టీ. ఎన్నో విమర్శలు, అవమానాలను ఎదుర్కొంటూ వచ్చినాం. ఎవరో చైతన్య దీపం వెలిగించకపోతే ఈ దేశంలో కారు చీకట్లు కొనసాగుతునే ఉంటయి, ఈ చీకట్లో వెలిగించిన చిరుదీపమే బిఆర్ఎస్ పార్టీ. నూతన రాజకీయ విధానాల అవసరమును తెలిపారు. దేశానికి నూతన వ్యవసాయ విధానం, నూతన జలవనరుల పాలసీ, నూతన విద్యుత్ పాలసీ,నూతన ఆర్థిక విధానం,నూతన పర్యావరణ పాలసీ తేవాల్సి ఉందన్నారు. దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నూతన విధానం, మహిళా సాధికారత విధానం తేవాల్సి ఉందన్నారు. ఈ విధి విధానాల రూపకల్పన కోసం మాజీ జడ్జీలు,ప్రముఖ ఆర్థిక,సామాజిక వేత్తలతో,మేధావులతో కసరత్తు కొనసాగుతున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ పూజా కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో సిఎం కెసిఆర్ కొబ్బరి కాయ కొట్టించారు

# 'అల'కల్లోలం

తమైంది. పలు చోట్ల సన్నటి జల్లులనుంచి మోస్తరు వానలు పడుతున్నాయి. కాకినాడ జిల్లా తుఫాన్ ప్రభావంతో ఉప్పాడ వద్ద సముద్రంలో కెరటాలు ఎగసి పడుతున్నాయి,10 మీటర్లు మేరకు సముద్రం వచ్చింది.ఈ తీరంలో రెండు రోజుల పాటు అధికారులు మత్స్యకారులను వేటకు అనుమతించడం లేదు.అంతర్వేది,ఓడలరేవు,కాట్రేని కోన ప్రాంతాల్లో సముద్రపు అలలు ఎగసి పడుతున్నాయి. కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సముద్రతీరాల్లో అలలు ఎగసి పడుతున్నాయి.మోస్తరు వానలు ఈదురు గాలుల నమయ కురుస్తుంది.బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన మాండూస్ తుఫాను కేంద్రీకృతమైంది. సాయంత్రం కల్లా మహాబలిపురం- పాండిచ్చేరి మధ్య తీరం దాటే అవకాశాలు కన్పిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.గంటలకు 12 కిలో మీటర్ల వేగంతో మాండూస్ తుఫాను కదులుతుంది. మాండూస్ తుఫాను తాకే సమయంలో గంటలకు 85 కిలో మీటర్లు వేగంతొ ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తుఫాను ప్రమాదాన్ని దృష్టిలోఉంచుకుని అన్ని ప్రభావిత జిల్లాల్లో అధికార యంత్రాంగం భారీగా సహాయక శిబిరాలను ఏర్పాటు చేసింది.బాధితులకు ఆహారంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని వచ్చింది.తుఫాను ప్రభావం చూపే 210 మండలాల్లో ముందస్తు సహాయక చర్యలను జిల్లా యంత్రాంగం తీసుకుంది.సహాయచర్యల కోసం 5 ఎస్టీఆర్ఎఫ్,4 ఎస్టీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు.ప్రకాశం జిల్లాకు 2,నెల్లూరు జిల్లాకు 3 ఎన్డీఆర్ఎఫ్ దళాలు కేటాయించారు. తిరుపతికి రెండు,చిత్తూరుకు రెండు ఎస్టీఆర్ఎఫ్‌దళాలను కేటాయించారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.పలు జిల్లాల్లో సముద్ర ప్రాంతాల్లో నివసించే జాలర్ల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సముద్రతీరాల్లో ఎగసి పడుతున్న అలలు చూసేందుకు జనం భారీగా తరలివస్తుండటంతో అధికార యంత్రాంగం ఆ ప్రమత్తమై వారిని అక్కడ నుంచి పంపించి వేస్తున్నారు.

# మూడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్

ప్రకటించారు. మాండూస్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. చెంగలపట్టు, కాంచీపురం, విల్లుపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే 12 జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. సముద్రంలో వేటకు వెళ్లొద్దని పుదుచ్చేరి పోర్టులో హెచ్చరికలు జారీ చేశారు. చెన్నైలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. గ్రేటర్ చెన్నైలో అన్ని పార్కులు, ఆటస్థలాలను మూసివేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా చెన్నై నుంచి బయలుదేరే 16 విమానాలను రద్దు చేశారు. అందులో అంతర్జాతీయ విమానాలు కూడా ఉన్నాయి. సముద్రతీరానికి వెళ్లొద్దని పౌరులను హెచ్చరించారు. తీరప్రాంతంలోని దుకాణాలన్నిటినీ మూసివేయించారు. బాధితుల కోసం రాష్ట్రంలో 5093 సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్క చెన్నైలోనే 169 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:09/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 149445
2nd Prize Rs.7000/- 26954
3rd Prize Rs.3500/-
08078 10952 30218 43744 51690
61937 62677 66212 67946 73151
4th Prize Rs.200/-
0209 0617 1344 3968 5784 6477 7365
8359 8761 9565
5th Prize Rs.100/-
0094 0128 2231 3491 3518 3663 5049
5873 6164 6937
6th Prize Rs.50/-
0126 1452 2929 4440 6238 7773 8683
0192 1500 2942 4555 6323 7806 8797
0378 1570 3029 4558 6378 7868 8977
0421 1626 3062 4591 6398 7881 9490
0462 1753 3271 4988 6410 7921 9559
0469 2056 3278 5109 6465 8117 9621
0615 2110 3345 5170 6543 8196 9635
0746 2186 3476 5204 6691 8281 9674
0751 2367 3544 5257 7175 8361 9745
0878 2386 3625 5278 7399 8436 9967
0959 2478 3815 5373 7405 8518
0965 2579 4049 5725 7492 8522
1016 2605 4139 5793 7549 8553
1223 2870 4315 5799 7652 8619
1301 2899 4434 6161 7717 8653

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 353576
2nd Prize Rs.7000/- 96769
3rd Prize Rs.3500/-
35652 54763 58094 59554 60557
72180 73840 77508 83018 86067
4th Prize Rs.200/-
1463 2117 2271 4165 4338 5150 5696
6492 7875 9872
5th Prize Rs.100/-
0264 1676 4898 6224 6618 6979 7412
7448 8317 9603
6th Prize Rs.50/-
0017 1296 3356 4648 5842 7013 9043
0310 1400 3389 4702 5879 7350 9058
0387 1518 3556 4747 5934 7369 9134
0411 1544 3565 4800 6133 7431 9414
0445 1749 3713 4900 6207 7554 9447
0461 1853 3727 4974 6414 7945 9492
0466 1935 3905 5085 6560 7955 9833
0577 1995 3933 5199 6578 8171 9865
0641 2104 4088 5216 6663 8547 9909
0779 2393 4148 5281 6672 8618 9913
0821 2760 4152 5377 6746 8774
0844 2788 4259 5386 6772 8781
0856 2816 4282 5392 6791 8837
1008 3025 4325 5645 6833 8983
1142 3352 4383 5711 6915 8994

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:09/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 281693
2nd Prize Rs.7000/- 46643
3rd Prize Rs.3500/-
08812 15542 27293 41488 43067
48370 56207 74639 95198 99572
4th Prize Rs.200/-
0400 1393 2580 2581 8933 8947 9016
9043 9598 9794
5th Prize Rs.100/-
0742 2996 3647 3823 4003 4029 4172
5267 5369 8237
6th Prize Rs.50/-
0066 1731 3494 4798 6515 7948 9522
0151 1992 3499 4959 6628 8005 9586
0317 2048 3563 5009 6649 8007 9603
0401 2198 3607 5068 6916 8016 9670
0442 2253 3644 5125 7007 8272 9743
0527 2459 3732 5209 7044 8407 9805
0701 2524 3804 5471 7074 8414 9824
0786 2587 3812 5593 7116 8709 9868
0817 2639 3919 5629 7214 9066 9896
1115 2654 3966 5787 7255 9145 9943
1286 2675 4060 6185 7350 9266
1323 2792 4416 6243 7354 9275
1407 2802 4478 6363 7356 9306
1442 2939 4519 6369 7695 9339
1449 2950 4791 6498 7831 9394

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 592834
2nd Prize Rs.7000/- 48958
3rd Prize Rs.3500/-
01650 13465 19940 22464 39206
51717 51817 58802 74384 99412
4th Prize Rs.200/-
1458 3616 5520 5578 6302 7524 8167
8572 9239 9493
5th Prize Rs.100/-
2158 2870 3466 4976 5584 5765 7033
9467 9506 9755
6th Prize Rs.50/-
0166 2035 3210 4567 5489 7011 8693
0427 2047 3229 4731 5616 7062 8700
0476 2129 3248 4755 5707 7183 8746
0687 2235 3318 4760 5946 7299 8838
0781 2308 3416 4887 5994 7449 9261
0858 2385 3457 4903 6000 7611 9283
0924 2472 3515 4938 6052 7622 9568
1202 2735 3603 4953 6084 7637 9789
1287 2836 3609 5144 6289 7811 9914
1288 2981 3631 5229 6334 7829 9968
1310 2987 3706 5278 6472 7944
1438 3036 3732 5317 6759 8112
1450 3049 3945 5430 6775 8449
1726 3052 3993 5457 6818 8472
1891 3128 4192 5473 6994 8550

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 456369
2nd Prize Rs.7000/- 93648
3rd Prize Rs.3500/-
02246 06477 34706 38775 40926
45598 57288 79358 81511 95559
4th Prize Rs.200/-
0747 1952 4020 4565 5227 6312 6835
6980 8734 8746
5th Prize Rs.100/-
2818 6822 6873 7185 7254 7360 8752
9107 9883 9991
6th Prize Rs.50/-
0065 1107 3056 5065 6506 7664 8910
0124 1134 3262 5117 6529 7784 9185
0129 1268 3294 5197 6564 7814 9304
0142 1468 3297 5219 6581 7816 9376
0476 1746 3300 5535 6621 7831 9546
0595 1937 3374 5601 6681 7925 9667
0596 1958 3480 5727 6748 7948 9809
0639 2134 3548 5735 6815 8014 9882
0725 2326 3566 5746 6874 8107 9900
0890 2489 3760 5761 7109 8158 9978
0905 2502 3785 5917 7322 8268
0908 2683 4283 6083 7343 8358
0973 2778 4547 6136 7371 8495
0979 2836 4863 6213 7530 8549
1006 2888 4957 6279 7633 8579

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 875482
2nd Prize Rs.7000/- 53607
3rd Prize Rs.3500/-
02734 08854 09332 39879 56308
59650 84719 89304 91791 94349
4th Prize Rs.200/-
0352 1872 2489 4091 4698 5763 6641
7075 8576 9205
5th Prize Rs.100/-
1183 2438 4291 5061 5690 6167 6452
7621 8629 9313
6th Prize Rs.50/-
0047 1409 2695 5177 6564 7378 8725
0225 1441 2757 5287 6567 7400 8887
0275 1532 2803 5601 6570 7624 9036
0426 1581 2889 5633 6587 7643 9052
0495 1823 2907 5675 6689 7669 9274
0506 1835 3009 5768 6702 7718 9567
0520 1907 3033 5943 6842 7803 9586
0529 1982 3219 6138 6850 7821 9631
0568 2079 3247 6193 7003 7859 9767
0822 2127 3606 6238 7015 7936 9796
1109 2166 3789 6321 7038 8132
1146 2208 4318 6391 7088 8151
1302 2404 4442 6413 7149 8260
1327 2416 4561 6449 7247 8341
1373 2553 4850 6523 7322 8550

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 519219
2nd Prize Rs.7000/- 96058
3rd Prize Rs.3500/-
13423 15940 16558 31542 45320
50743 82979 85121 88278 94917
4th Prize Rs.200/-
0730 1340 3461 3854 4695 5027 5641
6373 6588 6953
5th Prize Rs.100/-
0384 0639 1986 2674 4768 4992 6064
7365 8742 9718
6th Prize Rs.50/-
0038 1082 2127 4565 6118 7716 8755
0160 1201 2212 4580 6194 7754 8870
0183 1247 2421 4586 6338 7792 9036
0212 1292 2432 4611 6491 7810 9114
0380 1327 2688 4657 6714 7876 9209
0394 1402 2690 4685 6865 7918 9480
0399 1499 2785 4986 6867 8076 9511
0411 1816 2968 5088 6923 8185 9671
0428 1824 3344 5118 7116 8199 9733
0452 1854 3460 5146 7165 8328 9990
0675 1934 3493 5389 7202 8336
0683 1972 3598 5397 7238 8340
0701 1991 3784 5600 7337 8437
0790 2075 4180 5930 7487 8565
1009 2081 4260 5951 7613 8699

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 679565
2nd Prize Rs.7000/- 81466
3rd Prize Rs.3500/-
13901 21332 33076 40345 49249
49951 64620 76754 86851 90044
4th Prize Rs.200/-
0024 0229 0425 2609 4607 5309 6478
9266 9734 9908
5th Prize Rs.100/-
0076 0949 3380 3798 4108 6839 7304
7562 7623 8838
6th Prize Rs.50/-
0469 1720 3023 4645 5862 7607 9187
0474 1839 3059 4807 5965 7611 9319
0497 1978 3111 4866 6191 7657 9338
0571 2026 3231 5096 6449 7828 9668
0641 2118 3233 5106 6608 7954 9781
0663 2153 3314 5111 6687 8050 9849
0791 2173 3511 5121 6714 8132 9897
0872 2249 3623 5123 6745 8260 9903
0905 2380 3720 5194 7204 8318 9922
1121 2515 3725 5343 7346 8556 9942
1267 2616 3777 5404 7369 8772
1431 2647 3788 5458 7423 8778
1501 2775 3903 5761 7451 8824
1560 2847 4089 5793 7546 8839
1611 3012 4399 5846 7575 9084

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:09/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 744721
2nd Prize Rs.7000/- 36876
3rd Prize Rs.3500/-
26823 56672 57942 59700 66321
70324 80903 87211 97517 98632
4th Prize Rs.200/-
0628 1321 4004 4499 4653 5611 5625
6403 7419 8232
5th Prize Rs.100/-
1057 2502 2974 3490 4436 8732 8793
9371 9632 9915
6th Prize Rs.50/-
0022 2115 3715 4850 5818 7304 8297
0115 2249 3842 4856 5938 7350 8379
0130 2270 3880 4911 6014 7423 8572
0292 2317 3987 4983 6029 7489 9036
0415 2366 4230 5028 6033 7567 9375
0740 2404 4327 5074 6101 7611 9410
0806 2419 4382 5135 6408 7621 9419
0874 2565 4438 5189 6444 7682 9457
0980 2602 4485 5314 6463 7851 9804
1178 2874 4612 5322 6682 7897 9819
1465 3299 4620 5462 6753 7900
1550 3310 4747 5592 6775 7907
1583 3376 4814 5626 6931 7993
1621 3430 4825 5690 6941 8018
2002 3699 4826 5707 7237 8100

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 536652
2nd Prize Rs.7000/- 48242
3rd Prize Rs.3500/-
00342 00807 07416 15790 23265
24203 31383 36735 64687 66368
4th Prize Rs.200/-
0762 0856 2260 3672 4683 6628 6875
7243 8601 9879
5th Prize Rs.100/-
1237 1437 2026 2066 3167 4157 5846
7099 8683 9844
6th Prize Rs.50/-
0067 1650 2507 4292 5802 7272 9104
0068 1664 2517 4385 5859 7391 9171
0296 1709 2719 4434 5924 7655 9173
0386 1793 3039 4444 6125 7946 9195
0908 1874 3089 4850 6129 8022 9198
0971 1889 3146 4881 6319 8280 9242
0976 1921 3194 4908 6416 8295 9335
1089 1931 3207 5060 6420 8324 9660
1201 1973 3308 5118 6624 8406 9663
1235 1977 3355 5134 6626 8506 9701
1339 1991 3404 5151 6712 8642
1390 2199 3429 5603 6766 8656
1455 2284 3736 5642 6865 8803
1472 2347 3749 5651 6897 8934
1611 2435 3856 5800 7073 9053

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:09/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 742708
2nd Prize Rs.7000/- 86546
3rd Prize Rs.3500/-
18819 29354 29982 31487 31904
53239 53737 64773 75121 97307
4th Prize Rs.200/-
0482 1834 2302 4626 5066 6674 7217
8492 9677 9991
5th Prize Rs.100/-
0403 0542 0713 0937 1483 1547 6454
8801 8888 9445
6th Prize Rs.50/-
0192 1387 3223 4805 6110 7764 8969
0193 1404 3287 5043 6118 7973 9047
0198 1574 3325 5073 6142 7984 9113
0378 1971 3343 5325 6188 8086 9176
0416 1986 3636 5351 6514 8093 9293
0438 2044 3778 5415 6607 8241 9423
0463 2259 3888 5418 6866 8274 9486
0539 2392 3901 5455 6924 8304 9575
0641 2662 3955 5634 7099 8315 9694
0740 2733 3980 5653 7184 8510 9990
0779 2928 4054 5668 7366 8730
0888 2964 4183 5676 7463 8735
1139 3002 4267 5829 7467 8813
1220 3027 4548 5915 7493 8871
1346 3129 4716 5993 7672 8918

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 241726
2nd Prize Rs.7000/- 52918
3rd Prize Rs.3500/-
17794 28167 39941 41247 52266
63332 74711 85604 96112 96522
4th Prize Rs.200/-
0620 1290 1557 4200 4544 5225 5704
7356 7667 9694
5th Prize Rs.100/-
0203 0250 2719 4157 4667 6634 7992
8316 9267 9748
6th Prize Rs.50/-
0012 1017 2159 3375 5205 7306 8553
0123 1072 2216 3476 5441 7331 8607
0248 1078 2242 3490 5585 7486 8700
0255 1089 2454 3772 5694 7559 9036
0474 1281 2496 3779 6007 7600 9201
0683 1760 2726 4048 6023 7646 9551
0717 1778 2977 4119 6058 7955 9653
0757 1830 2990 4180 6318 8093 9732
0770 1840 3005 4403 6641 8109 9744
0817 1846 3012 4422 6646 8143 9980
0891 1855 3015 4700 6747 8326
0895 1887 3028 4849 6762 8368
0939 1933 3081 4912 6848 8402
0978 2040 3101 4922 6911 8496
1013 2129 3153 5168 7006 8507



బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

# ఆహార శుద్ధి రంగంలో రాష్ట్రం ప్రత్యేకం

సూచనలు చేసారు.రైతులకు అవసరమై పనిముట్లను రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.రైతుల అవసరాలకు అనుగుణంగా ఇవి అందుబాటులో ఉంటాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహారశుద్ధిలో కొత్త విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసు కొచ్చింది. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడంతో ప్రభుత్వం రాష్ట్రంలో అందుబాటులో వున్న వివిధ వనరుల్ని దృష్టిలో ఉంచుకుని ఈ విధానాన్ని రూపొందించినట్లు స్పష్టం చేసింది. ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు కోసం విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి అధికారయంత్రాంగం కార్యచరణ చేపట్టింది.ఇందుకు అనుగుణంగా భూమిని సిద్ధం చేసే దిశలో చర్యలు చేపట్టింది.ఈ కార్యకలపాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమాచారాన్ని సేకరించారు.ఎంత వరకు ల్యాండ్‌బ్యాంకు ఏర్పాటు చర్యలో పురోభివృద్ధి చోటు చేసుకున్నదనే అంశంపై అధికారులతో చర్చించారు.ఆహారశుద్ధి విధానంలో భాగంగా చేపట్టే చర్యలకు అనుగుణంగా రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుఅందుబాటులో ఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల కోసం కూడా ఇది ఉపయోగపడుతుందని వారు సీఎం జగన్ తెలిపారు.ఆహార శుద్ధి రంగంలో మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మార్క్ స్పష్టంగా కనిపించాలనే ఉద్దేశంతో కొత్త విధానానికి రూపకల్పన చేసామని ఆ దిశలో చర్యలు సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు..వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే అనుమతులు జారీ చేసినందున ఆ దిశలో నియామకాలు వెంటనే పూర్తిచేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింత ఆస్పత్రుల్లో మొత్తం 7,590 రెగ్యులర్ పోస్టుల భర్తీకి అనుమతించి ఇప్పటివరకు 6,106 పోస్టులను భర్తీ చేసినందున మిగిలిన నియామకాలు వెంటనే జరగాలన్నారు. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ మెడికల్ విద్య, ఎపి వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ కింద 2,120 పోస్టులు మంజూరును మనం చేసినప్పటికి 1,528 పోస్టులను భర్తీ చేశామన్నారు. మిగిలినవాటి పరిస్థితి ఏమిటని అధికారులను సీఎం జగన్ ప్రశ్నించారు. 592 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు వైద్య శాఖ అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. పట్టణ,నగరపాలక సంస్థల ఆదాయాన్ని అక్కడే ఖర్చు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడమే కాకుండా సిబ్బంది వేతనాలను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసారు . మున్సిపాలిటీ ఉద్యోగుల జీత భత్యాలు 010 పద్దు ప్రకారం ప్రభుత్వమే చెల్లిస్తో_ందన్నారు.మున్సిపాలిటీలు స్వయం సమృద్ధిని సాధించాలన్నారు.

# సకల సమాచారంతో టిటిడి ప్రత్యేక యాప్

అవకాశం కల్పిస్తోంది. ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు, కొండపై కరెంట్ బుకింగ్‌లో లక్కీడిప్ ద్వారా కొన్ని సేవల టిక్కెట్లను కేటాయిస్తోంది. గదులను ఆన్‌లైన్‌లో,ఆఫ్‌లైన్‌లో భక్తులకు మంజూరుచేస్తున్నారు. అయితే ఇప్పుడు తిరుమలకు వచ్చే భక్తులకు అవసరమైన మొత్తం సమాచారంఒకేచోట లభించేలా ఒక యాప్ సిద్ధం చేశారు. తిరుమలకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో నూతన యాప్‌లో ఉంచనున్నారు. దర్శనం, సేవా టిక్కెట్లు, వసతి బుక్‌చేసుకునేందుకు వీలుగా ఏ రోజు ఏ సమయంలో ఎంతవరకు అందుబాటులో ఉన్నాయనే సమాచారం నూతన యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టిటిడి ఐటి విభాగం అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు. ఈ యాప్ రూపకల్పన కూడా దాదాపు పూర్తి కావచ్చిందని సమాచారం .

**-తాజా సమాచారం భక్తుల ముందుకు!:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వెంకన్న దర్శనార్థం ప్రపంచనలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు వస్తున్నారు, ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు అందుకుని నిర్ధేశించిన సమయానికి ఆ రోజు కొండకు చేరుకుని ఇష్టదైవాన్ని సంతృప్తికరంగా దర్శించుకుంటున్నారు. అయితే సేవలకు సంబంధించిన టిక్కెట్లు మినహా ఇతరత్రా అవకాశాలు లేవు. గతంలో టిటిడి గోవింద యాప్‌ను రూపొందించి దర్శనం, వసతి అందుకునే సకల సమాచారం వివరాలు ఉన్నా భక్తులకు ఉపయోగంలో లేకపోయింది. ఇదే సమయంలో టిటిడికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసే విషయాలు కూడా భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆధునిక సాంకేతికతను వినియోగించేలా ఐటి విభాగంను బలోపేతం చేస్తున్నారు. ఈ కోవలోనే నూతన యాప్ ద్వారా స్వామివారి సేవలను వినేందుకు కూడా రూపకల్పన చేస్తున్నారు. భక్తులకు అవసరమైన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్‌తో యాప్ సిద్ధమైంది.

**శ్రీవారి సేవలు వినొచ్చు!:** టిటిడి ఐటి విభాగం కొత్తగా రూపొందించి అందుబాటులోకి తీసుకువస్తున్న నూతన యాప్ ద్వారా భక్తులకు అద్భుత అవకాశం కలగనుంది. దీంతో ఏడుకొండల వెంకన్నకు తెల్లవారుజామున జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన వంటి సేవల పూజా కార్యక్రమాలను వినేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది నిజంగా దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులకు లభించే అరుదైన అద్భుత అవకాశంగా టిటిడి అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ యాప్‌ను భక్తుల చెంతకు తీసుకువచ్చే దిశగా చూస్తోంది.

## వారం - వర్జ్యం

10-12-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
విదియ ఉ.11-04; ఆరుద్ర మ.03-54
వర్జ్యం తె.05-10 ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది. గృహ యోగం.

**వృషభం:** వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులు.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**కన్య:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు యథాతథంగా వుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.


**ధనుస్సు:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మీనం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి పోటీ ఉంటుంది. దేవాలయం సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
65.24కోట్లు
మరణాలు-66.55 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 243
మరణాలు - 0

**తెలంగాణలో**
తాజా కేసులు- 16
మృతులు -0

## ప్రకాశంలో ఘోర రోడ్డు ప్రమాదం
## కారు, బైక్ ఢీకొని ముగ్గురు మృతి



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** దర్శి నియోజకవర్గ పరిధిలోని దొనకొండ మండలంలోని రుద్రసముద్రం గ్రామం దగ్గర కారు బైక్ ఢీకొని ముగ్గురు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దారవీడు మండలం శివాపురం గ్రామం నుంచి ముండ్లమూరు మండలం పులిపాడు గ్రామానికి వెళ్తున్న కారు దొనకొండ మండలం రుద్రసముద్రం వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను కారు ఢీకొట్టడంతో దర్శిమండలం చందలూరుగ్రామానికి చెందిన శెట్టినేని అంజి(27) దరిమడుగు గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. అతను దరిమడుగు వెళ్తున్న క్రమంలో కారును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న సంతోష్‌రెడ్డి(13) అక్కడికక్కడే మృతిచెందాడు. పలిపాడు గ్రామానికి చెందిన గుంటక రామలక్ష్మమ్మ అనేవృద్ధురాలు కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు విడిచింది. కారులో ఉన్న మరోఇద్దరికితీవ్రగాయాలుకావడంతో మార్కాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# తమిళ సరిహద్దుల్లో కుండపోత

### మాండూస్ ప్రభావంతో తుఫాను గాలులు, విపరీతమైన చలితో వణుకుతున్న ప్రజలు



తడ హైస్కూలులో తుఫాను బాధితుల పునరావాసం

**తడ, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మాండూస్ తుపాను ప్రభావం ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో అల్లకల్లోలం సృష్టిస్తోంది. శుక్రవారం సాయంత్రానికి చెన్నైకి 260 కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో తుఫాను తీరం వైపు పయనిస్తుందని అధికారులు చెప్తున్నారు. తమిళనాడులోని పాండిచ్చేరి ఏపీలోని శ్రీహరికోట మధ్య మహాబలిపురం వద్ద తుఫాను తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 120నుంచి 150కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరికలు అందుతున్నాయి. ఇదే జరిగితే ఇటు శ్రీహరికోట, చెన్నైల మధ్య గాలుల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని భయ పడుతున్నారు. ఈశాన్యంగా కొత్తగా తీరప్రాంతం విస్తరించిన తిరుపతిజిల్లా అధికారులు అప్రమత్తం అయ్యారు. ఆయా మండల కేంద్రాలకు ఎన్‌డిఆర్ ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపించారు. మండల స్థాయిఅధికారులతో గంటగంటకు మాట్లాడుతున్నారు. మండల అధికారులు సైతం గ్రామ గ్రామానికి ప్రత్యేక బృందాలను నియమించారు. ఇదిలా వుంటే శుక్రవారం మొత్తం కుండపోతవర్షం కురుస్తోంది. రెండురాష్ట్రాల సరిహద్దుల్లోని తడలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 100 మిమీలవర్షపాతం నమోదైంది. తడ మండలంలోని కొన్ని తీరప్రాంతగ్రామాల వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. తహశీల్దార్ రామయ్య, ఎంపిడిఓ మురళీకృష్ణ, ప్రత్యేక అధికారి నాగరాజు తదితరులు తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని అన్నగుంట ఎస్టీకాలనీ వారిని తడ హైస్కూలు పునరావాస కేంద్రానికితరలించారు. పులికాట్ సరస్సు దీవులు, కుప్పాలలో పదిమందికి పైగా ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు మండల కేంద్రానికి సమాచారం అందిస్తున్నారు.

## 23, 24 తేదీల్లో విజయవాడలో ప్రపంచ తెలుగు మహాసభలు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పిబి సిద్దార్థ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 23,24తేదీల్లో 5వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు రచయితల సంఘం కృష్ణాజిల్లా తెలుగు రచయితలసంఘం సహకారంతో ఈ మహాసభలను నిర్వహించనున్నది. ఈ సభలకు సన్నాహక కార్యక్రమాలు ఆరంభమైనాయని సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సభలకు సంబంధించి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పటి వరకు ప్రపంచంలో వివిధ దేశాలు, ఏపీ, తెలంగాణాలతో సహా దేశంలో దాదాపు అన్నిరాష్ట్రాల నుంచి 1300లకుపైగా ప్రతినిధులు నమోదయ్యారని తెలిపారు. 2007, 2011, 2015, 2019 సంవత్సరాల్లో ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పుడు తమసంఘం తరుపున 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. మారుతున్న దేశ, కాలమాన పరిస్థితుల్లో తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, సామాజికాంశాల అభివృద్ధిలో రచయిత(త్రు)ల పాత్ర, కర్తవ్యం, కార్యాచరణ లక్ష్యాలుగా సభలో సాహితీవేత్తల సమక్షంలో సదస్సులు, చర్చలు ఉంటాయన్నారు. మహాసభలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## జనవరి ఆర్జితసేవా టిక్కెట్లు 12న విడుదల

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆర్జితసేవలకు సంబంధించి 2023 జనవరినెల కోటా టిక్కెట్లు ఈనెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆర్జితసేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తే సామాన్యభక్తులు సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా 14వతేదీఉదయం 10గంటల వరకు లక్కీడిప్ నమోదు ప్రక్రియ ఉంటుంది. భక్తులు తిరుపతిబాలాజీ.ఏపి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారాబుక్‌చేసుకోవాలి.

# గతంలో పార్టీకి దూరంగా ఉన్న వారికి ప్రాధాన్యం: అనంతజిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి తీసుకుని ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యక్తిగత కార్యాలయంలో నియజకవర్గపు సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలను సేకరించారు. అనంతరం విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ.. 2109 ఎన్ని కల ముందు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మ్యాన్యుఫెస్టో ద్వారా ప్రజల మనసులో ముద్ర వేయించుకున్నారన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చామన్నారు. ప్రజల కష్టాలు దగ్గరి నుంచి చూసి అన్ని వర్గాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేశారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు న్యాయం చేస్తున్న పార్టీ వైఎస్ఆర్‌సిపి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా 175 సీట్లు టార్గెట్‌గా నియోజకవర్గ పార్టీ ప్రతిష్టతపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్లు, నియోజకవర్గాల పరిశీలకులు పార్టీ పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తున్నారని, వీటి ద్వారా పార్టీని పటిష్టపరిచేటువంటి విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పార్టీలోనూ అసంతృప్తి అనేది సహజమన్నారు. మా పార్టీల ఇలాంటి వాటికి తావు లేదని అందరినీ కలుపుకుని 2024లో సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రిచేస్తామని ధృమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం వినడానికి మనకేమీ ఖర్మ అనేలా ఉందని ఎద్దేవా చేశారు. బిసిల ద్రోహిచంద్రబాబు అని అన్నారు.

## పేదవాడి ఇంటికలను కల్లలు చేసిన ప్రభుత్వం

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త :** పేదవారి ఇంటి కలను నిర్వీర్యంచేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందని ప్రజల అభీష్టానికి ప్రతికూలంగా, అన్ని రంగాలను నాశనంచేస్తూ పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్న దుస్థితికి, అప్పులపాలవుతున్న ఆర్థిక పరిస్థితులకు వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పతనం అవుతుందని, రాష్ట్రానికి పట్టిన ఖర్మ రాబోవు రోజుల్లో వదలిపోతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రెండవ వార్డు కాకానినగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు టిడ్కో ఇండ్లను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. పేదలంతా నాణ్యమైన జీవితం గడపాలని టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇండ్లను రూపకల్పనచేసి నిర్మిస్తే



జగ్గయ్యపేట పట్టణంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

మూడున్నరేండ్లుగా వాటి గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. వైఎస్ఆర్‌సిపి పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని, పాదయాత్రలో ఇచ్చిన హామీలను మర్చిపోయి ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసగించి, ప్రజలను వంచించిన తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా నుండి సిపిఎస్ రద్దు, పెట్రోల్-డీజిల్, విద్యుత్, ఆర్టీసి బస్‌ఛార్జీలు పెంచి అన్ని వర్గాల ప్రజలను మోసగించారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి చంద్రబాబును మళ్ళీ సిఎంగా చేస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, గునుగు భాస్కరరావు, ఎం శ్రీనివాస రావు, కల్లం రామిరెడ్డి, వెనిగండ్ల పండు, గింజుపల్లి రాము, ఎం రాజబాబు, కె రాజశేఖర్, కెఎస్ఆర్ ప్రసాదు, జి చంటి, వై కిషోర్, ఎం నాగరాజు, పి నాగేశ్వరరావు, ఖాజా, కె ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో 136 రోజులుగా కొనసాగుతున్న అన్నక్యాంటీన్‌ను శుక్రవారం మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య ప్రారంభించారు. 630 మంది నిరుపేదలు, కార్మికులు క్యాంటీన్‌లో ఆకలి తీర్చుకున్నారు.

## జోరువానలోనూ సమస్యలు తెలుసుకున్న లోకేష్

### గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసినా ఆగని లోకేష్ పర్యటన

**మంగళగిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో ఓవైపు జోరు వాన,మరోవైపు జగన్ సర్కారు కక్షతో పవర్ కట్ చేయించింది.అయినా టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పర్యటన ఆగలేదు.మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలమండలం పెనుమూలిలో శుక్రవారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు.జోరువానలోనూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలసమస్యలు తెలుసుకున్నారు.ఏళ్ళుగా వస్తున్న పెన్షన్లు సైతం తీసేస్తున్నారని వృద్ధులు ఆవేదన వ్యక్తంచేశారు.ఎ టువంటి ఆసరాలేని వృద్ధులు అని కనికరం చూపకుండా వైసీపీ ప్రభుత్వం దుర్మార్గం వ్యవహరిస్తుందని లోకేష్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సరిగా రావడం లేదని పలువురు విద్యార్థులు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. గతప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళకు బిల్లులు ఆపేశారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేశారు.వైసీపీకి మద్దతు ఇవ్వడంలేదనే కారణంతో తమపై అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు.రాష్ట్రంలో ఆకాశన్నంటుతున్న ధరలు తగ్గాలంటే సీఎం జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.మంగళగిరి నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలుఒక్కటి కూడా ఎమ్మెల్యే పరిష్కరించలేదని ఆరోపించారు.లోకేష్ పర్యటన ప్రారంభం అవుతుండగానే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. చిమ్మచీకటిలోనూ గ్రామంలో తన పర్యటనని కొనసాగించారు.



# వైఎస్సార్సీ ప్రభుత్వంలో పట్టాల మహోత్సవం

### ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన పార్టీ మాటలతో నిరుపేదలను మభ్యపెట్టారు. ఎందరో దళితులు, గిరిజనులు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకున్నారు. కానీ ఏ ఒక్కరికి పట్టాలు లేవు.కానీ తన హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి పట్టాలు లేదు అనే అసంతృప్తి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో నిరుపేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇంటి నివేశన స్థల పట్టాలు అందించారు.



13వ వార్డులో నిరుపేదలకు పట్టాలు అందించిన వారితో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి

**నిరుపేదలకు పట్టాలు: ప్రభుత్వంపై సానుకూలం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంతో కాలంగా నిరుపేదలు ఇళ్లు నిర్మించుకొని పట్టాల కోసం నాయకులు చుట్టూ, అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసారు.కానీ నిరుపేదల బాధలు పట్టించుకున్న సందర్భాల్లేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.అంతేకాక ఏర్పేడు మండలంలోని పలు ప్రధాన గ్రామాల్లో గిరిజనులు బహుళ అంతస్థుల భవనాలు నిర్మించుకున్నా వారికి పట్టాల్లేక ప్రతి ఎన్నికల్లో రాజకీయ నాయకులను అభ్యర్థించారు.కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు.ప్రస్తుతం తాను రెవెన్యూ అధికారులతో చర్చించామని వివరించారు. తన నియోజకవర్గంలో ఏ ఒక్కరు తమకు పట్టాల్లేదనే అసంతృప్తిలేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేడు రాష్ట్రంలో జగనన్న పాలనలో ఏ నిరుపేదలు కూడా అసంతృప్తికి గురికాకుండా ఉండాలన్నది లక్ష్యమన్నారు. ఇందుకు ఆయన అడుగుజాడల్లో తాను చర్యలు తీసుకుంటున్నామన్నారు.నేడు నిరుపేదల ముఖాల్లో నవ్వే ముఖ్యంగా పని చేస్తున్నామన్నారు. తమతో ఉంటూ తమను వెన్ను పోటు పొడిచే వారి కన్నా ఓటర్లే తమకు దేవుళ్ళుగా వారికి సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.

**తమ కల సాకారమైంది:** ఈ సందర్భంగా పట్టాలు పొందిన 13వ వార్డులోని 13 మంది మాట్లాడుతూ తాము ఎన్నో ఏళ్ళుగా గృహాలు నిర్మించుకు న్నామన్నారు. నాయకుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగామని కానీ ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. యువనాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమకు ఇళ్ల పట్టాలు అందించారన్నారు.నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యను పరిష్కరించే విధంగా కార్యచరణ చేపడతామని ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పాటు తనయ బియ్యపు పవిత్రరెడ్డి, నెమళ్ల పార్థసారధి, అట్ల రమేష్, ముద్దు మూడి రవి, భక్తవత్సలం, మనోహర్, తహశీల్దార్ జరీన అధికారులు పాల్గొన్నారు.



## మాండూస్ ప్రభావంతో తిరుమలలో జోరువాన

**తిరుమల,డిసెంబరు 9 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మాండోస్ తుఫాన్ ప్రభావంతో తిరుపతిజిల్లాతో బాటు తిరుమలలో జోరు వానకురుస్తోంది. శుక్రవారం ఉదయం నుంచి మోస్తరుగా వర్షం కురిసింది, మధ్యాహ్నం నుంచి బలమైన వాన కురుస్తుండటంతో తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలోపలకు వెళ్ళేందుకు, దర్శనానంతరం వెలుపలకు రావడానికి భక్తులు తడుస్తూనే వస్తున్నారు. వర్షంతో చలివాతావరణం బాగా పెరిగింది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుఫాన్ కారణంగా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలను ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు.



## బెంగళూరు వైద్యనిపుణుల సహకారంతో టిటిడి బర్డ్‌ఆస్పత్రిలో ఏడుగురికి గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు

**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న బర్డ్ ఆస్పత్రిలో బెంగళూరుకు చెందిన వైద్యనిపుణుల సహకారంతో ఒకేసారి ఏడుమంది చిన్నారులకు గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్న చిన్నారులను శుక్రవారం ఆస్పత్రి వైద్యులు డిశ్చార్జి చేశారు. బర్డ్ ఆస్పత్రిలో గత సెప్టెంబర్‌లో గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు ప్రారంభించారు. ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు విజయవంతంగా నిర్వహించగా నాలుగురోజుల క్రిందట ఆరు నెలల లోహిత, తొమ్మిదినెలల తన్విష్, నాగహిమ, ఏడాది ఉన్న నాగలక్ష్మి, రెండేళ్ళ రేఖ, మూడేళ్ళ జాహ్నవి, 12 ఏళ్ళ నవీన్‌లు అడ్మిషన్ కాగా 7వతేదీ శస్త్రచికిత్సలు చేయగావీరిలో ఇద్దరికిపెదవికి,నోటిలోపల శస్త్రచికిత్సలను విజిటింగ్ డాక్టర్లు డాక్టర్ ప్రీతమ్‌శెట్టి, డాక్టర్ దీపేష్ ఎన్,రావు,బర్డ్ ఆస్పత్రి ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఝున్సీ విజయవంతంగా చేశారు. వైద్యబృందాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అభినందించారు.

## 17నుంచి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనె 17వతేదీ నుంచి జనవరి 14వరకుతిరుప్పావైప్రవచనాలు పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారు జామున తిరుమల ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులుపాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటలనుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవి జయులఅనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామాపూర్వాసంధ్యా ప్రవర్తతే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. ఆ తరువాత ఆనందనిలయంలో ద్వారాలు తెరచి లోపలకు ప్రవేశిస్తారు.భగవంతుని ధ్యానించి నవనీతము నివేదిస్తారు. ధనుర్మా సంలో స్వామిరికి ఎంతో ప్రీతిపాత్రమైన బెల్లం దోసెలను నివేదిస్తారు. ఈ ఏడాది ఈనెల16వ తేదీ సాయంత్రం 6.12గంటలకు ధనుర్మాస ఘడియలు ఆరంభమవుతాయి.

# గ్రామ దేవతల అనుగ్రహంతోనే సకల సౌభాగ్యాలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 9 ప్రభాతవార్త:** గ్రామ దేవతల అనుగ్రహంతోనే సకల సౌభాగ్యాలు వర్తిస్తాయని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం పట్టణంలోని నగరి వీధిలో జాతర చాటింపు నూతన శిలా ప్రతిష్ట కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేసారు.పురాతన కాలం నుంచి జాతర సందర్భంగా చాటింపు శిలారాయి నగరి వీధిలో ఉంది. అయితే ఇటీవల కాలంలో రోడ్డు నూతనంగా నిర్మించటంతో శిలారాయి దిగువకు మూసుకుపోయింది. దాంతో జాతర కమిటి నిర్వాహకులు జాతర చాటింపుకు శిలారాయి రోడ్డులో మూసుకుపోవటంతో దానిని బాగు చేయటానికి నిర్ణయించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు నియమించబడిన తరువాత జరుగుతున్న మొదటి ఏడుగంగమ్మల జాతర నిర్వహణలో కీలకమైన చాటింపు రాయిని బాగా ఎత్తు పెంచటానికి నిర్ణయించుకున్నారు.

**శాస్త్రోక్తంగాశిలా రాయి ఎత్తు పెంపు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సూచనలతో నగరివీధిలోని జాతర చాటింపు రాయి ఎత్తు పెంచుటకు తీర్మానించారు. ఈ కార్యక్రమాలను శాస్త్రోకతంగా స్థానిక సంప్రదాయ బద్దంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. స్థానిక వాస్తు సిద్దాంతి అర్చకులు

### చాటింపు శిలా ప్రతిష్ఠలో చైర్మెన్

తంగిరాల లక్ష్మీనారాయణ సారధ్యంలో అర్చకులు స్థానిక రజక పూజారులు శిలారాయి వద్ద హోమ పూజలు నిర్వహించారు.శుక్రవారం తెల్లవారు జామున సంప్రదాయ పూజా పద్ధతిలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఎతైన దిమ్మెను నిర్మించి శిలా ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. చాటింపు శిలా రాయిపై ఏడుగంగమ్మల బీజాక్షరాలు,సుబ్రమణ్యం స్వామి,గంగమ్మల ప్రతిమలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడు గంగమ్మల జాతరను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మాత్రమే నిర్వహించటం ప్రత్యేకత అన్నారు.పురాతన కాలం నుంచిఇక్కడ జాతరను నిర్వహించుటకు నాడు పరిపాలించిన రాజుల కాలం నుంచివస్తుందన్నారు.పునఃప్రతిష్ట నిర్వహించటం తన అదృష్టమన్నారు.గ్రామ దేవతలను పూజించి వారిని సంతృప్తి పరిస్తే వారి దివ్య అనుగ్రహంతో గ్రామాలు ప్రజలు సుభిక్షంగా ఉంటారని వివరించారు.

ఈ కార్యక్రమాల్లో ఏడు గంగమ్మల జారత కమిటి అధ్యక్ష కార్యదర్శులు పోలస్వామి స్వర్ణమూర్తి, పెన్నీరుకుప్పం శేఖర్, అంజూరువెంకటేష్‌బాబు, కొల్లూరు హరినాధ్ నాయుడు, రవిశంకర్, నాని, జగదీష్, విజయ్, నాని, బుగ్గ హరి, ప్రసాద్, సునీల్. తేజ, తేజు స్థానిక రజకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



గంగమ్మ రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న అతిధులు

## చిట్‌ఫండ్ కంపెనీ సమాచారం ఇవ్వాలి

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో చిట్‌ఫండ్ కంపెనీలు ఎక్కడ వ్యాపారం చేస్తే అక్కడి సమాచారం ఇవ్వాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ స్పష్టం చేసారు.ఇది చట్టపరమైన నిబంధనన్నారు.ఇందులో ఏ ఒక్క సంస్థకు ప్రత్యేక మినహాయింపు ఉండదన్నారు.చిట్‌ఫండ్ కంపెనీలకు కొత్త గైడ్ లైన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.మార్గదర్శి రికార్డులు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.వాళ్లుఎక్కడ బిజినెస్‌చేస్తే అక్కడ రికార్డులు ఇవ్వాల్సిం దేనన్నారు.సెక్షన్ 19ను తెలుసుకోవాలన్నారు. ఏపీల మోసం చేస్తే మేము కదా చర్యలు తీసుకోవాలన్నారు.చిట్‌ఫండ్‌లోజరిగిన అవకతవకపై ప్రజలను అప్రమత్తం చేసారన్నారు. తనిఖీల్లో 35చిట్‌ఫండ్ కంపెనీల్లో అక్రమాలు గుర్తించామన్నారు. మార్గదర్శి మినహా అన్ని కంపెనీలు అడిగిన సమాచారం ఇస్తున్నాయన్నారు.మార్గదర్శి సమాచారమివ్వకుండాప్రకటనలు ఇస్తేలాభం లేదన్నారు.మేము సోదాలు నిర్వహించాక కూడా ఎలాంటి రికార్డులు ఇవ్వలేదన్నారు.ఈ విషయంలో మార్గదర్శిఅన్ని విషయాల్లోనిబంధనలు పాటించలేదని, పైగా వితండవాదం చేస్తుందన్నారు.

# ప్రమోషన్లు ఇచ్చారు..పోస్టింగ్‌లు మరిచారు

### రాష్ట్ర వ్యాప్తంగా 285 మంది ఆర్.పి.ఎస్.ఐలు
### ఎస్.ఐలుగా శిక్షణ పొంది యేడాది
### లూప్‌లైన్‌లో 56 ఖాళీలు
### పోస్టింగ్ కోసం ఎదురు చూపులు

**కడప, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి :** పోలీసు శాఖలో 1984-85-86లో పోలీసులుగా నియమితులయ్యారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ర్యాంక్ ప్రమోటర్లుగా ఎస్.ఐలుగా పదోన్నతులు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరిలో 2014 ఏఎస్ఐలుగా పదోన్నతలు పొందారు. రాష్ట్ర విభజన అనంతరం 2021లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విశాఖ పట్టణం రేంజ్, ఏలూరు రేంజ్, గుంటూరు రేంజ్, కర్నూలు రేంజ్ నాలుగుజోన్లు కలిపి సుమారు 285 మంది ఆర్.ఎస్.ఐలుగా పదోన్నతులు పొందారు. వీరికి అనంతపురంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. 2021 నవంబర్ నుంచి ఫిబ్రవరి 2022కు శిక్షణ పూర్తి అయింది. ఎస్.ఐ.లుగా అర్హత పొందారు. ఏడాది కావస్తున్నా ఎక్కడా వీరికి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కర్నూలు రేంజ్‌లో 87 మంది నేటికి వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. యేడాదిగా పోస్టింగ్ కోసం ఎదురు చూపులే కాని ఎస్ఐ నియామం దరిచేరే సూచనలు కనిపించలేదు. కాలయాపనతో వారి వయస్సు పెరిగిపోతోంది. వయస్సు మీద పడేకొద్ది వారిలో ఆందోళన మొదలవుతుంది. ఎస్.ఐ.గా కొనసాగకుండానే ఎక్కడ ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తుందోనని అనుమాన తీవ్రత ఎక్కువైంది. పదవీ విరమణ చేసేలోగా పదోన్నత ఫలాలు అందుకుంటామో లేదా అని వారిలో గుబులు మొదలైంది. సుమారు లూప్‌లైన్‌లో 56 ఖాళీలు ఉన్నా భర్తీ కాలేదని తెలిసింది. లూప్‌లైన్‌లో ఉద్యోగాలు, డైరెక్టుగా అర్హత సాధించిన వారితో భర్తీ చేస్తారని, ప్రమోషన్ పొందిన ర్యాంకర్లతో భర్తీ చేయరని సమాచారం. అయితే 30 శాతం పైబడి ర్యాంకర్లతో భర్తీ చేసే అవకాశాలు ఉన్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎస్ఐలు ప్రమోషన్ల అర్హత సాధించినా ఏఎస్ఐలుగానే మిగిలిపోయారు. జిల్లాలోని ప్రతి స్టేషన్‌లో ఇద్దరు, ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. ఖాళీలు ఏర్పడితే తప్పా వీరికి పోస్టింగ్ ఇచ్చే పరిస్థితులు కనపడడం లేదు. పోలీసు యూనియన్ నాయకులు కూడా ఈవిషయంపై అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎటువంటి స్పందన కనపడలేదు.కొన్ని రేంజ్‌లలో మాత్రం పోస్టింగ్స్ ఇచ్చినట్లు తెలిసింది. మిగిలిన వారికి పోస్టింగ్స్ ఎప్పుడు ఇస్తారో వేచి చూడాల్సిందే మరి.

## నంద్యాలమీదుగా వెళ్లే పలురైళ్లు పొడిగిస్తూ ఉత్తర్వులు

**నంద్యాల విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల రైల్వేస్టేషన్ జంక్షన్ మీదుగా నడుస్తున్న కొన్ని రైళ్ల గమ్యస్థానాలు పొడిగిస్తూ రైల్వేబోర్డు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీచేసింది. జనరల్ మేనేజర్ జారీచేసిన ఉత్తర్వులు 2022/సిహెచ్‌జి/16/ఎస్‌సిఆర్ మేరకు పలు రైళ్ళను పొడిగిస్తు జారీచేశారు. నంద్యాల మీదుగా నడిచే ట్రైన్‌నం.17226/17225 హుబ్లీ - విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్‌రైలును నరసాపురంవరకు పొడిగించనున్నారు. ట్రైన్ నం.17215/17216 ధర్మవరం-విజయవాడ ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలును మచిలిపట్నం వరకు పొడిగిం చనున్నారు.ట్రైన్ నం.777401/77402నంద్యాల-కడప నంద్యా డెమో ప్యాసింజర్ రైలును రేణిగుంట వరకు పొడిగించనున్నారు. ట్రైన్‌నం.17208/17207ను విజయవాడనుండి రైలును సాయినగర్ షిర్డిఎక్స్‌ప్రెస్‌ను మచిలీపట్నం వరకు పొడిగించారు. ట్రైన్‌నం. 19713/19714 జైపూర్ టు సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలును కర్నూలుసిటి వరకు పొడిగించారు. ట్రైన్‌నం. 22701/22702 విశాఖపట్నం టు విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును గుంటూరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రైల్వేప్రయాణికులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే ఉన్నతాధికారులు పేర్కొన్నారు.




వార్త

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.

-సిసిరో

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద వేళ్లమీద లెక్కపెట్టుకోగలిగినా గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందని ఏనాటి నుంచో అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నది. గతంలో అమెరికాకు చెందిన ఆక్స్‌ఫోమ్ వెల్లడించిన నివేదికలో స్పష్టమయ్యాయి. భారతదేశంలో కేవలం ఎనభైనాలుగు మంది మిలియనీర్ల చేతుల్లో 16.6 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు ఆనాడే వెల్లడయింది. దేశజనాభాలో 70శాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంత సంపద చిక్కుకుపోయింది. ఆర్థిక అసమానతలు సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా చూసినా సంపన్నుల సంపద మరింత పెరుగుతుండగా పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. మొన్న కరోనా కాలంలో కోట్లాది మంది జీవనోపాధి కోల్పోయి,ఆదాయంలేక, ఉన్న ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కోట్లాది మంది వలస కార్మికులు సొంత గ్రామాల బాట పట్టారు. పనిలేక, జీవనోపాధి లేక నేటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మొత్తం మీద భారతదేశంలో కానీ, ప్రపంచవ్యాప్తంగా చూసినా పేదల ఆదాయం కరోనా కాలంలో గణనీయంగా పడిపోయింది. అర్థాకలితో అల్లాడేవారి సంఖ్య కోట్ల సంఖ్యలో పెరిగింది.ఇప్పటికీ కరోనా సృష్టించిన ఆర్థికసంక్షోభం నుండి కొన్నికోట్ల కుటుంబాలు బయటపడలేకపోతున్నాయి. అదే సమయంలో కొందరు లక్ష్మీపుత్రుల ఆదాయంకరోనా కాలంలో కూడా ఊహించని రీతిలో పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయి. నిర్దిష్టమైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నాయి. పేదరికాన్ని 2030 నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్య రాజ్యసమితి భావిస్తున్నది. దక్షిణాసియా, మరి కొన్ని ఆఫ్రికాదేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అధికంగా దక్షిణాసియా, సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోల్చితే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నది. ఇక భారతదేశానికి సంబంధించి పేదరికంపై స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండిపోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ లక్షలాది కోట్ల రూపాయలు పెద్దఎత్తున వివిధరకాల పథకాలకు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ వాటి ఫలితాలు మాత్రం ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలిబాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం రూపొందించింది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికి పైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. మరొక పక్క లక్షలాది కోట్లతో గ్రామీణాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి చేపడుతున్న పథకాలు ఎంతో ఫలితాలు ఇస్తున్నాయని, దారిద్ర్యం నుండి వారిని బయటపడేసినట్లు చెప్పుకుంటున్నా పెరుగుతున్న రేషన్‌కార్డులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థచెప్పున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండటం లేదు.కారణాలు ఏమైనా, కారకులుఎవరైనా ప్రతి వస్తువు ధర అందుకోలేనంతగా పెరిగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం వ్యవసాయ రంగంతోపాటు అన్నిరంగాలపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఎంత భూమి సాగు చేస్తే అంత నష్టం అనే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మరొకపక్క నిరుద్యోగం తాండవిస్తున్నది. ఇంజినీరింగ్‌తోపాటు ఎందరో పట్టభద్రులు ఉద్యోగాలు దొరక్క వీధుల్లో తిరుగుతున్నారు. ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ ఉద్యోగాలు అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. ప్రైవేట్‌రంగంలో పారిశ్రామిక వృద్ధిఎంతగా మందగించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పారిశ్రామిక ప్రగతి లేకుంటే ఉపాధి కల్పన జరగదు. నిరుద్యోగం సగటు మనిషి జీవన ప్రమాణాన్ని రోజురోజుకు క్షీణింపచేస్తుంది. మధ్యతరగతి కుటుంబాలు కూడా తమ ఇంట్లో ఒకరికి అనారోగ్యం సంభవిస్తే పేదరికంలో కూరుకుపోతున్నారు. ఆస్పత్రి ఖర్చులు సగటు మనిషి భరించే స్థాయి దాటిపోయాయి. విద్యఎంత ఖరీదైన వస్తువుగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా దేశంలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతటదే తగ్గిపోతుందనుకుంటే భ్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెప్తున్నది. ఆర్థికాభివృద్ధితోపాటు వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య సేవల విస్తరణ, విద్య, తదితర అంశాలకు కేంద్రీకరించి పేదరిక నిర్మూలనకు నిర్మాణాత్మక, ఆచరణయోగ్యమైన విధానాలతో కృషి జరగాలి.



ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.

బెర్ట్రాండ్ రస్సెల్



అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

జార్జి ఆర్వెల్

## ప్రజావాక్కు

### అసభ్యకర పోస్టులు పెట్టడం మానండి!

నా భార్య పిల్లలపై దుర్మార్గంగా పోస్టులు పెడుతున్నారని అధికార వైకాపా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వాపోతున్నారు. ఇలాంటి పోకడలను సభ్య సమాజం హర్షించదు. అయితే ఈ పరిణామాలకు ఎవరిని నిందించాలి? చట్టసభలో ప్రతిపక్ష నేత కుటుంబ సభ్యులపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు అసభ్యకర,అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ముఖ్యమంత్రి, శాసనసభాపతి కూడా ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ సదరు సభ్యులకు మరింత ఊతం ఇచ్చారు. ఇవన్నీ ఒక ప్లాన్ ప్రకారం ప్రభుత్వాని న్ని నడుపుతున్న వారు చేస్తున్న తప్పుడు పనులు అని ప్రతిఒక్కరికి తెలుసు.అలాగే న్యాయస్థానం తీర్పులపైకూడా జడ్జీలపై కులంపేరు పెట్టి మరీ అసభ్యకర పోస్టులు పెడితే ఇప్పుడు వారిని రక్షించే వారు లేరు. అన్నీ రిటర్న్‌గిఫ్ట్ రూపంలో వస్తాయి. కాస్త ముందూ వెనుకా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు

ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఆరోగ్య శ్రీ పథకంలో నగదు బదలీ ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన ఆస్పత్రులోని రోగుల తక్షణ చికిత్సలకు ఆటంకంగా మారుతోంది. పేదలునగదు చెల్లించకుండా కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలుపొందాలన్న ఆరోగ్యశ్రీ ప్రకటిత లక్ష్యానికి ప్రభుత్వ నిర్ణయం విఘాతం కలిగిస్తోంది.ఇప్పటివరకు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్సలకు అయ్యే నగదు ఆస్పత్రుల యాజమాన్యాల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమచేసింది. ఇక నుండి రోగి ఖాతాలో వేసే పద్ధతి తీసుకురావాలని, రోగి ఖాతా నండి ఆస్పత్రి బిల్లుచెల్లించే విధానం ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టారు. కానీ ఈ పద్ధతి లబ్ధిదారుల వడపోతలకు, లబ్ధిలో జాప్యానికి దారితీస్తుండడంవలన ఆస్పత్రులలో తక్షణ చికిత్సలు అందించే విషయంలో ఆస్పత్రివర్గాలు అలసత్వం కనబరుస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలి.

-కె.నాగరుజు, హైదరాబాద్

### పుస్తక పఠనం అవసరం

పుస్తక పఠనం చాలామందికి అలవాటు. ప్రతీవ్యక్తి రోజుకి రెండు గంటలయినా పుస్తక పఠనం చేయాలి. పుస్తక పఠనం ద్వారా తెలియని ఎన్నో విషయాలు తెలుస్తాయి. నీవెంత చదివితే నీ అజ్ఞానం భయటపడుతుంది అని సర్వేపల్లెరాధాకృష్ణన్ మాటలు మనకి ఆదర్శం. కానీ నేటి విద్యార్థులు సినిమాలు,షికార్లు,సెల్‌ఫోన్,వగైరాలతో కాలక్షేపంచేస్తున్నారు. పాఠశాలలో గ్రంథాల యాలు ఉండాలి.

-కె.వి. శశిధర్, విశాఖపట్నం

### ఆహార భద్రతపై నిర్లక్ష్యం

ఇటీవలే భారత్ ప్రపంచంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అయితే ఆహార భద్రతాపరంగా మనకు ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి సెప్టెంబరులో విడుదల చేసిన ప్రపంచ ఆహార భద్రతా సూచీలో 113 దేశాల పట్టికలో71వస్థానంలో,ప్రపంచ ఆకలిసూచీలో 101వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటకట్టుకుంది. ఆహార భద్రతపై మన ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య, నిర్లిప్తపూరిత వైఖరికి ఈ ర్యాంకులే నిదర్శనంగా భావించవచ్చు. సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధి సాధిస్తున్న మన దేశంలో ఇంకా ప్రజలందరికీ సరిపడినన్ని ఆహార ధాన్యాలు లభించడం లేదు. పైగా ఇంకా ఎన్నో ప్రాంతాలలో ఆకలిచావులు సంభవిస్తుండడం దురదృష్టకరం.ఆహారం కొనుగోలు సామర్థ్యం విషయంలో పొరుగు దేశాలపైన పాకిస్థాన్,శ్రీలంక కంటే భారత్ వెనుకబడిఉంది. మొత్తంగా ఆహార భద్రతలో ఐర్లాండ్, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్ అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సమాచార గోప్యత పాటించాలి

ఆధార్ కార్డు వినియోగంపై, డేటా గోప్యతపై తొలి నాటి నుండి ఎన్నో సందేహాలు, భయాందోళనలు వ్యక్తమవుతున్నా వాటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొట్టివేస్తూ వచ్చింది. కిందటి సంవత్సరం డేటా వివిధ సంస్థలకు చేరడంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఆధార్ సర్వర్‌లో సమాచారం, అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం కావడానికి ఎటువంటి అవకాశమే లేదని అఫిడవిట్‌లో కూడాపేర్కొంది.దేశంలో వివిధ కోర్టులలో దాఖలైన ఇతర పిటిషన్‌లలో ఆధార్‌డేటా గోప్యతపై పలు భయాందోళనలు వ్యక్తంకావడం సర్వసాధారణమై పోయింది. ఒకపక్క ఆధార్ ఏమాత్రం తప్పనిసరి కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగాపేర్కొన్నా, ఆచరణలలో మాత్రం ఆధార్ కార్డు లేక, నెంబరు లేనిదే రోజు గడవని పరిస్థితిని మన ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.

-ఎన్.మురళీకృష్ణ, భూపాలపల్లిజిల్లా

### ఎవరైతే ఏంటి?

ఏ దేవుడి భక్తులైనా, ఏదేవుడి పేరుఉన్న వారయినా, రంగులు పూసుకునే నటులయినా, బ్యాట్‌పట్టుకునే క్రీడాకారులైనా, ఏరంగానికి చెందిన వారైనా ఎంతటి ప్రేరు ప్రఖ్యాతులు గడించిన వారైనా రాజకీయాల్లో రాణించి పదవులు అధిష్టించాలంటె రాజయోగం ఉండాలి. లేకుంటే ఏమీ కాలేక, ఏమిచేయలేక వెనుతిరగవలసి వస్తుంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎందుకీ ఉత్తభద్రయ్యలు?

**మూణ్ణాళ్ల ముచ్చట పదవుల కాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో, సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు.కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు, అరికట్టే యంత్రాంగం కూడా లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పనిచేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టిభద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి తమ అనుచరులను ఏదోఒక పదవిలో కూర్చోబెట్టే వ్యూహంలో భాగంగా పలురకాల కమిటీల పేరుతో దళారీ వ్యవస్థను పార్టీలు, ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యపాలనకు తూట్లు పొడవడంతో గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షల సంఖ్యలో నాయకులు పెరిగి, చేయడానికి పనులు, నిధులు లేక కిందిస్థాయి నుంచే అవినీతి మితిమీరిపోతున్నది. గ్రామీణ వికాసానికి సంబంధించి నిధులు, నిర్ణయాధికారం ఆయా ప్రాంతాల ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకే పరిమితమై ఉంటే స్థానిక అవసరాలను బట్టి అవి సద్వినియోగం అయ్యే అవకాశాలు ఉండేవి. అందులో కొన్ని పొరపాట్లు జరిగినా మంచి ఫలితాలు సిద్ధించడమే కాదుఅందులో నుంచి మంచి నాయకులు తయారయ్యేవారు. గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగినవారిలో నీలం సంజీవరెడ్డి,జలగం వెంగళరావు తదితర మహామహులు ఎందరో ఉన్నారు. ఆనాటి పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థులైన నాయకులను ఎందరినో అందించింది.కానీ మూడంచెల విధానాన్ని రద్దుచేసి దానిస్థానంలో ఐదంచెల పద్ధతిని ప్రవేశపెట్టి నిధులు, విధులు చివరకు కూర్చోడానికి సీటు కూడా లేని పదవులు సృష్టించారు. దీనికితోడు ఆస్పత్రి కమిటీని, విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు,మార్కెట్ కమిటీలు, దేవాలయ పాలకమండళ్లు, వనరక్షణ సమితులు అంటూ అనేక కమిటీలు నియమించడంతో పల్లకిలు ఎక్కేవారి సంఖ్య అపరిమితంగా పెరిగిపోయింది. వీధికోనాయకుడు, ఇంటికో జెండాలాగా గ్రామాల పరిస్థితి తయారైంది. అధికారం, ఆదాయం లేని కమిటీలకు ఎన్నికలు నిర్వహించడంతో ముఠాలు,ఘర్షణలు జరిగి ఆయా వ్యక్తులు చివరకు పోలీసులను ఆశ్రయించి ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు.గ్రామాల్లో జరిగే అనేకకార్యక్రమాల్లో వ్యవస్థకు మూలస్తంభాలైన సర్పంచుల ప్రమేయం లేకుండా జరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై వేలకుపైగా సర్పంచులు, అంతేసంఖ్యలో ఉపసర్పంచులు రెండున్నర లక్షల సంఖ్యలో వార్డు మెంబర్లు దాదాపు దిష్టిబొమ్మలుగా తయారయ్యారు. ఇక మండల స్థాయిలో మండలాధ్యక్షుడు, జిల్లాపరిషత్ అధ్యక్షులకు మాత్రమే నిధులు, విధులు, కూర్చోవడానికి ఒక ఆఫీసు,కుర్చీ ఉంటుంది. జెడ్పీటీసీలు, ఎంపిటీసీలకు నిధుల సంగతి దేవుడెరుగు.విధులు ఏమిటో ఇప్పటికీ స్పష్టత లేదు. కనీసం కూర్చోవడానికి ఒక సీటే కాదు కేరాఫ్ అడ్రస్ ఉండదు. మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కలిపి ఆరులక్షల వరకు పదవులు ఉండవచ్చునని అంచనా. ఇకపోతే రాజకీయ పార్టీల్లో పదవులకు అంతే లేకుండాపోయింది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ బూత్ కమిటీలతో మొదలై గ్రామకమిటీలు,మండల కమిటీలు, జిల్లా కమిటీలు రాష్ట్రస్థాయి వరకు పరిగణనలోకి తీసుకుంటే లక్షలాది మంది నాయకులు పుట్టుకొచ్చారు. ఉదాహరణకు తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని తీసుకున్నా బూత్ కమిటీ నుంచి రాష్ట్రస్థాయి వరకు దాదాపు లక్షల సంఖ్యలో ఏదో రకమైన పదవుల్లో ఉన్నారు.అలాగే టిఆర్‌ఎస్‌లోనూ, టిడిపిలో,బిజెపిలో పార్టీ పదవుల్లో పెద్దసంఖ్యలోనే ఉన్నారు. ఆ స్థాయిలో కాకపోయినా ఉభయ కమ్యూనిస్టులతోపాటు చిన్నాచితక పార్టీలు అన్నీ కలిపితే లక్షల సంఖ్యలో నాయకులు ఉంటారు. వీరందరికి పని ఉందా? రాజకీయ పార్టీల సభలకు, ఇటీవల విస్తృతంగా జరుగుతున్న పాదయాత్రలకు, సమ్మేలకు ప్రముఖుల మహోపన్యాసాలు వినడానికి జనాన్ని తరలించుకువచ్చే పనికి మాత్రం వీరు ఉపయోగపడుతున్నారు. పని, ఆదాయం లేని పదవులపైఎందుకు మొగ్గుచూపుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. గతంలో పరిస్థితి మరోలా ఉండేది. సర్పంచ్ కావాలనుకున్నా, సమితీ అధ్యక్షుడిగా పోటీ పడాలనుకున్నా, ఎమ్మెల్యే కావాలనుకున్నా కొంత వెనుకాముందు ఆలోచించేవారు. తమ అనుభవం, తమ స్థాయి మరిచి ఆశపడేందుకు జంకేవారు. మొదటిసారి సర్పంచ్ అయినవారు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్యే కావాలని మనసులో ఉన్నా ఆ కోరిక బయటపెట్టేందుకు ప్రజలు ఏమనుకుంటారోనని ముందువెనుకా ఆలోచించేవారు.పరిస్థితులు కలిసివచ్చి అలా అయిన వారుఉండవచ్చు. వారి సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చు. ఇందిరా కాంగ్రెస్ అవతరించిన తర్వాత పరిస్థితిలో మార్పు

## ఒక్క మాట

వచ్చింది. ఊహించని విధంగా టిక్కెట్లు ఇవ్వడంతో సర్పంచ్‌గా నెగ్గలేనివారు కొందరు ఇందిరమ్మ గాలిలో ఎమ్మెల్యేలుగా కాదు మంత్రులుగా కూడా ఎదిగిపోయారు. దీంతో గ్రామాల్లో సర్పంచ్‌గా నెగ్గలేనివారు సైతం మంత్రిపదవులకు, కేబినెట్‌స్థాయిలో ఉండే కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు ఆశపడడం ప్రారంభమైంది. కొందరు అందులో సఫలీకృతం అయ్యారు. ఇక తెలుగుదేశం ఆవిర్భావంతో మరింత ఊపందుకుంది. ఎలాంటి రాజకీయ అనుభవం, ప్రజాసేవపట్ల అంకితభావం, అవగాహన లేనివారు సైతం నాయకులుగా ఎదిగిపోయారు. అప్పటివరకు సాధారణ జీవితం గడిపేవారు ఎందరో ఊహకు అందని విధంగా అన్నివిధాలుగా పెరిగిపోయారు. సైకిల్‌తో రాజకీయ ప్రవేశం చేసినా కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు సమకూర్చుకోగలిగారు. ఇక టిఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత ఉద్యమకారులు ఎందరో రాజకీయ ప్రవేశం చేసి నాయకులుగా ఎదగగలిగారు. తమకళ్లముందు జరిగిన, జరుగుతున్న మార్పును గమనిస్తున్నవారు ముఖ్యంగా యువత రాజకీయాలవైపు సహజంగానే ఆకర్షితులవుతున్నారు. దీంతో పోటీ పెరుగుతున్నది. నామమాత్రపు పదవులకు కూడా భారీ ఎత్తున పోటీపడుతున్నారు. ఉదాహరణకు ఉపమండల అధ్యక్ష పదవినే తీసుకుందాం. ఆ పదవి కేవలం చెప్పుకోవడానికే తప్ప ఎలాంటి నిర్ణయాధికారం లేనిది. నామమాత్రమైందని అందరికి తెలుసు. మండలాధ్యక్షుడికే చేతినిండా పనిలేదు. సర్పంచులకు, రాజ్యాంగం ప్రకారం ఇవ్వాల్సిన అధికారాలను పాలకులు నేటికీ వారికి ఇవ్వలేదు. ఇక ఉప మండల అధ్యక్షులను, ఉప సర్పంచ్‌లను ఎవరు అడుగుతారు? పనికిరాని, పనిలేని ఈ పదవులకు జరిగినపోటీలు చూస్తే ఆశ్చర్యం కలగకతప్పదు. కుట్రలు, కుతంత్రాలు లక్షలాది రూపాయలు వెచ్చించి ఓట్లకొనుగోళ్లు,కిడ్నాప్‌లు పరిశీలిస్తే ఇదంతా ప్రజాసేవకే అనుకోవడం భ్రమ మాత్రమే. అలాగే కొందరు ఈ పదవులతో తామేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్లు తమకుతామే ఊహించుకొని ఆ స్టేటస్‌ను నిలబెట్టుకోవడంకోసం రకరకాల పనులకు పాల్పడుతున్నారు. చాలావరకు పైరవీకారులుగా మారిపోతున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి వ్యవసాయం, కూలీనాలి చేసుకుంటున్న ఎంతోమంది యువకులు ఈ పదవుల మోజులో పడుతున్నారు.ఫలితంగా అటు వ్యవసాయం చేయడం,కూలిపనిచేయడం, నామూషిగా భావించడం ఈ పదవుల వల్ల అధికారికంగా ఆదాయం లేకపోవడంతో కొత్త అలవాట్లు చేసుకొంటున్నారు. ఇలా ఒకరిని చూసి ఒకరు ఆ దారి పట్టడం కొందరు అధికారులతో చేతులు కలపడంతో అవినీతి కిందిస్థాయి నుంచే మహావృక్షంగా వేళ్లూనుకుపోతున్నది.నాకు తెలిసిన వ్యవసాయ కుటుంబం ఉంది. ఉన్న నాలుగుఎకరాలు సాగుచేసుకొని ఉన్నంతలోసుఖంగా ఉండేవారు.తమ వ్యవసాయం చేసుకోవడమేకాదు ఖాళీగా ఉన్నప్పుడు ఎడ్లు,నాగలితో కూలికిపోయేవారు. ఒక రాజకీయపార్టీ వారు తమ వారు ఎవరూ లేకపోవడంతో విధిలేనిపరిస్థితిలో ఆ యువరైతును విద్యాకమిటీ అధ్యక్షుడిగా చేశారు. రెండు పూలదండలు వేసి, పాఠశాలలో ఉన్నత ఆసనంపై కూర్చోబెట్టారు. పెద్దలు శుభాకాంక్షలు తెలపడం, టీచర్లు తమ ముందు కూర్చోవడం, పిల్లలు నమస్కారాలతో ముంచెత్తడంతో తానేదో ఉన్నత శిఖరాలకు చేరుకున్నట్టు ఆ యువ రైతు ఊహాలోకానికి వెళ్లిపోయాడు.ఇంట్లో వారు కూడా తమవాడు బాగా పెరిగిపోయాడని భావించడంతో వ్యవసాయానికి దూరమైపోయాడు. వచ్చే ఆదాయం లేకుండాపోయింది. రోజూ పొద్దునే తయారుకావడం, మండల కేంద్రానికి వెళ్లడం, ఎమ్మార్వో కార్యాలయం వద్దనో,పోలీసు స్టేషన్ వద్దనో చిన్నచిన్న పైరవీలతో కాలం గడుపుతున్నాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కుటుంబాలు ఈ రాజకీయ మాయలో పడి పతనమవుతున్నాయి.మూణ్ణాళ్ల ముచ్చట పదవులకాలపరిమితి ముగిసిన తర్వాత కొందరికి పూటగడవని పరిస్థితులు ఏర్పడినా పట్టణాలకు వలసపోయి వాచ్‌మెన్‌గానో,సర్వర్‌గానో, స్వీపర్లుగానో పనిచేయడానికి సిద్ధపడుతున్నారే తప్ప స్వస్థలంలో వ్యవసాయం కానీ, చేతివృత్తులు కానీ, ఇతర కూలి పనిచేయడానికి ఇష్టపడడం లేదు.కింది స్థాయిలో జరుగుతున్న ఈ రాజకీయ అవినీతిని నివారించేందుకు ఏరకమైన అడ్డులేదు,అరికట్టే యంత్రాంగం లేదు. పార్టీలకు అతీతంగా సీనియర్ నేతలు అందరూ ఆలోచించాలి. రాజకీయ గారడీ నుంచి ఆ కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ రాజకీయ అవసరాల కోసం కష్టపడి పని చేసుకుంటున్న ముఖ్యంగా యువతను ఒట్టి భద్రయ్యలుగా మార్చి సమాజం మీదకు వదిలిపెట్టడాన్ని చరిత్ర క్షమించదు. ●

# మన మనుగడకే 'మానవ హక్కులు'

మిద్దె సురేష్

మానవుని మనుగడకై హక్కులు తప్పనిసరి అవసరం. వ్యక్తి పుట్టుకతోనే స్వేచ్ఛ జీవి ఇతరుల హక్కులకు ఇబ్బంది కలుగ చేయకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిం చవచ్చు. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్-యూడిహెచ్ ఆర్)ను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబరు 10న ప్రకటించింది. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా జరుపుకొంటున్నాం. ఐదేళ్లకొకసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించిన వారికి ఇచ్చే పురస్కారం, అలాగే అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్న వారిని ఈ రోజున సత్కరిస్తారు. ప్రపంచంలో అన్నిప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో,సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు అందరూకలిసి రెండు సంవత్సరాలు కృషి చేసి ఈ మానవ హక్కులు రూపొందించారు.అమెరికాకు చెందిన ఎలీనర్ రూజ్వెల్ట్ అధ్యక్షతన 18మంది సభ్యులతోకూడిన కమిటీ ముసాయిదా బిల్లును ఆమోదించింది. యావత్ దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్‌రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించింది. దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను మొదటిసారిగా ప్రకటించారు. జాతి, వర్ణ, లింగ,కుల, మత, రాజకీయ ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండేహక్కు. చిత్రహింసలు, క్రూరత్వం, వెట్టి చాకిరీ, బానిసత్వం, గృహ హింస, మానవ అక్రమ రవాణా నుండి రక్షణ పొందే హక్కు, పూర్తి ఆధారాలు లేకుండా ఏ మానవున్ని నిర్బంధించకుండా ఉండే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో లేదా విదేశాల్లో పర్యటించే హక్కు,మానవ హక్కులు జాతి, లింగ,జాతీయత, భాష,మతం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వాభావి కమైన హక్కులు. మానవ హక్కులలో జీవించే హక్కు ముఖ్య మైనది. స్వేచ్ఛ, బానిసత్వం, హింస,అభిప్రాయం, వ్యక్తీకరణ స్వేచ్ఛ,




పని, విద్యహక్కు మొదలయినవి. ప్రతిఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఈ హక్కులను పొందవచ్చు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం మానవ హక్కులు వ్యక్తులు లేదా సమూ హాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రోత్సహించడానికి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక 1976లో అమల్లోకి వచ్చింది. ఒడంబడికను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ప్రయత్నిస్తున్న మానవహక్కులు న్యాయమైన, అనుకూలమైన పరిస్థితుల్లో పనిచేసే హక్కు, సామాజిక రక్షణ హక్కు, తగిన జీవన ప్రమాణాలు,శారీరక, మానసిక శ్రేయస్సు అత్యధిక సాధిం చదగిన ప్రమాణాలకు విద్యాహక్కు, సాంస్కృతిక స్వేచ్ఛ,శాస్త్రీయ పురోగతి, ప్రయోజనాలను పొందడం పౌర రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక మొదటి ఐచ్ఛిక ప్రోటోకాల్ 1976లోఅమల్లోకి వచ్చింది. రెండవ ఐచ్ఛిక ప్రోటోకాల్ 1989లో ఆమో దించబడింది. ఒడంబడిక ఉద్యమ స్వేచ్ఛవంటి హక్కులతో వ్యవ హరిస్తుంది. భారత రాజ్యాంగం మూడవ భాగంలోని ప్రాథమిక హక్కులను ఆర్టికల్ 12నుంచి35 వరకు పొందుపర్చడంజరిగింది. మానవ హక్కుల పరిరక్షణ కోసం 1993 చట్టం తీసుకువచ్చారు.1993 అక్టోబరు 12నాడు మానవ హక్కుల కమిషన్ ఏర్పడింది. మన దేశంలో మొదటగా మానవ జాతీయ హక్కుల కమిషన్ ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ మానవ హక్కులఉల్లంఘన జరిగినప్పుడు ఫిర్యాదు మేరకు విచారణచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రాథమిక హక్కుల ఉల్లం ఘనను మానవ హక్కుల ఉల్లంఘన అంటారు. మానవ హక్కుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు పనిచేస్తున్నాయి.మానవహక్కుల ఉల్లంఘన మనం నిత్యం మీడియాలో చూస్తుంటాం.ప్రపంచంలో మొదటిసారిగా బ్రిటన్ రాజరికవ్యవస్థకు వ్యతిరేకంగా న్యాయబద్ధపాలన ఉండాలని 1215లో ప్రపంచవ్యాప్తంగా మాగ్నాకార్టా ప్రకటించింది. మానవ హక్కుల పరిరక్షణకై జాతీయ,రాష్ట్రాల మానవ హక్కుల కమిషన్‌లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్ప వచ్చు. రష్యా-ఉక్రెయిన్, సిరియా,ఇజ్రాయిల్, పాలస్తీనా, మయన్మార్, ఇరాన్ వంటి దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రంగా జరుగుతుంది. మానవ హక్కుల పరిరక్షణకోసం ఐక్య రాజ్య సమితి, ప్రభుత్వ సంస్థలతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా నిరంతరం పనిచేస్తున్నాయి. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడే మానవ హక్కులు విజయవంతం అవుతాయి. ●

# జంతువుల పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంవతువుల హక్కుల దినంగా చేయడం ద్వారా మనుషులు, జంతువుల ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు.జంతుసంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26నుంచి ఈ చట్టం అమలులోఉంది. భూమి మీద మనుషులతో పాటు ఎన్నోరకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నంఅవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతుజాతులు కనుమరగైపోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతుసంపదను పరిరక్షించడం వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియచేస్తుంది. భారతదేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీప్రాంతాలు రానురాను కనుమరగైపో



తున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులను నరుకుతూ మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతుజాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు, వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది.దీంతో గూడుచెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతుసంపదను పరిరక్షించడానికి భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఓ),ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం,ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగారశిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షను 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షణకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటూ లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు.జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధిచేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతిఒక్కరిబాధ్యత.జంతువులపట్ల మానవీయంగా ప్రవర్తించడం,ఈస్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం. ●

# ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను రష్యాకు అప్పగించిన అమెరికా

## డీల్‌లో భాగంగా అమెరికా జైలు నుంచి విడుదల

## తిరుగుబాటు సంస్థలకు భారీ ఆయుధాలను విక్రయిస్తాడని బౌట్‌పై ఆరోపణలు

**మాస్కో, డిసెంబరు9:** రష్యాకు చెందిన ప్రముఖ ఆయుధ వ్యాపారి విక్టర్‌బౌట్‌ను అమెరికా విడుదల చేసింది. 2008లో బౌట్‌ను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన అమెరికా గురువారం అతణ్ని రష్యాకు అప్పగించింది. ఇందుకోసం రష్యా..అమెరికాకు మధ్య ఓ ఒప్పందం జరిగింది. ఆ డీల్ ప్రకారం బౌట్‌ను విడుదల చేయాలంటే..అమెరికాకు చెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారిణి బ్రిట్నీ గ్రినెర్‌ను రష్యా జైలు నుంచి విడుదల చేయాలి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మాస్కో



విమానాశ్రయంలో గ్రినెర్ వద్ద గంజాయి తైలం ఉన్నట్లు గుర్తించిన రష్యా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. డీల్‌లో భాగంగా వాషింగ్టన్ నుంచి ఓ ప్రైవేట్ విమానంలో బౌట్‌ను అబుదాబి తీసుకొచ్చారు. ఓ ప్రైవేట్ జెట్‌లో గ్రినెర్‌ను మాస్కో నుంచి తీసుకొచ్చారు. ఇద్దరు ఖైదీలను ఇరు దేశాల అధికారులు విమానాశ్రయంలోనే పరస్పరం మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగులను రష్యా మీడియా సంస్థలు విడుదల చేశాయి. ఈ రెండు దేశాల మధ్య డీల్ కుదర్చడంలో సౌదీ యువరాజు మహమ్మద్‌బిన్ సల్మాన్, యుఎఇ అధ్యక్షుడు మహమ్మద్‌బిన్ జయేద్ అల్ నహ్యాక్ మధ్యవర్తులుగా వ్యవహరించారు. అయితే, మధ్యవర్తిత్వాన్ని అమెరికా అంగీకరించలేదు. తమ అధికారులే నేరుగా రష్యాతో సంప్రదించినట్లు వైట్‌హౌజ్ పేర్కొంది. విక్టర్ బౌట్(55) గతంలో సోవియట్ సైన్యంలో అనువాదకుడిగా పని చేశాడు. 1967లో తజఃస్థాన్‌లో పుట్టిన బౌట్..సోవియట్ మిలటరీ ఇనిస్టిట్యూట్‌లో విదేశీ భాషల్ని నేర్చుకున్నాడు. సోవియట్ పతనం తర్వాత అంతర్జాతీయ రవాణా వ్యాపారిగా మారాడు. ఆ తర్వాత ఆయుధ వ్యాపారిగా మారాడు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆయుధాలను విక్రయించాడు. ఆయుధాల వ్యాపారం కోసం పలు తిరుగుబాటు సంస్థలతో పరిచయాలు పెంచుకున్నాడు. దాంతో, అతడి ఆయుధాల వ్యాపారం అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, ఇరాక్, సూడాన్, అంగోలా, కాంగో, లైబీరియా, ఫిలిప్పీన్స్, రువాండా, సియార్రా లియోన్‌కు విస్తరించింది. సోవియట్ యూనియన్ ఇంటెలిజెన్స్ సంస్థ జిఆర్‌యు సహకారంతో ఇతడు ఆయుధ వ్యాపారాలు నిర్వహించినట్లు ఆరోపణలున్నాయి. బౌట్‌కు సొంతంగా పెద్ద సంఖ్యలో విమానాలున్నాయి. తొలి మూడు విమానాలను జిఆర్‌యు సమకూర్చింది. ఆ విమానాల ద్వారానే తిరుగుబాటు సంస్థల యుద్ధ క్షేత్రాలకు ఆయుధాలను సరఫరా చేస్తాడు. అయితే, ఇతడు కొన్ని మంచి పనులు కూడా చేస్తాడని చెబుతారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాన్ని సోమాలియాకు తరలించడానికి, ఐరాస ఆహార సహాయాన్ని కాంగోకు చేర్చడానికి కూడా బౌట్ తన విమానాలను వినియోగించాడు. మరోవైపు అల్‌ఖైదా, తాలిబన్లతో ఇతడికి సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. 2008లో బౌట్‌ను పట్టుకునేందుకు అమెరికా భారీ వ్యూహమే రచించింది. అమెరికా అధికారులు తాము కొలంబియాకు చెందిన ఎఫ్ఎఆర్‌సి రెబల్స్‌గా బౌట్‌తో పరిచయం చేసుకున్నారు.

కొలంబియాలో అమెరికా హెలికాప్టర్లను కూల్చివేసే ఆయుధాలు కావాలంటూ బేరమాడారు. 2008 మార్చిలో అమెరికాకు చెందిన డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ థాయ్‌లాండ్‌లో బౌట్‌ను పట్టుకుంది. 2010లో అమెరికాకు తరలించింది. 2012లో అమెరికా కోర్టు బౌట్‌కు 25 ఏళ్ల జైలుశిక్ష విధించింది.

ఎఫ్ఎఆర్‌సి రెబల్స్‌కు వందల సంఖ్యలో సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్స్, 20 వేల ఎకె 47లను అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకున్నందుకు బౌట్‌కు ఆ శిక్ష విధించినట్లు కోర్టు తన తీర్పులో పేర్కొంది.

# ఉమ్మడి పౌరస్మృతిపై దద్దరిల్లిన రాజ్యసభ

## ప్రైవేటుబిల్లుగా ఎగువసభలో ప్రవేశపెట్టిన బిజెపి ఎంపి



## ఎంతమాత్రం అనుమతించవద్దంటూ విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఉమ్మడి పౌరస్మృతిపై ప్రైవేటు బిల్లును ఒక బిజెపి సభ్యుడు పార్లమెంటులోప్రవేశపెట్టడంపై విపక్షాలు తీవ్రనిరసన వ్యక్తంచేసాయి. దేశవ్యాప్తంగా ఒకే పౌరస్మృతి ఉండాలని ఈ ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. అయితే రాజ్యసభలో ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. బిజెపి సభ్యుడు కిరోడిలాల్‌మీనా వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని, సభా ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్‌ను ఈ బిల్లు ఆమోదించవద్దని అనుమతించవద్దని ఈ బిల్లు అమలుకు వస్తే దేశ లౌకిక తత్వం దెబ్బతింటుందని వాదించారు. ఈబిల్లుద్వారా జాతీయ తనిఖీ మరియు విచారణ కమిటీ ఏర్పాటుచేసి ఉమ్మడి పౌరస్మృతి రూపకల్పనకు ముసాయిదా తయారీకి నిర్దేశించింది. తద్వారా ఈ యుసిసిని దేశవ్యాప్తంగా అమలుచేసే లక్ష్యంతో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉందని వాదోపవాదనలు మిన్నంటాయి. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ ఈ బిల్లుప్రవేశపెట్టడాన్ని సమర్ధించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక సూత్రాలప్రకారం ఈ బిల్లును ఏసభ్యుడైనాసరే లేవనెత్తవచ్చని ఆయన అన్నారు. సభలో ఈ బిల్లుపై చర్చను స్వాగతించాలనికోరారు. ప్రకాష్‌జవ్‌డేకర్ ఈ బిల్లుపై వివరాలిస్తారని, తర్వాత చర్చలుజరగాలని కోరారు. బిల్లుప్రవేశపెట్టే సమయంలోనే విమర్శలు మంచిది కాదని ఈబిల్లును సభలోప్రవేశపెట్టడాన్ని సమర్థిస్తున్నట్లు గోయల్ తెలిపారు. ప్రైవేటుసభ్యుల బిల్లు ప్రభుత్వ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు నిర్వహించిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 63, వ్యతిరేకంగా 23 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో లేరు. ఓటింగ్‌సమయంలో వారు సభలో లేకపోవడం సందేహాలను లేవనెత్తింది. బిల్లును వ్యతిరేకిస్తూ ఎండిఎంకెకు చెందిన వైకో అధికారపక్షంపై విమర్శలతో ధ్వజమెత్తారు. దేశభక్తి అనేది మీ గుత్తాధిపత్యం కానేకాదని అన్నారు. మీకు మెజార్టీ ఉండవచ్చు. ఆర్ఎస్ఎస్ అజెండాను మీరు అమలుచేస్తున్నారని, వారు ఇప్పటికే కాశ్మీర్‌ను ఫినిష్‌చేసారని, ఇపుడు దేశంలో అస్థిరతకు విపత్తులకు విచ్ఛిన్నానికి పనిచేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలను ఘోరంగా అవమానించారని, ఈబిల్లును సభలో ఆమోదించకూడదని వైకో పేర్కొన్నారు. ఐయుఎంఎల్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ ఈబిల్లును ఎంతమాత్రం దేశంలో అమలుచేయడానికి వీలులేదని, ఇది ఎంతమాత్రం నేరప్రవృత్తికి సంబంధించిన స్మృతి కాదని ప్రతిచోటా అసహనం పెరిగిపోయిందని, దేశానికి మంచి జరగదని, ఈ బిల్లును వెనక్కితీసుకోవాలనికోరారు. సిపిఐనుంచి ఎలమారమ్ కరీమ్ మాట్లాడుతూ భారత్ ఒక లౌకికవాద రాజ్యమని అనేక ఇతర ప్రాథమిక సూత్రాలుకూడా ఉన్నాయని, కార్మికులకు వేతనాల స్థిరీకిరణ ముఖ్యమని, ఈ ప్రభుత్వం ఎందుకు అమలుచేయడంలేదని, హఠాత్తుగా ఈ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టాలని, దేశాన్ని ఈ బిల్లు మంటల్లో దహింపచేస్తుందని కరీమ్ ఆరోపించారు. సిపిఎం సభ్యుడు బికాస్‌రంజన్ భట్టాచార్య మాట్లాడుతూ బిజెపి సభ్యుడు దేశ సమైక్యతకోరుతున్నారా లేక విచ్ఛినాన్ని కోరుతున్నారా అని ప్రశ్నించారు. ఈ బిల్లువల్ల వైవిధ్యం మొత్తం దెబ్బతింటుదన్నారు. దేశం సంక్షోభం ఎదుర్కొంటున్నదని సమైక్యతను పునరుద్ధరించాలని, ప్రజల్లో విభజన తీసుకురావడం దేశాన్ని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురాలేదని ఆయన అన్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన సిపిఎం సభ్యుడు మాట్లాడుతూ ఈబిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. కేరళ సిపిఎం సభ్యుడు వి శివదాసన్ మాట్లాడుతూ ఈబిల్లు మౌలిక స్వరూపం దేశ సమగ్రతనే దెబ్బతీస్తుందని భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాళ్లు, ఇటుకలపై భారత్ నిర్మాణంజరగలేదని, స్వాతంత్ర్యసమరయోధుల స్ఫూర్తితో నిర్మాణంజరిగిందన్నారు. సిపిఎంనుంచి జాన్‌బ్రిట్టస్ మాట్లాడుతూ 21వ లాకమిషన్ యుసిసి ఎప్పటికీ ఆమోదనీయం కాదని, ఆచరణీయం కూడా కాదని స్పష్టంచేసిందని, న్యాయశాఖమంత్రి ముందు ఆ నివేదిక గుర్తుచేసుకోవాలని హితవుచెప్పారు. సమాజ్‌వాదిపార్టీకి చెందిన రామ్‌గోపాల్‌యాదవ్‌మాట్లాడుతూ రాజ్యాంగ మౌలికసూత్రాలకు విరుద్ధంగా ఈ బిల్లు ఉందని, ముస్లింలు తొలుత సవతిసోదరిలను వివాహంచేసుకుంటారని, హిందువుల్లో అది సాధ్యం అవుతుందా ఈ బిల్లును అన్ని వర్గాలకు ఎలా అమలుచేయగరని ప్రశ్నించారు. ప్రజల్లో అపోహలను పెంచుతుందని యాదవ్ అన్నారు. డిఎంకెనుంచి తిరుచ్చి శివ మాట్లాడుతూ ఈ బిల్లును గతంలో అనేకసార్లు ప్రవేశపెట్టారని, సభ్యుల విజ్ఞప్తిమేరకు చేయలేదని గుర్తుచేసారు. ఈ ప్రైవేటుసభ్యుల బిల్లును ఆమోదిస్తే దేశానికి అతిపెద్దప్రమాదం జరుగుతుందని అన్నారు. చర్చకు అనుమతిస్తే మెజార్టీ ఉంది కదా అని ఆమోదించుకుంటారని, మైనార్టీల భావాలను పట్టించుకోరా అని చెప్పారు. విభజనసమయంలోనే జిన్నా ముస్లింలను పాకిస్థాన్‌కు వచ్చేయాలని కోరారని, అయితే వారు మనదేశంలోనే ఉండిపోయారని, ఆర్థికవ్యవస్థకు ఎంతోచేసారని, దేశంకోసం పోరాటంచేసారని వాటిని విస్మరించలేమన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఎల్ హనుమంతయ్య మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాదం, అతివాద హిందూసిద్ధాంతాలు రెండూ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు. ఇలాంటి అతివాద భావజాలాలను భారత్‌లాంటిప్రజాస్వామ్యదేశాల్లో అనుమతించకూడదన్నారు. టిఎంసినుంచి జవహర్ సర్కార్‌మాట్లాడుతూ ఈ బిల్లు అప్రజాస్వామికమని అనైతికమని ప్రభుత్వం మద్దతుకోసమే ఈ బిల్లు పరోక్షంగాప్రైవేటు బిల్లుగా ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి జెబిమాతర్ హాషిమ్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, ప్రజోపయోగంకోసం బిల్లు ఉండాలని కేవలం ఒక పార్టీకోసం కాదని ఈ బిల్లు అమోదిస్తే దేశంలో శాంతి సామరస్యవాతావరణం దెబ్బతింటుందన్నారు. ఆర్జెడి మనోజ్‌ఝా మాట్లాడుతూ గడచిన ఆరు సందర్భాల్లో వచ్చినా ఈ బిల్లు అనుమతించలేదన్నారు. కుటుంబాలు, గ్రామాలు కూడా విచ్ఛిన్నం అవుతాయన్నారు. ఇది దేశశ్రేయస్సుకోసం నిర్దేశించిన బిల్లుకాదన్నారు. ఎన్‌సిపి ఫౌజియా ఖాన్‌మాట్లాడుతూ కేవలం హిందూముస్లింలమధ్య వివాదాలకోసమే ఈ బిల్లును తెస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన ఇమ్రాన్‌ప్రతాప్‌గర్హి మాట్లాడుతూ రెండు మతాల విభజనకు నిర్దేశించిన బిల్లుగా ఉందని, దేశవిభజనసమయంలో లేని బిల్లు ఇపుడు ప్రవేశపెట్టి అమలుచేయాలనుకోవడం పొరపాటు అని తేల్చిచెప్పారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 243

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,439

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 243 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,439 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,558 మంది కోలుకోగా 4228 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,653కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,107కి చేరగా,79, 87,447 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,959కి చేరింది.అందులో 67,53,953 మంది కోలుకున్నారు.71,520మంది మర ణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,493కి చేరింది.



# 76వ వసంతంలోకి సోనియా

## ప్రధాని మోడీ, ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలియన్స్ (యుపిఎ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ శుక్రవారం 76వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు ప్రముఖులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు మంచి ఆరోగ్యంతో కూడిన సుదీర్ఘ జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో పాటు పలువురు నేతలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.‘ పుట్టిన రోజు సందర్భంగా యుపిఎ చైర్‌పర్సన్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి శుభా కాంక్షలు. ఆమెకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా’ అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షిద్ ట్వీట్ చేశారు. యూత్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ బివి కూడా ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. భారత్ జోడో యాత్ర రాజస్థాన్‌లో కొనసాగుతున్న క్రమంలో గురువారం జైపూర్‌కు చేరుకున్నారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. రెండు రోజుల పాటు రాజస్థాన్‌లో పర్యటిం చనున్నారు. గురువారం జైపూర్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో సవాయ్ మాధాపుర్‌కు చేరుకున్నారు. షేర్ బాఘ్ హోటల్‌లో శుక్రవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# తరన్, తరన్ బాంబుపేలుడు కేసులో ప్రధాన సూత్రధారి బిక్రమ్ జిత్‌సింగ్ అరెస్టు : ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పంజాబ్‌లో తరన్ తరన్ బాంబు పేలుడు కేసులో సంబంధం ఉన్న ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గురువారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. నేరస్తుల అప్పగింత ఒప్పందం మేరకు ఆస్ట్రేలియాలోని వియన్నా నుంచి బిక్రమ్‌జిత్‌సింగ్‌ను భారత్‌కు అప్పగించిన నేపథ్యంలో అతడిని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఆస్ట్రేలియాలోని లింజ్‌కు చెందిన సంబంధిత అధికారయంత్రాంగం ఇంటర్‌పోల్‌తో సమన్వయం చేసుకుని సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను అప్పగించడంతో, అతడిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించారు. కాగా, ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని పంజాబ్‌లో ఉగ్రదాడులు నిర్వహించాడని ఎన్ఐఎ పేర్కొన్నది. అతడిపై 2019లో ఉగ్రదాడులకు సంబంధించి కేసు నమోదు అయిన తర్వాత దేశం విడిచి పారిపోయాడు. కాగా, అతడిని కస్టడీలోకి తీసుకునేందుకుగాను ఎన్ఐఎ దర్యాప్తు బృందాన్ని ఆస్ట్రేలియాకు పంపింది. బిక్రమ్‌జిత్‌సింగ్‌కు మొహాలి ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయగా ఆ తర్వాత ఇండియన్ రెడ్‌నోటీసు జారీ అయింది. అప్పటి నుంచి పరారీలో ఉన్న సదరు ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్‌ను గత యేడాది మార్చి 22న లింజ్‌లో అదుపులోకి తీసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత అతడి అప్పగింతకు సంబంధిత కోర్టు అనుమతించింది. ఎన్ఐఎ పేర్కొన్న వివరాల ప్రకారం.. ఉగ్రవాది బిక్రమ్‌జిత్‌సింగ్ అతడి ముఠా సభ్యులు, ఇతరులను ఉగ్ర వాద చర్యలకు ప్రేరేపించడమే కాకుండా వారికి మెరుగైన పేలుడు పదార్థాలను తయారుచేయడం, వాటిని ఉపయోగించడంలో శిక్షణ కూడా ఇచ్చాడు. వివిధ ఊరేగింపులు, నిరసన ఆందోళనల సందర్భంగా అతడు బాంబు దాడులకు పాల్పడడమే కాకుండా, ప్రజల్లో భయోత్పాతాన్ని కల్పించేందుకు ప్రభుత్వ సంస్థలపై కూడా దాడులకు ఇతరులను కూడా ప్రేరేపించేవాడు. దేదా మురద్‌పుర టార్గెట్‌కు కు ట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఇతడేనని ఎన్ఐఎ పేర్కొన్నది.



# కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జంతర్‌మంతర్‌వద్ద ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అఃలభారత కిసాన్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో వందలాదిమంది రైతులు నగరంలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల ఆందోళనలో చనిపోయిన కుటుంబాల రైతు పిల్లలకు పరిహారం చెల్లించాలంటూ వారు డిమాండ్‌చేసారు. వేలాదిగా పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతులు దేశరాజధానికి చేరుకుని జంతర్‌మంతర్‌వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. రైతు చట్టాలు రద్దుచేయాలని కోరిన నిరవధిక ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాల పిల్లలకు పరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి అను బంధంగా ఉన్న కిసాన్‌కాంగ్రెస్ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడింది. రైతులకు సహాయనిరాకరణ చేస్తోందని రైతు ఉద్య మంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఏడాదిపాటు ఢిల్లీసరిహద్దుల్లో జరిగిన ఆందోళనను నిర్లక్ష్యంచేసిందని దుయ్యబట్టారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సూర్జేవాలా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను పెండింగ్‌లో ఉంచిందని రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. రైతు వ్యతిరేకప్రభుత్వం కావడంవల్లనే కనీసమద్దతుధరను చట్టబద్ధం చేయ లేకపోతోందని ఆయన విమర్శించారు. జంతర్ మంతర్‌కే ఈ ఆందోళనపరిమితం కాదని దేశవ్యాప్తం చేస్తామని ఆయన హెచ్చరించారు. పార్టీనేత అల్కాలాంబా మాట్లాడుతూ రైతులకిచ్చిన ఎంఎస్‌పి చట్టబద్ధత హామీనివిస్మరించిందని పేర్కొన్నారు. ఎఐకెసి జాయింట్ కోఆర్డినేటర్ హర్‌గోవింద్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతమాత్రం సహకరించకపోగా రైతు సమస్యలను అసలు పట్టించుకోవడంలేదన్నారు. కేంద్రం వెంటనే రైతు కుటుంబాలకు పరిహారం విడుదలచేయాలని డిమాండ్ చేసారు. పంజాబ్‌నుంచి వచ్చిన దిలీప్‌సింగ్ మాట్లా డుతూ రైతులు తమకు న్యాయబద్ధంగా చెందాల్సిన హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తారని హెచ్చరించారు.

# హిమాచల్ సిఎం ఎంపిక హైకమాండ్‌కు సవాలే

## పరిశీలకుల ముందు అభ్యర్థుల బలప్రదర్శన

**సిమ్లా, డిసెంబరు 9:** హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారం చేపట్టేందుకు అవసరమైన మెజార్టీస్థానాలు సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించడమే సవాలుగా మారింది. రేసులోనలుగురు అభ్యర్థులు కనిపిస్తున్నారు. 30 ఏళ్లపాటు హిమాచల్‌ను ఏకచ్ఛత్రాధిపత్యంతోపాలించిన వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్‌తోపాటు ఆమెకుమారుడు విక్రమాదిత్యసింగ్‌లతోపాటు సుఖ్వీందర్‌సింగ్‌సుకు, ముఖేష్ అగ్నిహోత్రిలు కూడా రేసులో



ఉన్నారు. ఇక హర్షవర్ధన్‌చౌహాన్‌వంటి వారుకూడా రేసులో నలుచున్నారు. ఇపుడు మూడు వర్గాలకుమ్ములాటగా అంతర్గతంగా హిమాచల్‌కాంగ్రెస్‌లో నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రచీఫ్‌ప్రతిభాదేవిసింగ్‌కు మద్దతుగా పరిశీలకులు బసచేసిన హోటల్‌ముందు బలప్రదర్శన నిర్వహించారు. వారంతాకూడా ప్రతిభాదేవికే మద్దతుపలుకుతూఏ నినాదాలుచేసారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో చర్చలుజరిపిన తర్వాత ముఖ్యమంత్రిని నిర్ణయించనున్నట్లు సీనియర్‌నేత రాజీవ్‌శుక్లా మీడియాకు తెలిపారు. సిమ్లాలోని ఓబరాయ్ ససిల్‌లో బసచేసిన పరిశీలకులకు తమ బలప్రదర్శనతో ప్రతిభాదేవినే నియమించాలంటూ పట్టుబట్టారు. ఛత్తీస్‌ఘర్‌సిఎం భూపేష్ భాగెల్ ఇతర సీనియర్లు పరిశీలకులుగా వచ్చారు. భాగెల్‌కారును చుట్టుముట్టి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. మరోపక్క సుఖ్వీందర్‌మద్దతుదారులు కూడా హోటల్ బయట గుమికూడారు. సుఖ్వీదర్‌సుఖు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలోకూడా ముఖ్యమంత్రి అభ్యర్థిగా పరిశీలనకు వచ్చారు. తనభరద్త వీరభద్రసింగ్‌ప్రతిష్టతో గెలిచిన ఎన్నికలని మరిచిపోవద్దంటూ మరోపక్కప్రతిభాదేవి హెచ్చరిస్తున్నారు. సోనియాజీ అవకాశం ఇస్తే తాను రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించగలనని ఆమెచెప్పారు. సీఎంగా పగ్గాలుచేపట్టాలని వారు ఆదేశించాలని, తనబాధ్యతలను ఎంతో హుందాగాను, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ నిరంతర కృషిచేస్తానిచెప్పారు. వీరభద్రసింగ్‌కుటుంబాన్ని పక్కనపెడతారని భావించలేమని, ఆయనప్రతిష్టతోనే రాష్ట్రంలో 40 స్థానాలు గెలుచుకోగలిగామని ఆమె ఉద్వేగంగా చెప్పారు. వీరిలో సుఖు న్యాయవిద్యలో పట్టభద్రుడయ్యారు. ఎన్ఎస్‌యుఐనుంచి అంచలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్‌లో ముఠాతత్వంలేదని, వీరభద్రసింగ్ మృతితోనే అది తెరమరుగయిందని ఇటీవలే ఒక ఇంటర్వ్యూలోకూడా స్పష్టంచేసారు. పరోక్షంగా సుఖు ప్రతిభాదేవిని ప్రస్తావించినట్లయింది. రాయల్‌కుటుంబనుంచి వచ్చిన వీరభద్రసింగ్ వైఖరితో ఎప్పుడూ సుఖు విభేదిస్తూనే వచ్చారు. హిమాచల్‌ప్రదేశ్‌యూనివర్సిటీ విద్యార్థిగా ఎన్ఎస్‌యుఐను నడిపించారు. రాష్ట్ర యువజనకాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. అయితే మూడుపర్యాయాలు ఎంపిగా పనిచేసిన ప్రతిభాదేవిసింగ్‌కంటే ఆయన వెనుక వరుసలోనే ఉన్నట్లు అంచనా. రాంపూర్‌బుషర్ రాయల్‌కుటుంబానికి చెందినప్రతినిధిగా ప్రతిభాదేవీసింగ్‌కు భారీ మద్దతు ఉన్న మాట కూడా నిజమే. ఆమెభర్త వీరభద్రసింగ్ ఆరుసార్లు సిఎంగాపనిచేసారు. మరో అభ్యర్థి ముఖేష్ అగ్నిహోత్రి కూడా విపక్షనేతగా ఉన్నారు. ఐదోసారి ఎన్నికయిన ముఖేస్‌కూడా సీఎంరేసులో పోటీ ఇస్తున్నారు.

# 65.24కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.55 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,డిసెంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింత పెరుగుతోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 65.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.55 లక్షలమంది చనిపోయారు. మరో 37,439 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.75 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సల్లోనే మగ్గుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.66 లక్షలమంది చనిపోయారు. మరో 7776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది,. రికవరీలు 23.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.98 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.68 లక్షలమందిచనిపోయారు. మరో 8929 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.82 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.11కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9547 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.13కోట్లకుపైగా నమోదుకాగామరో 83.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమంది చనిపోయారు. మరో 10,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 8.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.32 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,596 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదయ్యాయి.




## స్వలింగ, కులాంతర వివాహాలకు

# అమెరికా చట్టబద్ధత

## సెనెట్, ప్రతినిధుల సభల్లో ఆమోదం

**వాషింగ్టన్,డిసెంబరు 9:** స్వలింగ వివాహాలతోపాటు కులాంతర వివాహాలకు సైతం రక్షణ కల్పించే బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. సెనేట్‌లో గతనెల ఈ బిల్లు ఆమోదం పొందితే గురువారం ప్రతినిధులసభలోప్రవేశపెట్టారు. స్వలింగ వివాహాలకు సమాఖ్య రక్షణ కల్పించేబిల్లుకు అనుకూలంగా రిపబ్లికన్ చట్టసభ సభ్యులు కొందరు ఓటువేసారు. ఈ చట్టం ఆమోదించినపుడు సభలో సభ్యులు హర్షం ప్రకటించారు. ఈ బిల్లు 1996 వివాహ పరిరక్షణ చట్టాన్ని రద్దుచేస్తోంది. ఈ బిల్లును చట్టంగా మారేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంకోసం పంపించినట్లు సభ ప్రతినిధి వెల్లడించారు. అంతకుముందు సెనేట్‌లో ఈ బిల్లును ఆమోదించారు. ప్రతినిధులసభలో ఈ బిల్లు 258:169ఓట్లతో మెజార్టీ ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు 39 మంది రిపబ్లికన్‌ప్రతినిధులు ఈ బిల్లుకు అనుకూలంగ ఆ ఓటేసారు. ఆ పార్టీకి చెందిన 169 మంది మాత్రం వ్యతిరేకించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారుతోంది. ఆయన ఆమోదం కోసం బిల్లును పంపించినట్లు ప్రతినిధులు ఆయన ఆమోదించి నట్లుగానే చట్టంగా మారుతుంది. ఈ బిల్లును గతనెలలోనే సెనేట్ ఆమోదించింది. స్వలింగ, వర్ణాంతర వివాహాలు సమాఖ్య చట్టంలో పొందుపరిచినట్లు బిల్లునిర్ధారిస్తుంది. గతనెలలో సెనేట్ ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించాక వివాహచట్టంకోసంఓ టింగ్ నిర్వహించారు. సెనేట్ డెమొక్రాట్లు, 12 మంది రిపబ్లికన్లు బిల్లుకు సానుకూలం ప్రకటించారు. స్పీకర్ నాన్సీ పెలోసీ మాట్లాడుతూ ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వాన్ని కాపాడేందుకు డెమొక్రాట్ల పోరాటంలో చరిత్రాత్మక ముందడుగు వేస్తున్న వివాహచట్టానికి మద్దతుగా నిలిచానన్నారు.

'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్'తో

## జై కిసాన్ నినాదం సంపూర్ణంగా సాకారం

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయ జీవనాధారంగా 70శాతం రైతులు జీవిస్తున్న రైతుల కష్టాల్ని తుడిచేందుకు అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ఎస్ ఆవిర్భవించిందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో జై కిసాన్ నినాదం సంపూర్ణ సాకారం కానుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల రైతన్నలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని, తెలంగాణ మోడల్ దేశ వ్యాప్తంగా కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ఆదేవిధంగా హరితహారం లాంటి కార్యక్రమాల వల్ల పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ మిగితా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ తరహాలో దేశ వ్యాప్తంగా నూతన పర్యావరణ పాలసీ తేవాల్సిన అవసరం ఉందని కెసిఆర్ ప్రకటించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, పునర్నిర్మాణం, ధ్యేయంగా 21 ఏళ్ల క్రితం కెసిఆర్ నేతృత్వంలో ఏర్పాటైన టిఆర్ఎస్ ఇప్పుడు బిఆర్ఎస్‌గా మారి జాతీయ రాజకీయాల్లో నూతన శకానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ద్వారా దేశ రాజకీయ యవనికపై నూతన అధ్యాయం, ఆవిష్కృతం కావడం ఖాయమని స్పష్టమన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు బిఆర్ఎస్‌యే ప్రత్యామ్నాయమని, బిఆర్ఎస్ వల్లే దేశంలో గుణాత్మక మార్పు సాధ్యమన్నారు.

## సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయంలో.. అలాగే జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయాల్లో కోఆర్డినేటర్స్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్స్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్య డైరక్టర్ నోటిఫికేషన్ నంబర్ 4136/ఎస్ఎస్/టీ1/2022ను జారీ చేశారు. అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్ దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌ను సూచించారు. దరాఖాస్తులను ఈ నెల 10 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనవరి మొదటి వారంలో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని.. అలాగే జనవరి మొదటి వారంలోనే ఆన్‌లైన్ పరీక్షను సైతం నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌ను పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్ పోస్టులకు గెజిటెడ్ హెడ్మాష్టర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హు లుగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇక జిల్లాల్లోని జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్‌తోపాటు అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా స్థాయిలో అయితే గెజిటెడ్ హెడ్మాష్టర్స్‌తోపాటు.. స్కూల్ అసిస్టెంట్స్ కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్కూల్ అసిస్టెంట్స్ ఐదేళ్ల అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అలాగే ఇప్పటికే పనిచేసిన వారు కూడా అర్హులే కాబట్టి వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాల్లో కొత్త జిల్లాల వారీగా పోస్టులున్నాయని.. అలా కొత్తజిల్లాల్లోనే పనిచేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టంచేశారు. దరఖాస్తు రుసుం రూ.600గా నిర్ణయించారు.

## తెలంగాణకు 58 మంది ఎపి ఎక్సైజ్ ఉద్యోగుల ఆప్షన్లు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణకు వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 58 మంది ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఆసక్తి చూపుతున్నారు. వీరంతా ఇప్పటికే తెలంగాణకు వచ్చేందుకు ఆప్షన్లు ఇచ్చారు. ఈ ఆప్షన్ల జాబితాను ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి పంపించింది. ఇందులో జాయింట్ కమిషనర్ నుండి అసిస్టెంట్ కమిషనర్, సూపరింటెండెంట్‌లు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు. కమిషనరేట్‌లో పనిచేస్తున్న వారిలోనూ దాదాపు 20 మంది తెలంగాణకు ఆప్షన్లు పెట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యోగాల్లో చేరేందుకు వీరంతా సిద్ధమ వుతున్నారు.

## 18న నేషనల్ మీన్స్-కం- మెరిట్ స్కాలర్‌షిప్

ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్(ఎన్ఎంఎంఎస్) పరీక్షను ఈ నెల 18న నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి దరఖాస్తు చేసుకున్న వారు శుక్రవారం నుంచి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ నెల 18న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులు. రాష్ట్రంలో మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 32,899 మంది దరఖాస్తు చేసుకున్నాట్టు కృష్ణారావు తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి సంవత్సరానికి రూ. 12వేల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు స్కాలర్‌షిప్ రూపంలో ఆర్థికసాయం అందుతుంది. గత ఏడాది ఈ పరీక్షకు రాష్ట్రంలో 21,132 మంది రాయగా.. వారిలో 2441 మంది అర్హత సాధించి స్కాలర్‌షిప్‌ను పొందుతున్నారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ సాయం రూ.8 వేలకు పెంపు?

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రైతులకు పంపిణీ చేస్తున్న వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని కేంద్రం ప్రభుత్వం పెంచనుంది. ప్రస్తుతం ఏడాదికి 6 వేల రూపాయలను ఇస్తుండగా, దాన్ని 8 వేల రూపాయలకు పెంచనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్ లో వెల్లడించనుంది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ఇప్పటి వరకూ కేంద్రం 12 విడతలుగా నిధులను రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. ఏడాదికి ఇచ్చే 6 వేల రూపాయలను 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తోంది.

# దేశంలోనే తెలంగాణది గొప్ప చరిత్ర

- విద్యారంగ పరిరక్షణకు మహోద్యమం
- ఎబివిపి జాతీయ ప్రధానకార్యదర్శి యాజ్ఞవల్క్య శుక్ల
- అట్టహాసంగా ప్రారంభమైన ఎబివిపి రాష్ట్ర మహాసభలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణకు గొప్ప చరిత్ర ఉన్నదని, రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు మహోద్యమాన్ని నిర్మించాలని ఎబివిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క్యశుక్ల అన్నారు. 41వ రాష్ట్ర మహాసభలు జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాల రామన్న గోపన్న ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎబివిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.శంకర్, ప్రవీణ్‌రెడ్డిలు, ఏబీవిపి పతాకాన్ని ఆవిష్కరించి సభ లను ప్రారంభించారు. ఈ మహాసభ లకు ముఖ్య అతిథిగా ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క్య శుక్ల, మను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పద్మభూషణ్ శ్రీయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీ య ప్రధాన కార్యదర్శి యజ్ఞవాల్క్య శుక్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. విదేశీ సిద్ధాం తంతో ప్రభావితమై తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామనే భ్రమతో ఎంతోమంది విద్యార్థుల, యువ కుల జీవితాలను నాశనం చేసిన నక్సలైట్లను ఈ గడ్డ నుండి తరిమివేసిన చరిత్ర తెలంగాణ యువతదని అన్నారు. జగిత్యాల ప్రాంతంలో జాతీయవాద సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించిన రామన్న, గోపన్న, జితేందర్ అన్న, మధుసూదన్‌గౌడ్ లాంటివారు పుట్టిన ఈ గడ్డ ఏబీవీపీ పవిత్ర తీర్థస్థలం లాంటిదని అన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను నిర్వహిం చుకోవడం గర్వకారణమన్నారు. స్వాతంత్ర్య అనంతరం జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన ఏకైక వ్యక్తి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సామ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమ న్నారు. 50 లక్షలకుపైగా సభ్యులతో అన్ని యూనివర్సిటీల్లో కార్యకలాపాలు నిర్వహి స్తున్న ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని అన్నారు. ఏబీవిపి ఉద్యమాల ఫలితంగా విద్యారంగంలో, సామాజిక రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించబడతాయని, నిరుద్యోగం ఉండదని భావిస్తే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియంతృత్వ పాలనతో రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఒక్క పోలీస్ ఉద్యోగాలు తప్ప ఏ ఉద్యోగ నియామకాన్ని కూడా చేపట్టలేదన్నారు. భారతీయ విలువలతో కూడిన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తే తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో విద్యారంగ సమస్యల పరిష్కారం, ఉద్యోగ నియామకాలు, జాతీయ విద్యా విధానం అమలు కోసం రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ కార్యచరణను రూపొందించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న పిఎఫ్ఐ లాంటి మతోన్మాద ఉగ్రవాద సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భారత్‌ను శక్తివంతంగా తీర్చిదిద్ది విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలబెట్టడంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీయం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని, అతి పురాతనమైన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1100 మంది విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డా.శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, స్వాగత సమితి అధ్యక్షులు వాసం శివప్రసాద్, కార్యదర్శి మ్యాన మహేష్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎబివిపి జాతీయ ప్రధానకార్యదర్శి యజ్ఞవాల్క్య శుక్ల తదితరులు

# కనుమరుగైన నేతలకు పునరావాస కేంద్రంగా బిఆర్ఎస్

బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశ రాజకీయాలంటూ కెసిఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు పట్టించుకోరని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్ అన్నారు. తెలంగాణలోనే ఏమీ చేయని వ్యక్తి ఒక జాతీయ రాజకీయాల్లో ఏంచేస్తాడంటూ ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్‌ను ఎప్పుడైతే బిఆర్ఎస్‌గా ప్రకటించారో అప్పుడే టిఆర్ఎస్ అస్తిత్వం చచ్చిపోయిందన్నారు. ఆ పార్టీ ఎక్కడ ఉన్నా దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగమేమి ఉండదని పేర్కొన్నారు. కేవలం తన కొడుకు కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి బిఆర్ఎస్ పార్టీ అంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీ, దేశంలోని ఔట్‌డేటెడ్ పార్టీలు, కనుమరుగైన రాజకీయ నేతలకుపునరావస కేంద్రంగా మారుతుందే తప్ప, ఆ పార్టీ చేసేదేమి లేదన్నారు. ఎంతసేపు ప్రధాని నరేంద్రమోడిని, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్న కెసిఆర్ అండ్ బ్యాచ్‌కు గుజరాత్ మోడల్ అంటే ఏమిటో ఇప్పటికైనా అర్థమై ఉంటుంది, ఇప్పటికీ అర్థం కాకుంటే టిఆర్ఎస్ నేతలు, కళ్లుండి చూడలేని కబోదులుగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు. గుజరాత్‌లో భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు కెసిఆర్ సహా ప్రత్యర్థులు డబ్బు సంచులను పంపినా, రికార్డ్ విక్టరితో అక్కడి ప్రజలు బిజెపిని గెలిపించి చెంప చెల్లు మనిపించారన్నారు. ఇప్పటికైనా ఈ దొంగల ముఠాకు బచ్చి వచ్చి, తెలంగాణ అభివృద్ధి సారించాలన్నారు. దేశంకోసం, ధర్మం కోసం 18గంటలు పనిచేస్తున్న ప్రధాని మోడిమేనియా ముందు, మీ పప్పులు ఉడకవన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ చేసుకున్న ఏ మీ చేసుకున్న విఆర్‌కు తప్పదన్నారు. లిక్కర్ స్కాంలో అవినీతి కేసులలో మీరు జైలుకుపోక తప్పదన్నారు.

# ఫార్ములా ఇ-రేస్ నిర్వాహకులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల 11వ తేదీన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాక్‌పై జరగనున్న ఫార్ము లా ఈ రేస్ పురస్కరించుకుని సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ నిర్వాహకులతో శుక్రవారం నాడు భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వ హిస్తున్న ఫార్ములా ఈ రేస్ లో ఎక్కడా ఎలాంటి అపశృతి దొర్లకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేబట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. పోలీసు శాఖ తరపున భద్రతకు స ంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తామని, 30 నుంచి 35 వేల మంది వరకు సందర్శకులు ఈ రేస్‌ను వీక్షించేందుకు వచ్చే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో పోలీసు శాఖ కు అనుభవం వుందని, నగరంలో అనేక పండగలు, ఊరేగింపుల సమయంలో ఇటువంటివి తమకు అనుభ వమేనని ఆయన వెల్లడించారు. రేస్ కోసం ఏర్పాటు చేసిన 2.8 కిలోమీటర్ల ట్రాక్ చుట్టూ సిసి కెమెరాలను అమర్చామని, ఇదే సమయంలో నిర్వాహకుల తరపున అంబులెన్స్‌లు, అగ్ని మాపక యంత్రా లు, వైద్య బృందాలను సిద్ధంగా వుంచాలని కమిషనర్ కోరారు. టికెట్ల విక్రయంలో సరైన వ్యవస్థ వుండేలా చూడాలని, ఎక్కడా గోల్‌మాల్‌కు తావులే కుండా జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, క్రైం అండ్ సిట్ ఉప కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్ శా ంతి భద్రతల డిసిపిలు, హెచ్ఎండిఎ అధికారులు పాల్గొన్నారు.



ఫార్ములా ఇ-రేస్ నిర్వాహకులతో భేటీ అయిన సిటీ కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రంసింగ్ మాన్, క్రైం అండ్ సిట్‌తోపాటు ట్రాఫిక్ ఇంఛార్జి ఉపకొత్వాల్ ఎఆర్ శ్రీనివాస్ తదితరులున్నారు

## ఆంధ్రాను మళ్లీ మద్రాస్‌లో కలపండి

బిజెపి ఎంపి అరవింద్ ఎద్దేవా

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రెండు రాష్ట్రాలను కలపాలని ఏపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ స్పందించారు. ఒకప్పుడు ఆంధ్రా, మద్రాస్ నుంచి విడిపోయిందన్నారు. ఏపిని మళ్లీ మద్రాసులో కలపాలన్నారు. సజ్జన రామకృష్ణ ఏమన్న ఎమ్మెల్యేనా, సిఎం జగన్ సలహాదారుని మార్చుకోవాలన్నారు. ఇలాంటి వాళ్లను సలహాదారురుడుగా జనగ్ పెట్టుకుంటాడా? మా తెలంగాణపై ఎందుకు పడతారు అంటూ ప్రశ్నించారు. సజ్జల లాంటి సలహాదారుడుని జగన్ ఎలా సలహాదారుడిగా పెట్టుకుంటారంటూ మండిపడ్డారు. తెలంగాణ జోలికి రావోద్దంటూ మండిపడ్డారు.

## జూనియర్ లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు

తెలంగాణ ఇంటర్ విద్య జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫి కేషన్ జారీ చేయించిన ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావుకు తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ కృతజ్ఞతలు తెలిపింది. రాష్ట్రంలో మొదటిసారిగా 1392 జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం శుక్రవారం టీఎస్‌పీఎస్సీ నోటిఫి కేషన్ నంబర్ 22-2022ను జారీ చేసిన నేపథ్యంలో ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పి మధుసూదన్‌రెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం లో 2008లో 1100 జూనియర్ లెక్చరర్ పోస్టు లకు ఉమ్మడి రాష్ట్రంలో నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు మొదటి సారిగా జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారని గుర్తు చేశారు. నోటిఫికేషన్ మూలంగా యూని వర్సిటీలో ఉండేటటువంటి విద్యార్థులకు ఉపయోగపడనుంద న్నారు. ఈ నోటిఫి కేషన్ నిరుద్యోగులకు ఎంతో ముఖ్యమైందన్నారు.

## బడుగు, బలహీనవర్గాలకు విద్యను దూరం చేస్తోన్న కేంద్రం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దేశంలోని బడుగు, బలహీన వర్గాల వారికి విద్యను దూరం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. పాఠశాల విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకారవేతనాలను రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేంద్రం ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని కూనంనేని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా 8వ తరగతి లోపు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను కేంద్రం రద్దు చేయడం సరికాదన్నారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వం నిర్భంద ఉచిత విద్యను అందిస్తున్నది కాబట్టి స్కాలర్‌షిప్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్న వాదన అర్థరహితమని కూనంనేని మండిపడ్డారు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్‌షిప్స్‌ను రద్దు చేయడం వలన పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్స్ రద్దు చేస్తే డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రను కేంద్రం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న పథకాన్ని ఇప్పుడు ఆపేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. వెంటనే 8వ తరగతి లోపు విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ

మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సుస్థిర వ్యవసాయం దిశగా తెలంగాణ ముందుకెళుతోందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికతతో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుంటే తెలంగాణ అభివృద్ధి చెంది ఉండేది కాదని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన అగ్రి సమ్మిట్‌లో మాట్లాడుతూ వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సదుపాయల కల్పనపై దృష్టి సారించారన్నారు. రుణ మాఫీ, రైతు బంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల కరెంటు, సాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. 2.10 కోట్ల ఎకరాలకు సాగు చేరిందని, ఈ వానాకాలంలో వరి 68 లక్షల ఎకరాలకు చేరుకోవడం రికార్డ్ అని పేర్కొన్నారు. గతంలో ఎకరా భూమి 30 వేల రూపాయల వరకూ ఉండేదని, ఇప్పుడు 20 లక్షల రూపాయలకు తక్కువ లేదన్నారు.

## పడిపోతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో రాష్టలో పత్తి ధరలు రోజు రోజుకూ పడిపోతున్నాయి. వ్యాపారులు రింగ్ అయి ధరలు తగ్గించి వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అతిపెద్ద మార్కెట్ వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధర 8 వేల రూపాయలకు పడిపోయింది. మూడు రోజుల క్రితం క్వింటా పత్తి ధర 8,300 రూపాయలు ఉండగా, గురువారం 8,100 రూపాయలకు తగ్గిపోయింది. శుక్రవారం మరింత తగ్గి 8,025కు చేరడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యాపారులంతా ఏకమై తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని పలువురు రైతులు వాపోతున్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సిమెంట్ లారీ

తాత, మనువరాలు మృతి

**నర్సంపేట, డిసెంబరు 9, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామశివారులో 365 జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాధం జరిగింది. ఈ ప్రమాదంలో మూడు సంవత్సరాల పాప పూర్ణిమ అక్కడికక్కడే మృతిచెందగా తాత దారావత్ పాట్యాను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందారు. కాగా అతని భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చేర్పించారు. వివరాల్లోకి వెళితే ఆకుల తండాకు చెందిన దారావత్ పాట్యా తన భార్య లక్ష్మి మనుమరాలు పూర్ణిమలకు జ్వరం రావడంతో ఇటుకాలపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యుని వద్దకు టూవిలర్‌పై తీసుకెళ్లి చికిత్స చేయించిన అనంతరం తిరిగి ఇంటికి వస్తుండగా మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపు వస్తున్న ఎంహెచ్34పీజీ 3699 నెంబర్ గల లారీ సిమెంట్ లోడ్‌తో వస్తూ వెనుకవైపు నుంచి డీకొట్టింది. దీంతో టూవిలర్‌పై వెళుతున్న వారు అటుపక్కనే ఎగిరిపడ్డారు. ఇది గమణించిన స్థానికులు అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన వారిని పరిశీలించగా చిన్నపాప అక్కడికక్కడే మృతిచెందగా పాట్య లక్ష్మిలను ఆసుపత్రికి తరలిస్తుండగా పాట్యమార్గ మధ్యలోనే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందడంతో ఆకులతండాలో విషాదచాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి నర్సంపేట సీఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు చేరుకొని శవపంచనామా చేసి పోస్టుమాస్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ అభ్యర్థులు మార్కులు కలపాలని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమ్స్‌లో తప్పుడు ప్రశ్నలకు ఏడుమార్కులు కలపాల్సిందిగా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో పలువురు అభ్యర్థులు ప్రారంభం నుంచి నాయకత్వం వహించి తమకు మద్దతుగా పోరాడినందుకు ఆయన్ను కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా అభ్యర్థులకు ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించిన బోర్డు తప్పుడు ప్రశ్నలు ఇవ్వడమే కాకుండా వాటిని తప్పిపుచ్చుకొని అభ్యర్థులు మార్కులు కలపకుండా అన్యాయం చేసిందని దాని 17మంది అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. నిరుద్యోగుల ఆవేదన చూడలేక బిసిసంఘాల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు నిర్వహించి ఏఒక్క నిరుద్యోగి కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దని పిలుపునిచ్చాచమని అలాగే దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఆవేదన విన్న కోర్టు మార్కులు కలపాలని ఆదేశాలు ఇవ్వడం అభ్యర్థులకు కొంతమేర న్యాయం జరిగిందని భావిస్తున్నామన్నాని కృష్ణయ్య అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ అభ్యర్థులు చందన, రోజా, సునీత, దివ్వ, మల్లేష్, రాజు, శివ, కళ్యాణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# సంక్రాంతి రాకముందే మొదలైన చైనా మాంజా విక్రయాలు

- టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన మాంజా అమ్మకందారు



పాతబస్తీలో పతంగుల దుకాణంలో పట్టుబడ్డ చైనా మాంజాను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు.

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సమయంలో పతంగులకు వున్న డిమాండ్ తెలిసిందే. అయితే పతంగులను ఎగురవేసే సందర్భంలో పక్షుల కు హాని కలిగించే చైనా మాంజాను వాడడంపై నిషేధం వుండడం విదితమే. అయితే వీటి విక్రయాలు ప్రతీఏడాది చాటుమాటున సాగుతూనే వుంటు న్నాయి. ఈ ఏడా ది ఇంకా సంక్రాంతి పండగ సంబరాలు ఇంకా మొదలు కాకముందే నగరంలో చైనా మాంజా విక్రయాలు మొదలయ్యాయి. పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ వద్ద బజాజ్ కై ట్స్ పేరిట గల పతంగుల దుకాణంలో చైనా మాంజా విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంపై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీ సు బృందంతో పాటు రైన్‌బజార్ పోలీసులు శుక్రవారం నాడు దాడిచేశారు. ఈ సందర్భంగా దుకాణం యజమాని భగవాన్‌దాస్ బజాజ్ (45)ను విచారించగా ఢిల్లీకి చెం దిన మల్లిరాం అనే వ్యక్తి ద్వారా తాను తక్కువ ధరకు లభించే చైనా మాంజాను కొని విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ సందర్భంగా ఇతని దుకాణంలో 12 లక్షల రూపాయల విలువచేసే చైనా మాంజాను పట్టుకున్నారు. అరెస్టయిన భగవాన్‌దాస్ బజాజ్ పతంగులు, మంజాల తయారీలో పేరుపొందిన వ్యాపారి. రాష్ట్ర వ్యాప్తంగా ఇతనికి వ్యాపార లావాదేవీలున్నాయి. అయితే ప్రమాదకైన సింథటిక్ నైలాన్ దారంతో తయారవుతున్న చైనా మాంజాను ఇతను కొంటూ తక్కువ ధరకు అమ్మసాగాడు. దీనివల్ల పక్షులకు ప్రాణంతకంగా మారుతోంది. అనేకసార్లు చైనా మాంజాకు చిక్కి పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయి. కాగా పట్టుబడ్డ నిందితుడిని, చైనా మాంజాను త దుపరి విచారణ నిమిత్తం రైన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

## అయిదేళ్లలో ప్రధాని మోడీ విదేశ పర్యటనల

# ఖర్చు రూ.239 కోట్లు

### కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ గత అయిదేళ్ల కాలంలో వివిధ దేశాలలో పర్యటన కోసం ప్రభుత్వం రూ.239 కోట్లు ఖర్చు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ వెల్లడించారు. గడిచిన అయిదేళ్లలో మోడీ విదేశీ ప్రయాణాలు, వాటికైన ఖర్చులకు సంబంధించిన వివరాలను తెలపాలని సభ్యులు అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో ఆయన లిఃతపూర్వక సమాధానమిచ్చారు. అయిదేళ్లలో ప్రధాని మొత్తం 36 విదేశీ పర్యటనలు చేశారు. అందులో 31 పర్యటనలకు బడ్జెట్ నుంచి ఖర్చు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నవంబర్ 2017లో ప్రధాని మోడీ తొలుత ఫిలిప్పీన్స్‌లో పర్యటించారు. 2021లో బంగ్లాదేశ్, అమెరికా, బ్రిటన్, ఇటలీ పర్యటనలు చేశారు. 2019 సెప్టెంబరు 21 నుంచి 28 తేదీల్లో మోడీ చేసిన అమెరికా పర్యటన కోసం అత్యధికంగా రూ.23 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం తెలిపింది. ఇక ఈ యేడాది సెప్టెంబర్ 26,28వ తేదీల్లో జపాన్ పర్యటనకు అత్యల్పంగా రూ.23 లక్షలు ఖర్చయినట్లు పేర్కొంది. కాగా, వివిధ దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు స్థానిక, అంతర్జాతీయ స్థాయిలో భారత కార్యకలాపాలను విస్తరించడమే ప్రధాని విదేశీ పర్యటనల లక్ష్యం అని విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ చెప్పారు. దేశ ప్రయోజనాలతోపాటు విదేశాంగ విధాన లక్ష్యాలను చేరుకునేందుకు ఇటువంటి పర్యటనలు ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

# భారత్ కేవలం ఓ మిత్ర దేశం మాత్రమే కాదు

## ● స్వతంత్ర వ్యూహం ఉన్న మహాశక్తి : అమెరికా ప్రశంస

**వాషింగ్టన్, డిసెంబరు 9 :** భారత్ అమెరికాకు కేవలం ఓ మిత్ర దేశం మాత్రమేకాదు..మరో మహాశక్తివంతమైన దేశమని వైట్‌హౌజ్ ఆసియా సమన్వయకర్త కర్ట్ క్యాంప్‌బెల్ కొనియాడారు. గత 20 ఏళ్లలో అమెరికా..భారత్ మధ్య సంబంధాలు బలపడినస్థాయిలో మరే దేశంతోనూ ద్వైపాక్షిక సంబంధం బలపడలేదని ఆయన స్పష్టం చేశారు. తన దృష్టిలో 21వ శతాబ్దంలో అమెరికాకు అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక బంధం భారత్‌తోనే ఉంటుందన్నారు. ఆస్పెన్ సెక్యూర్టీ ఫోరమ్ సమావేశంలో ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా స్పందించారు.

ఇరు దేశాల ప్రజల మధ్య బంధం బలపడేలా సాంకేతికత, ఇతర అంశాల్లో భారత్‌లో అమెరికా మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సి ఉందని ఆయన సూచించారు. భారత్‌కు భిన్నమైన వ్యూహాత్మక లక్షణం ఉంది. అది కేవలం అమెరికా మిత్ర దేశంగా మాత్రమే ఉండబోదు, మరో గొప్పశక్తిగా స్వతంత్రంగా ఉండాలన్న ఆకాంక్షతో ఉన్నదని మన విదేశాంగ విధానాన్ని క్యాంప్‌బెల్ విశ్లేషించారు. వివిధ అంశాల్లో ఇరు దేశాల బంధం బలపడటానికి చాలా కారణాలున్నాయి. అయితే, ఒక లక్ష్యంతో పని చేయాల్సిన బంధమని తాను నమ్ముతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖగోళ విజ్ఞానం, విద్య, పర్యావరణం, సాంకేతిక రంగాలు ఏవైనా..ఇరు దేశాలు కలిసి కృషి చేయాల్సి ఉన్నదని ఆయన సూచించారు.

గత 20 ఏళ్లలో ఇరు దేశాల బంధంలో చాలా అడ్డంకులను తొలగించుకున్నాం. అందుకోసం ఇరువైపులా లోతుగా కృషి చేశామని ఆయన వ్యాఖ్యానించారు. ఇరు దేశాల సమాజాల మధ్య ఉన్న సమ్మేళనాలను లోతుగా విశ్లేషించుకుంటే ఇది అర్థమవుతుందన్నారు. భారత్, అమెరికాల బంధం చైనాను ఆందోళనకు గురి చేయడానికి కాదని క్యాంప్‌బెల్ స్పష్టం చేశారు. ఇది సమిష్టి కృషి ప్రాముఖ్యాన్ని రెండు దేశాలు లోతుగా అర్థం చేసుకోవడం వల్ల ఏర్పడిందని ఆయన తెలిపారు. క్వాడ్ విషయంలో తాను సానుకూలంగా ఉన్నానని ఆయన తెలిపారు. అది అనధికార వేదికగా



మారినా..తమ నాలుగు ప్రజాస్వామిక దేశాల మధ్య బంధం బలపడటానికి ఇంకా చాలా మార్గాలున్నాయన్నారు. క్వాడ్(క్వాడ్రీలేటరల్ సెక్యూర్టీ డయలాగ్) అనేది అమెరికా, ఆస్ట్రేలియా, భారత్, జపాన్ దేశాల కూటమి.

# పార్లమెంటులో ప్రవేశపెట్టిన కీలక బిల్లులు

### ఇంధన సంరక్షణ బిల్లు, ఎస్టీ జాబితా సవరణ బిల్లుల ప్రతిపాదన

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పార్లమెంటులో ఇంధన సంరక్షణ సవరణ బిల్లును గురువారం రాజ్యసభలోప్రవేశపెట్టారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ శాఖమంత్రి ఆర్‌కెసింగ్ బిల్లును ప్రనవేశపెట్టారు. శిలాజ ఇంధన సామర్థ్యం 42శాతంగా ఉందని మొత్తం ఇంధన ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేదన్నారు. పెట్రోలియం శుద్ధితో హైడ్రోజెన్‌ను సహజవాయువునుంచి తీస్తున్నామని ప్రస్తుత బిల్లుద్వారా సహజవాయువును స్వచ్ఛత పెంచడం, కర్బనుద్గారాలను తగ్గించే లక్ష్యంతో తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్లు అమలుకువస్తే ఇకపై హైడ్రోజెన్ గ్యాస్‌ను వినియోగించు కోవచ్చన్నారు. సహజవాయువు నుంచి అమ్మోనియాను ఉత్పత్తిచేసుకోగలుగుతామని, ప్రస్తుతం అమ్మోనియా, సహజవాయువు రెండింటినీ దిగుమతిచేసుకుంటున్నామని, వీటిని తగ్గించి స్వయం సమృద్ధిసాధనకోసం గ్రీన్‌హైడ్రోజెన్ వినియగం పెంచాలని నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. అందువల్లనే సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకున్నతర్వాతనే బిల్లును ఆమోదించడంజరుగుతుందని ఆర్‌కెసింగ్ తెలిపారు.



అదేవిధంగా తమిళనాడు, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాల సవరణకు ఆమోదం తెలుపుతూ బిల్లును ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని ఎస్టీ ఉత్తర్వులు 1950 ప్రకారం ఈ సవరణలు తెచ్చినట్లు గిరిజన శాఖమంత్రి అర్జున్‌ముండా తెలిపారు. ఈబిల్లులను మంత్రి స్వయంగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కొండప్రాంతాల్లో నివసించే నరికోరవన్, కురువిక్కరన్ తెగలను కూడా ఎస్టీజాబితాల్లోచేర్చాలన్న ప్రతిపాదనలతో బిల్లును ప్రవేశపెట్టారు. 1965నుంచి వీరిని ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్ ఉందని, లోకూర్‌కమిటీ కూడా సిఫారసులుచేసిన అంశాన్ని కేంద్ర మంత్రి లోక్‌సభలో వివరించారు.

# యుద్ధాన్ని ఆపాలా? వద్దా? నిర్ణయం జెలెన్‌స్కీదే : రష్యా

**మాస్కో, డిసెంబరు 9 :** యుద్ధాన్ని ఆపాలా..? వద్దా..? అనేది నిర్ణయించుకోవాల్సింది ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీయేనని రష్యా స్పష్టం చేసింది. ఆయన కావాలనుకుంటే రేపే యుద్ధం ముగుస్తుందని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. అమెరికాకు చెందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి బ్రిట్నీ గ్రైనర్‌ను రష్యా విడుదల చేసింది. ఖైదీల మార్పిడి ఒప్పందంలో భాగంగా రష్యాకు చెందిన ఆయుధాల వ్యాపారి విక్టర్ బౌట్‌ను అమెరికా విడుదల చేయడంతో గ్రైనర్‌ను ఆమె స్వదేశానికి రష్యా పంపింది. ఈ సందర్భంగా డిమిత్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా షరతులను ఉక్రెయిన్ అంగీకరిస్తే యుద్ధం ఆపేస్తామని ఎప్పటినుంచో చెబుతున్నారు. అందుకు జెలెన్‌స్కీ ఒప్పుకోనందున యుద్ధం కొనసాగుతోంది. రష్యా షరతుల్లో ఒకటి..క్రిమియాను రష్యాలో అంతర్భాగంగా ఉక్రెయిన్ గర్తించాలి. అందుకు జెలెన్‌స్కీ అంగీకరించలేదు. రష్యా షరతులు అంగీకరించకపోగా, రష్యాకే జెలెన్‌స్కీ షరతులు పెడుతున్నారు. రష్యా ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి తమకు అప్పగించాలని, అప్పుడే యుద్ధం ముగుస్తుందని జెలెన్‌స్కీ అంటున్నారు. దాంతో, ఈ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఈ యుద్ధం సుదీర్ఘంగా సాగుతుందని ఇప్పటికే వ్యాఖ్యానించారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 93 వేలమంది రష్యా సైనికుల్ని చంపేశామని ఉక్రెయిన్ సైన్యం చెబుతోంది. తాజాగా 24 గంటల్లో 340మంది రష్యా సైనికుల్ని చంపేశామని తెలిపింది.

# కాంగ్రెస్ ఓటు బ్యాంకును చీల్చడానికే కెసిఆర్‌ను వాడుకుంటున్న బిజెపి

### కేసులు పెండింగ్‌లో ఉంటే ఇసి టిఆర్ఎస్ పేరును ఎలా మారుస్తుంది?: రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు యత్నిస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకనే ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలను... కెసిఆర్,కెటిఆర్,హరీశ్‌రావు ఖండించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ కేంద్రంలో నిర్వహించిన శిబిరాన్ని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు బ్లాక్‌డేగా... కెసిఆర్ మార్చారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. శిబిరంలో రక్తదానం చేసిన 1065 మందికి రేవంత్‌రెడ్డి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో... స్థానిక కార్పొరేటర్ విజయరెడ్డి కేక్‌ను కట్ చేసి సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

టిఆర్ఎస్ బంగారు కూలీ పేరున చేసిన వసూళ్లపై కేంద్ర ఎన్నికల సంఘానికి తాను చేసిన ఫిర్యాదు పెండింగ్‌లో ఉండగానే సీఈసీ ఎలా బిఆర్ఎస్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేస్తుందని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# కోర్టు ఉత్తర్వులు అంటే అధికారులకు చులకనా?

### మున్సిపల్ ముఖ్యకార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 9:** హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్ధరణలో జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారంనాడు హైకోర్టులో హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్ధరణకు సంబంధించి విచారణ జరిగింది. విచారణకు ఆర్థిక,పర్యాటక శాఖ కార్యదర్శులు, జిహెచ్ఎంసీ కమిషనర్ హాజరయ్యారు. విచారణకు హాజరుకాని మున్సిపల్ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులు అంటే అధికారులకు చులనకగా ఉందా అని హైకోర్టు ప్రశ్నించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి జైలుకు పంపిస్తామని ఆగ్రహించింది. జీతాలు, సౌకర్యాలు నిలిపివేస్తే కదలిక అదే వస్తుందని వ్యాఖ్యానించింది. తదుపరి విచాణకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శితో పాటు సిఎస్ కూడా హాజరుకావాలని ఆదేశించింది. అయితే హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్ధరణపై విచారణను ఈనెల 23కి వాయిదా వేసింది.

## మూడు వారాల్లో 500 పాస్‌పోర్టు మేళాలు

### విదేశాంగశాఖ సహాయమంత్రి మురళీధరన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్రంలో 2014లో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి పాస్‌పోర్టు సేవల్లో దాదాపు 500 శాతం పెరుగుదల నమోదైందని విదేశాంగశాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. పాస్‌పోర్టుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడానికి విదేశాంగశాఖ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో పాస్‌పోర్టు మేళాలపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు 234 పాస్‌పోర్టు మేళాలు నిర్వహించామని, రానున్న మూడు వారాల్లో 500 మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దాదాపు 3 కోట్ల 20 లక్షలమంది భారతీయులు లేదా భారత సంతతివారు విదేశాల్లో నివసిస్తున్నారని ఆయన తెలిపారు. విదేశాంగశాఖ తరఫున వారందరికీ సేవలు అందుతున్నాయన్నారు. గత 8 ఏళ్లలో పాస్‌పోర్టు సేవలు 500 శాతంమేర మెరుగుపడ్డాయన్నారు. 2014కు ముందు పాస్‌పోర్టులు జారీచేసే కార్యాలయాల సంఖ్య 110 ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 550కి చేరుకుందని తెలిపారు. పాస్‌పోర్టుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడానికి స్పెషల్ డ్రైవ్‌లు, వారాంతాల్లో మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# రాంపూర్‌లో రీపోలింగ్ నిర్వహించాలి

### సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ డిమాండ్

**లక్నో, డిసెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి రీపోలింగ్ నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత అఃలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ఎన్నిక పోలింగ్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. దాంతో, తిరిగి ఎన్నిక నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను అఃలేష్ కోరారు. ఎస్పీకి చాలా ఏళ్ల నుంచి కంచుకోట లాంటి రాంపూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి గెలిచింది. ద్వేషపూరితప్రసంగం కేసులో ఎస్పీ అగ్రనేత ఆజంఖాన్‌పై అనర్హత వేటు పడటంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నికల అనివార్యం అయింది. ఇక తాజా ఎన్నికలో బిజెపి అభ్యర్థి అకాష్ సక్సేనా 33 వేల ఓట్ల మెజారిటీతో ఎస్పీ అభ్యర్థి అసిమ్ రాజాపై గెలుపొందారు. ఈ సెగ్మెంట్‌లో బిజెపి విజయం సాధించడం ఇదే తొలిసారి. 1980 నుంచి ఆజంఖాన్, కుటుంబసభ్యులే ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, ఈ సారి మాత్రం ఫలితం తలకిందులైంది. అయితే ఈ ఉప ఎన్నిక సక్రమంగా జరగలేదని అఃలేష్ ఆరోపించారు. పోలింగ్ సమయంలో తాము రాష్ట్ర ఎన్నికల సంఘానికి పదేపదే ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధ పడ్డామని అన్నారు. ఈ నియోజకవర్గంలో కేవలం 30 శాతానికిపైగా పోలింగ్ శాతం నమోదయింది. తమ పార్టీ మద్దతుదారులను ఓటు వేయడానికి పోలీసులు, ఇతర అధికారులు అనుమతించకపోవడమే దీనికి కారణమని సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. ఎన్నికల కమిషన్ వీటన్నింటిని పరిశీలించకపోతే మనం ఎవరిపై విశ్వాసం ఉంచాలి? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మా మద్దతుదారులను అవమానించింది. కొందరిపై దాడి కూడా చేశారు. ఓటు వేయకుండా అడ్డుకున్నారు అని అఃలేష్ ఆరోపించారు. అయితే ఎస్పీ చేసిన ఆరోపణలను యూపి ప్రభుత్వం ఇదివరకే ఖండించింది. తమ ప్రభుత్వం, రాంపూర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉప ఎన్నిక స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగిందని పేర్కొంది.

# ఇకపై ప్రతిభ ఆధారంగా గ్రీన్‌కార్డులు!

**వాషింగ్టన్, డిసెంబరు 9:** దేశాలవారీగా గ్రీన్‌కార్డుకోటా విధానాన్ని రద్దుచేసి పుట్టిన దేశం ప్రాతిపదికపై కాకుండా ప్రతిభ ఆధారంగా సిబ్బందిని నియమించుకోడానికి అవకాశమిచ్చే ఈగిల్‌చట్టానికి అమెరికా అధ్యక్షభవనం శ్వేతసౌధం మద్దతు ఇచ్చింది. చట్టబద్ధ ఉపాధికి సమాన అవకాశా లకల్పన బిల్లును ఈగిల్ చట్టంగా హెచ్‌ఆర్ 3648గా వ్యవహరిస్తారు. దీనిపై అమెరికా కాంగ్రెస్ దిగువసభ అయిన ప్రతినిధులసభలో ఈ వారం ఓటింగ్‌కు వస్తోంది. ఆమోదం పొంది చట్టరూపం ధరిస్తే అమెరికాలో లక్షలాది వలసదారులకు ముఖ్యంగా భారతీయ అమెరికన్లకు ఎంతోమేలుజరుగుతుంది. గ్రీన్‌కార్డు ఉంటే శాశ్వతంగా నివాసం ఉండటానికి అనుమతించే అధికారపత్రం ప్రస్తుతం ఒక్కోదేశానికి నిర్ణీత సంఖ్యలో గ్రీన్‌కార్డులను జారీచేసే విధానం ఉంటుంది. చిన్నచిన్నదేశాలనుంచి ఈకోటాకు తగిన సంఖ్యలో సిబ్బంది అమెరికాకు రావడంలేదు. దీనితో ఆదేశాల గ్రీన్‌కార్డుకోటాలు మురిగిపోతున్నాయి. కాగా భారత దేశంనుంచి అత్యధికసంఖ్యలో సాంకేతిక నిపుణులు అమెరికా వెళుతున్నా కోటా విదానం వల్ల వారికి పరిమితంగానే గ్రీన్‌కార్డులు లభిస్తున్నాయి. ఇకనుంచి కంపెనీల అవసరాల మేరకు వలస సిబ్బందిని నియమించుకోడానికి వీలుగా దేశాలవారీగా కోటాను తొమ్మిదేళ్ల వ్యవధిలో ఎత్తివేయాలని ఈగిల్ బిల్లు ప్రతిపాదిస్తోంది. సదరు సమయంలో ఏదేశానికీ గ్రీన్‌కార్డులను నిరాకరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్దేశిస్తోంది. ఈ తొమ్మిదేళ్లకాలంలో అమెరికాకు వలసవచ్చే నర్సులు, వైద్యచికిత్ససిబ్బందికి కొన్ని వీసాలను ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఉపాధికోసం అమెరికాకు వలసవచ్చిన నిపుణులతోపాటు వారివారిదేశాల్లోనే ఉండిపోయిన కుటుంబసభ్యులకూ వీసాలిస్తారు.

ఇదిలా ఉంటే వీసా అపాయింట్‌మెంట్‌కు వేచి ఉండే సమయాన్ని అధిక సంఖ్యలో బ్యాక్‌లాగ్‌లు ఉన్న భారత్ వంటి దేశాలకు గరిష్టంగా నాలుగువారాలకు తగ్గించేలా విదేశీ వ్యవహారాలశాఖకు మెమోజారీచేసే అంశాలను పరిశీలించాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రెసిడెన్షియల్ కమిషన్ సిఫారసుచేసింది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్,నేపాల్‌సహా పసిఫిక్ ద్వీపాలు, కొన్ని ప్రత్యేక ఆసియా దేశాల రాయబార కార్యాలయాల్లో వలసేతర వీసా, సందర్శక వీసా బివన్, బిటూ తాత్కాలిక వర్కర్‌వీసా, హెచ్, ఎల్, వో, పి,క్యూ వంటి వీసాల అపాయింట్‌మెంట్లకు సంబంధించి అసాధారణస్థాయిలో సుదీర్ఘ బ్యాక్‌లాగ్‌లున్నాయి. ఒక్కభారత్‌నే పరిశీలిస్తే వెయ్యిరోజులను దాటిపోయింది. ఈపరిస్థితి అమెరికాలో ఉన్న విదేశాల్లోని ఆసియన్, అమెరికన్; పసిఫిక్ ఐలాండర్లకు ఇబ్బందిగా మారుతోంది. వారితోపాటు విద్యార్థులు వ్యాపారవేత్తలు, సందర్శకులకు కూడా చిక్కులు వస్తున్నాయి. 2020 మార్చినుంచి కరోనా ఆంక్షలుసిబ్బందిపై కోత వంటివి ప్రకటించారు. నేటివ్ హవాయియన్లు, ఏసియన్ అమెరికన్లు, పసిఫిక్ ఐలాండర్ల పరంగా అద్యక్షుడి సలహా మండలి భారత్‌పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్ ఇతర దేశాలు సహా ప్రపంచ వ్యాప్తంగా అమెరికా రాయబార కార్యాలయాల్లో వీసా అపాయింట్‌మెంట్ సమయాల్లో జాప్యాన్ని తగ్గించాలని శ్వేతసౌధానికి సిఫారసులుచేసింది.

# తెలంగాణలో పెరుగుతున్న గన్ కల్చర్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతుండడం అటు పోలీసులకు ఇటు ఆయా ప్రాంతాల ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. శివా ర్లలోని నాగోల్‌లో ఇటీవల ఒక నగల దుకాణంపై కొందరు దుండగులు దాడిచేసి కాల్పులు జరిపి భారీగా దోపిడికి పాల్పడడం తెలిసిందే. అయితే ఈ కేసులో నిందితు లను పోలీసులు స్వల్ప వ్యవధిలోనే అరెస్టు చేయడం, దోపిడికి గురైన సొత్తును జప్తు చేయడం విశేషం. ఈ ఘటనకు ముందు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలోనూ తు పాకి సంస్కృతి పెచ్చరిల్లడం గమనార్హం. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రంగారెడ్డి, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలలో చోటుచేసుకున్న మూడు కాల్పుల ఘటనలో ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హత్యకు గురవగా మిగతా ఘటనల్లో ఇద్దరు గాయపడ్డారు. మూడు ఘటనల్లోనూ నిందితులు వాడిన తుపాకులు బిహార్, ఉత్తరప్రదేశ్‌లోనే కొనడం గమనార్హం. మూడు ఘటనల్లో కాల్పులకు పాల్పడ్డ నిందితుల్లో ఇద్దరికి ఎలాంటి నేరచరిత్ర లేక పోగా వారంతా బొమ్మ తుపాకులు కొన్నట్లు అక్రమంగా తుపాకులు కొని దర్జాగా జేబులో పెట్టుకుని తిరగడం దేశంలోనే ఉత్తమ పోలీసింగ్ అవార్డు అందుకున్న తెలంగాణ పోలీసు విభాగానికి సవాల్‌గా నిలిచిందని చెప్పాలి.

## బొమ్మ తుపాకులు కొన్నట్లుగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి గన్‌లు కొంటున్న నేరగాళ్లు

ఉమ్మడి ఎపి హయాంలో అక్రమ తుపాకుల హల్‌చల్ వున్నా తెలంగాణలో వీటి వాడకం పెద్దగా వుండేది కాదు. రాయలసీమ, కోస్తా ఆంధ్రలో వీటి వినియోగం ఎకు క్కవగా వుండగా తెలంగాణలో కొన్నిచోట్ల మాత్రమే వుండేది. అప్పట్లో నక్సల్స్ ప్రభావితం గల ప్రాంతాలలో కొందరు నాయకుల వద్ద పనిచేసే అనుచరులతో పాటు పో లీసు ఇన్‌ఫార్మర్ల వద్ద అక్రమ తుపాకులు వుండేవి. బాబరీ మసీదు విధ్వంసం తరువాత ఐఎస్ఐ మిలిటెంట్లు తెలంగాణలో కొన్నిచోట్ల పాగా వేసిన సమయంలో వారి వ ద్ద పలుమార్లు అక్రమ తుపాకులు పట్టుబడ్డాయి. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్, బిహార్, నేపాల్ నుంచి హైదరాబాద్‌కు అప్పట్లో ఏకంగా స్టెన్ గన్‌లు, చిన్నపాటి పిస్తోళ్ల వరకు అమ్మకాలు జరిగేవి. అయితే అక్రమ తుపాకులను నిలువరించేందుకు పోలీసులు అప్పట్లో వరుసగా తనిఖీలు చేబట్టడం, లైసెన్స్ లేకుండా తుపాకులు కలిగిన వారి పై వరుసగా కేసులు నమోదు చేయడంతో ఇవి చాలా వరకు తగ్గాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అక్రమ తుపాకుల వ్యవహారం చాలావరకు తగ్గిందని పోలీసు గ ణాంకాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో వెలుగు చూస్తున్న అక్రమ ఆయుధాల వాడకం ఇందుకు విరుద్ధంగా వుండడం గమనార్హం. అయితే కొన్నేళ్లుగా రాష్ట్రంలో భూముల విలువలు కోట్ల రూపాయలకు పెరగడంతో అక్రమ తుపాకుల వాడకం పెరగసాగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తుపాకుల కోసం లైసెన్స్ పొందేందుకు వేలాది మంది దరఖాస్తు చేసుకున్నా ఇందులో 90 శాతానికి పైగా దరఖాస్తులను పోలీసులు తిరస్కరించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లు వున్నప్పటికీ పోలీసులు వీటిని తిరస్క రించడం గమనార్హం. సరిగ్గా ఇదే సమయంలోనే ఉత్తరాది రాష్ట్రాల నుంచి అక్రమ తుపాకులు రాష్ట్రంలో రాసాగాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో వున్న వారి లో అనేక మంది అక్రమ తుపాకులు కలిగివున్నట్లు పోలీసులకు సమాచారం వుంది. కొన్నిచోట్ల దీనిపై పోలీసులకు సమాచారం వున్నా అవి ఎవరి వద్ద వున్నాయనే తెలి యడం లేదనే వాదన వుంది. ఈ విషయంలో పోలీసుల వ్యవహార శైలిపైనా విమర్శలు వున్నాయి. ప్రతి చిన్న విషయానికి తుపాకులు వాడడం అనేది ఇప్పుడు ఫ్యాషన్ గా మారిపోవడంతో ఆయా ప్రాంతాలలో చోటుచేసుకుంటున్న కాల్పుల ఘటనలు సంచలనం రేపుతున్నాయి.

ఈ ఏడాది జనవరి నెలలో సిద్దిపేట పట్టణంలో సబ్ రిజి స్ట్రార్ కార్యాలయం వద్ద కారులో 44 లక్షల రూపాయల నగదుతో కారులో వచ్చిన వ్యక్తిపై బైకుపై వచ్చిన ఇద్దరు దుండగులు రెప్పపాటులో కాల్పులు జరిపి మొత్తం న గదును దోచుకున్నారు. ఈ ఘటనలో కారు డ్రైవర్ గాయపడ్డాడు. ఈ కాల్పులకు బరితెగించిన వారు నలుగురుగా తేలగా అందరిని సిద్దిపేట పోలీసులు పది రోజుల వ్య వధిలోనే అరెస్టు చేసి మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుతో వస్తున్న వ్యక్తి రియల్టర్ కావడం, అతని వద్ద దండిగా డబ్బులు వున్నాయనే విషయం ముందు గానే తెలుసుకున్న దుండగులు పక్కాగా వ్యవహరించినా చివరకు దొరికిపోయారు. ఈ ఘటన తరువాత రంగారెడ్డి జిల్లా కర్ణంగూడ వద్ద మట్టారెడ్డి అలియాస్ అశోక్ రెడ్డి అనే రియల్టర్ తన ప్రతర్థులుగా వున్న మరో ఇద్దరు రియల్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డిలను అక్రమ తుపాకుల చేత కాల్చి వేయించి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ కేసులలో నిందితులందరిని వారం రోజుల వ్యవధిలోనే అరెస్టు చేయడంతో పాటు అక్రమ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పోలీసుల వ్యవహారశైలి సవ్యంగా లేదనే ఆరోపణలు వచ్చాయి. సిద్దిపేట, రంగారెడ్డి జిల్లాలలో జరిగిన కాల్పులకు వాడిన తుపాకులు, తూ టాలు ఉత్తరప్రదేశ్‌లో ఖరీదు చేసినట్లు తేలింది.

ఈ రెండు ఘటనల తరువాత సంగారెడ్డి జిల్లాలో వంశీ అనే యువకుడిపై మరో యువకుడు తుపాకితో కాల్పులు జరిపాడు. ఈ ఘటనకు కూడా రియల్ ఎస్టేట్ వివాదంగా తేలింది. ఈ ఘటనలో గాయపడ్డ వంశీ తృటిలో తప్పించుకోగా కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని, తుపాకిని పో లీసులు జప్తు చేశారు. ఇక తాజాగా నాగోల్‌లో ఒక నగల దుకాణంపై వారం రోజుల క్రితం సాయంత్రం వేళ ఇద్దరు దుండగులు దాడిచేసి తుపాకులతో కాల్పులు జరిపి బంగారంతో పాటు నగదును దోచుకున్నారు. ఈ కాల్పుల్లో ఇద్దరు గాయపడగా నిందితులను పోలీసులు వారం రోజుల్లోనే అరెస్టు చేశారు. ఈ ఘటనలకు భిన్నంగా పా తబస్తీలో పలుమార్లు బారత్‌లలో లైసెన్స్ తుపాకులతో గాలిలో కాల్పులు జరపడం, లేదా బహిరంగంగా ప్రదర్శించడం జరిగాయి. ఈ తరహా ఘటనలపై పోలీసులు కే సులు నమోదు చేసినా ఇటువంటివి ఆగడం లేదు.

### ముదరక ముందే కఠినంగా వ్యవహరించాలి: విశ్రాంత పోలీసులు

కాగా తెలంగాణలో వరుసగా చోటుచేసుకుంటున్న గన్ కల్చర్ ఘటనలు మరింత ముదరక ముందే కఠినంగా వ్యవహరించాలని విశ్రాంత పోలీసు అధికారులు అంటు న్నారు. ఈ విషయంలో ఏమాత్రం ఉదాసీనంగా వున్నా ఇవి మరింత ప్రమాదకరంగా మారే వీలుందని వారంటున్నారు. అప్పుడు వాటిని నిలువరించడం కష్టంగా మా రుతుందని వారు చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి వస్తున్న తుపాకుల విషయంలో మరింత నిఘా వుంచడం, వీటిని అమ్ముతున్న అక్కడి నేరగాళ్లను కూడా ప ట్టుకోవడం వల్ల గన్ కల్చర్‌ను అదుపు చేయవచ్చని వారంటున్నారు.

# ఆ మీటింగ్ వివరాలివ్వకూడదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో జరుగుతున్న రచ్చ శుక్రవారం మరో మలుపు తిరిగింది. దేశంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకం కోసం కొలీజియం 2018లో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. దీని ఆధారంగా పలువురు న్యాయమూర్తుల్ని బదిలీలు చేసింది. ఆ మీటింగ్ వివరాలు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టేసింది. న్యాయమూర్తుల నియామకంపై తమ అత్యున్నత ప్యానెల్ అయిన కొలీజియం 2018లో నిర్వహించిన సమావేశం వివరాలను తెలియ చేయాలన్న పిటిషన్‌ను కొట్టేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ప్రకటించింది. ఈ చర్చలను ప్రజలకు వెల్లడించలేమని ప్రకటించింది. ఏదైనా చర్చకు వచ్చినా అది ప్రజా బాహుళ్యంలో ఉండకూడదని తెలిపింది. తుది నిర్ణయాన్ని మాత్రం అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరు న్యాయమూర్తుల నియామకంపై డిసెంబరు 12, 2018న జరిగిన కొలీజియం సమావేశ వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# కొత్తగెటప్‌లో స్టార్‌హీరో..



అమీర్‌ఖాన్.. బాలీవుడ్‌స్టార్ హీరో.. ఇండియాలో తిరుగులేని స్థాయిలో అగ్రశ్రేణి హీరోగా నిల బడ్డారు ఆయన.. ఇటీవల లాల్‌సింగ్ చద్దా డిజాస్టర్ మిగిల్చింది. ఆ తర్వాత సినిమాల నుంచి కొంత బ్రేక్ తీసుకున్నారా యన.. తాజాగా ఆయన కొత్త సినిమా ఏదీ ప్రకటించలేదనే విషయం విదితమే.. ఇదిలా ఉండగా తన కుమార్తె ఒక హిందువుతో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.. అయితే వీరిది ప్రేమవివాహమట.. అందుకు ఆయన అడ్డుచెప్పకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఇదిలాఉంటే తాజాగా ఆయన ఓ హిందూ దేవాలయంలో పూజలు చేస్తున్న ఫొటోలో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి..అంతేకాదు ఆయన గెటప్ కూడ పూర్తిగా మార్చే శారు. ఆయన గెటప్ సంగతి అటుంచితే హిందువులా పూజల్లో పాల్గొనటం హాట్ టాపిక్‌గా మారింది.

# నయనతార హారర్‌థ్రిల్లర్ 'కనెక్ట్'

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ కనెక్ట్.. ఈచిత్రాన్ని రౌడీ పిక్చర్స్ పతాకంపై విఘ్నేష్ శివన్ నిర్మించారు.. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. హారర్ థ్రిల్లర్ మూవీస్‌ను రూపొందించటంలో దర్శకుడు అశ్విన్ కు మంచి పేరుంది.. నయనతార నాయికగా ఆయన రూపొందించిన మయూరి సినిమా తెలుగులో విజయం సాధించిన సంగతి తెలిసిందే.. అలాగే తాప్సీ తో ఆయన తెరకెక్కించిన గేమ్ ఓవర్ సినిమా కూడ ఘన విజయం అందుకుంది.. దీంతో కనెక్ట్ మూవీపై భారీ అంచనాలు ఏర్ప డ్డాయి.. ఈసినిమాను గ్రాండ్‌గా యూవీ క్రియేషన్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశంలో లాక్‌డౌన్ విధించటానికి 24 గటల ముందు అంటూ ట్రైలర్ ప్రారంభం అవ తుంది.. కుటుంబంతో సంతోషంగా ఉండే నయనతార జీవితం ఆమె కూతురు



అమ్మకు ప్రేతాత్మ ఆవహించటంతో అందోళనగా మారుతుంది.. తానెంతో ప్రేమించే కూతురు విచిత్రంగా ప్రవర్తించటం, వింత శబ్దాలు చేయటంతోపాటు ఏం జరుగుతుందో ఆమెకు అర్థం కాదు.. ట్రైలర్‌లో కన్పించి కొన్ని షాట్స్ భయపెడతాయి.. దెయ్యాలు ఊరికే వెళ్లిపోవు.. అని చెప్పటం నయనతార తన కూతురును ఆత్మ నెంచి విడదీసేందుకు ఎంతగా శ్రమించిందనేది చూపిస్తోంది.. మొత్తంగా ఈ ట్రైలర్ ఇలా ఉంటే సినిమా ఎంత గూస్ బంప్స్‌ను తెప్పిస్తుందో తెలిసిందే. ఈచిత్రాన్ని ఈనెల 22న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తోంది.. అనుపమ్‌ఖేర్‌తోపాటు సత్యరాజ్, వినయ్‌రాయ్, హనియ నవీన తదితరులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

# '18 పేజెస్' నుంచి మరోపాట రెడీ



జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '18 పేజెస్'. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వ రన్ నటిస్తున్నారు. ఈసిని మాను బన్నీవాసు నిర్మిస్తు న్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పి స్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్‌ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్‌ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందిం చారు.. ఆయన శిష్యుడు కుమారి 21ఎఫ్ చిత్రం దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ తరుణంలో '18 పేజెస్' కోసం సిద్ శ్రీరామ్ తో తదుపరి పాటను యూనిట్ పాడించనుంది.. ఈచిత్రం కోసం శ్రీమణి రాసిన ఏడు రంగుల వాన.. అనే పాటను సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ ఏపాట పాడినా అది ట్రెండింగ్ అవుతోంది. యూట్యూబ్‌లో మిలియన్స్ వ్యూస్ చాటుతుంది.. తన పాటలు అన్నీ ఇపుడు ఉన్న యూత్‌కు ఒక స్లోపాయిజన్‌లా ఎక్కుతా యి.ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. కాగా ఈపూర్తి పాట డిసెంబర్ 11న విడుదల కానుంది.

# రిలీజ్‌కు రెడీ .. 'రాజ్ కహాని'



భార్గవి క్రియేషన్స్ పతా కంపై భాస్కరరాజు, ధార్మికన్ రాజు, నిర్మాతలుగా రాజ్ కార్తికేయన్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటించిన చిత్రం రాజ్ కహాని... ఈసిని మాకు ప్రముఖ సంగీత దర్శ కుడు దివంగత చక్రి సోదరుడు మహిత్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. చంద్రికా అవస్తి, సోని యా సాహా, ప్రియా పాల్, సాయి, జబర్దస్త్ ఫణి నటిస్తు న్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు. హైదరా బాద్ బెంగళూరు, కర్ణాటక ప్రాంతాల్లోని పలు పర్యాటక ప్రాంతాల్లో ఈసినిమా తెరకెక్కించగా, తాజాగా ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు, హీరో రాజ్ కార్తికేన్ మాట్లాడుతూ, అమ్మప్రేమను అంతర్లీనంగా , అమ్మాయి ప్రేమను బాహ్య వలయంగా చేసుకుని అసలైన ప్రేమకు అర్థం చెప్పే మంచి కథ ఉన్న చిత్రమన్నారు. ఈసినిమాను ప్రేక్షకలోకం తప్పకుండా ఆదరిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ మంచి కథ ఉన్న సినిమా అన్నారు. ఎంతోఎంజాయ్ చేస్తూ ఈసినిమాను చేశామన్నారు. త్వరలోనే ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. యూత్‌ను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే అంశాలు ఈసినిమాలో ఉన్నాయని తెలిపారు.




# మరోసారి అగ్గిరాజేసే యత్నం

బాలీవుడ్ యువ సంచలనం జాన్వీకపూర్ హాట్ ఫొటోలు నిత్యం యూత్‌లో హాట్ టాపిక్ ఉంటాయనే విషయం తెలిసిందే. కాగా తాజా ఈ భామ ఆ హాట్‌ను మరింత పెంచేసింది.. ఆమె ఎక్కడికి వెళ్లినా, జిమ్, యోగ సాధనలో ఉన్నా, పబ్లిక్‌గా కన్పించినా, టెంప్టింగ్ లుక్‌తో లాక్ చేయ టం పనిగా పెట్టుకుందని అందరూ అంటున్నారు. కాగా వరుస ఫొటో షూట్లతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఈ భామ.. ఇన్‌స్టా వేదికగా వేడెక్కించే ఫొటోలను ఇపుడు నెట్‌లో సంచలనం అవుతున్నాయి.. తాజాగా స్విమ్మింగ్ పూల్ నేప థ్యంలో మరోసారి అగ్గిరాజేసే ప్రయత్నం చేసేసింది.. చిలకపచ్చ రంగు టూపీస్‌బికినీ ధరించి ఫుట్‌బోర్డుపై కూర్చొని కాళ్లను నీటిలో ఆడిస్తూ కవ్వించే చూపులతో కుర్రకారుకు కిక్కెక్కించేలా చేసింది. కెమెరా వైపు టర్న్ అయి తన వీపుభాగం అందాల విందు వడ్డించేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. కాగా ఈఫొటోలకు జాన్వీ అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పెడుతున్నారు. అన్నట్టు ఈ వయ్యారి తనకు తెలుగు చిత్రాలంటే ఇష్టమని చెప్పటంతో ఆమె సౌత్‌లో ఎంట్రీ ఖాయం అనే టాక్ ఇపుడు విన్పిస్తోంది.. ఏదెలా ఉంటుందో వేచిచూడాల్సిందే మరి.

# విభిన్న పాత్రలో జగపతిబాబు



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్, శ్రీసత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై ఇపుడు బాలీవుడ్‌లో అడుగు పెడుతున్నారు. ఆయుష్ శర్మ హీరోగా కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. కాత్యాయన్ శివపురి దర్శ కత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు చేరారు.. ఇందులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ప్రకటన చేస్తూ ఆయుష్ శర్మ, జగపతిబాబు కలిసిఉన్న ఫొటోను షేర్ చేశారు.. సుశ్రీ మిశ్రా హీరోయిన్‌గా నట ిస్తున్న ఈచిత్రంలో విద్యా మాలవడే, జస్విందర్ గార్డనర్, సంగయ్, రాహుల్ టాండన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.. విశా ల్, తనిష్క్, చెట్టాస్ ఈచిత్రానికి సంగీతం అంది స్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. వచ్చేఏడాదిలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'జిటిఎ' సినిమా ట్రైలర్ రిలీజ్

చైతన్య పసుపులేటి, హీనా రాయ్ జంటగా అశ్వద్ధామ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో డాక్టర్ సుశీల నిర్మిస్తున్న చిత్రం జిటిఎ (గన్స్, ట్రాన్స్ యాక్షన్) .విభిన్నమైన కథాంశంతో ఆద్యంతం ఆసక్తిక రంగా ఈసినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు దీపక్ సిద్ధాంతన.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ వేడుక హైదరాబాద్‌లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు ఆకాష్ పూరి, నందు హాజరయ్యారు. వీరు ట్రైలర్‌ను విడుదల చేశారు. మారన్న కే రాబిన్ సంగీతం



అందిస్తునానరు.. ఇప్పటికే ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. త్వరలో విడుదల కానుంది.. దర్శకుడు దీపక్ సిద్ధాంత్ మాట్లాడుతూ, ఈసినిమా కథ చాలా విభిన్నంగా ఉంటుందన్నారు. ఈసినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. రెగ్యులర్ కమర్షియల్ అంశాలతోపాటు ఈసినిమాలో ప్రతిఒక్కటీ అలరిస్తుందన్నారు. రొటీన్‌కు భిన్నంగా ఈసినిమా ఉంటుందన్నారు. ఆకాష్ పూరి మాట్లాడుతూ, ట్రైలర్ ఈవెంట్‌కు రావటం ఆనందంగా ఉంద న్నారు. చాలా బాగుందన్నారు. దర్శకుని వర్క్ బాగా నచ్చిందన్నారు. ఈసినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు.. కొత్తదనం కథలను తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. కార్యక్రమంలో నందు, హీరో చైతన్య తదితరులు మాట్లాడారు.


# 'వీరమల్లు' కబుర్లు...



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో హరిహర వీరమల్లు ఒకటి.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఈచిత్రం రూపొం దుతోంది.. ఈచిత్రాన్ని విల క్షణ దర్శకుడు క్రిష్ జాగర్ల మూడి తెరకెక్కి స్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. భారీ బడ్జెట్‌తో పవన్‌కల్యాణ్ తొలి పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీంతో సినిమా పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి... తాజాగా ఈసినిమా నుంచి ఓ ఆన్ లొకేషన్ స్టిల్ సోషల్ మీడియా లో వచ్చి వైరల్ అవుతోంది.. వీరా లుక్‌లోనే పవన్ రీసెంట్‌గా రెడీ చేసిన గడ్డ గెటప్‌తో కన్పిస్తు న్నారు.. షూట్ బ్రేక్‌లో లొకేషన్‌లో ఉన్న ఇతర ఆర్టిస్టులతో పవన్ కన్పిస్తున్నారు.. తాజాగా ఈ ఫొటో తెగవైరల్ అవుతోంది.. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటోంది.

# 'మహమ్మారి'ని జయించి సెట్లోకి..

ఇండస్ట్రీలో మంచి హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు . అయితే ఆమె కొన్ని నెలల క్రితం తాను బ్రెస్ట్‌క్యాన్సర్ బారినపడ్డానంటూ హీరోయిన్‌గా హంసానందిని ప్రకటించిన వైనం తెలిసిందే. అంతేకాదు ఆమె గుండుతో ఉన్న ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.. ఈ వ్యాధి తనకు జన్యపరంగా వచ్చిం దని గతంలో తనతల్లికి ఉండేదని ఆమె దీని కారణంగానే మృతి చెం దిందని చెప్పిషాకిచ్చింది.. దీన్ని జయిస్తానని అందుకు చికిత్స జరుగుతోందని కీమో థెరపీ కారణంగా జుట్టు తీసేయాల్సి వచ్చిం దని కూడ పేర్కొన్నా రామె.. ఆ తర్వాత వైద్యుల సూచనలు పాటిస్తూ ఆమె క్యాన్సర్‌ను జయించింది.. తాజాగా ఆమె కోలుకోవటంతో మళ్లీ సెట్‌లో సందడి చేయటం స్టార్ట్‌చేశారు. గతంలో మాదిరిగా జోష్‌తో హంసానందిని ఓ సినిమా సెట్‌లో సందడి చేస్తున్న వీడియో, ఫొటోలు ప్రస్తుతం అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.. తన పుట్టినరజు డిసెంబర్ 8న జరుపుకుంది.. ఈ నేపథ్యంలో హంసానందిని సోషల్‌మీడియా వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేయటంతో పాటు కొత్త సినిమా షూటింగ్ లొకేషన్‌కు సంబంధించి ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకున్నారామె.. ' సినిమా సెట్‌లోకి రావటానికి నేను మళ్లీపుట్టానని ఫీలవుతున్నానని, సినిమా టీమ్‌తో పుట్టినరోజు వేడుక చేసుకున్నాను.. కెమెరా ముందుకు వచ్చిన క్షణాన నేను మళ్లీ బ్రతికే ఉన్నానని ఫీలింగ్ కల్గిందని పేర్కొన్నారు. మీ అందరి ప్రేమ సపోర్ట్ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదని నన్ను సపోర్ట్‌చేసిన వారందరికీ హగ్గులు, కిస్సులు అని పోస్ట్‌చేశారామె.




# 'కల్యాణం కమనీయం'. రిలీజ్ డేట్

యువ హీరో సంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియభవానీ శంకర్ నాయికగా నటిస్తోంది. ఈచిత్రంతో ఆమెటాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది... పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు.. తాజాగా



కల్యాణం కమనీయం సినిమా టైటిల్ మోషన్ పోస్టర్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈ టైటిల్ మోషనల్ పోస్టర్ ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. ప్లెజంట్ విజువల్స్‌కు అంతే అంద మైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో ఆకట్టుకుంటోంది.. కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మిస్తూ యువ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్న యూవీ కాన్సెప్ట్స్, ఈచిత్రంతో మరోసారి హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈసినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.

# సైంటిఫిక్ థ్రిల్లర్‌గా 'ఎంతవారు గాని'



సూర్య శ్రీనివాస్, షెర్రీ అగర్వాల్ ప్రధాన పాత్రల్లో ఎన్.శ్రీనివాసన్ ను దర్శకుడిగా పరిచయం చేస్తూ రాజశేఖర్ అన్న బీమోజు, సురేంద్ర కారుమంచి, శివ, ముప్పరాజు సం యుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎంవారు గాని,.. సైంటిఫిక్ థ్రిలర్‌గా రూపొం దుతున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ హీరో అడివి శేష్ విడుదల చేశారు. టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొల్పింది.. ఈచిత్రం ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోపాటు సస్పెన్స్, రొమాన్స్ కూడ ఉంటుందని ఈ వీడియో ద్వారా వెల్ల డించారు.. యూత్ ఆడియెన్స్ అట్రాక్ట్ అయ్యే ఓ డిఫరెంట్ పాయింట్‌తో ఈసినిమా రూపొందుతోందని తెలిపారు. ఈ టీజర్ చూసిన అడివి శేష్ ఎంతో బాగా నచ్చిందని చెబతూ, యూనిట్‌ను అభినం దించారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ తెలిపారు. ఈచిత్రానికి విజయ్ కూరాకుల సంగీతం అందిస్తున్నారు.

# 'ఐలవ్ యు ఇడియట్'

అవిరుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్, శ్రీమతి వసంత సమర్పణలో ఎపి అర్జున్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఐలవ్‌యు ఇడియట్.. విరాట్, శ్రీలీల హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు.. రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. సాయికిరణ్ బత్తుల, సుదర్శన్ గౌడ్ బత్తుల, ఎపి అర్జున్ నిర్మాతలు.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ప్రొడ్యూసర్ సాయికిరణ్ బత్తుల మాట్లాడారు. బెక్కెం వేణుగోపాల్‌గారి ప్రజెన్స్‌లో మా సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు. మేం విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. మంచి చిత్రాలను ప్రేక్షకులు ఎల్లపుడూ ఆదరిస్తారని అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రాలను ఆదరిస్తారనే



నమ్మకంతో ఈసినిమాను నిర్మించామ న్నారు. సినిమా చాలా బాగా వచ్చిం దన్నారు. ప్రస్తుతం పెద్ద చిత్రాల్లో నటి స్తున్న శ్రీలీల, మా చిత్రంలో హీరోయిన్‌గా నటించారని, ఆమె అందం, అభినయం మా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటా యన్నారు. చిత్ర దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ, ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు గా ఈచిత్రం ఉంటుందన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని నిర్మిం చారన్నారు. ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# ఏడవడం కాదు ఎదురు తిరిగేలా..

తన విద్యార్థులు

**ఆటలు ఆడాలి, పతకాలు కొట్టాలి.. ఇంతవరకే ఆలోచించలేదా పిఇటి! వాళ్ల ఆరోగ్యంతోపాటు స్వీయరక్షణా ప్రధానమనుకున్నారు. జూడోలో శిక్షణిస్తూ మెరికల్లా తీర్చిదిద్దుతున్నారు. పోటీల్లో పతకాలు రాణించేలా ఆత్మవిశ్వాసాన్నీ నింపుతున్నారు. ఆరేళ్లలోనే పదుల కొద్దీ పతకాలు సాధించేలా చేశారు మంగళగిరి మీనా. తన గురించి తెలుసుకుందాం.**

మాది విశాఖపట్నం. ఇంటికి దగ్గర్లో స్వర్ణ భారతి స్టేడియంలో ఆటలు నేర్పుతోంటే.. ఒకటో తరగతిలో నాన్న నన్నూ చేర్చారు. అమ్మ హేమలత నాన్న శ్రీనివాసరావు. ఆటోడ్రైవర్. ఆయనకి కరాటేలో ప్రవేశముంది. క్రీడలంటే చాలా ఇష్టం. చాలా నేర్పుతున్నా.. నన్ను జూడో ఆకర్షించింది. పదేళ్లకే పోటీల్లోనై పాల్గొన్నా. మొదట సరదాగా నేర్చుకుంటున్నా అనుకున్నారంతా. పోటీలనే సరికి 'అమ్మాయికి పోటీలెందుకు? వేరే ఊరు పంపొద్దంటూ సలహాలు ప్రారంభమయ్యాయి. అమ్మా నాన్నల నమ్మకాన్ని నిలబెట్టాలన్న పట్టుదలతో, తొలిపోటీలోనే రజత పతకంతో తిరిగొచ్చా అప్పటిదాకా వద్దన్న వారే పొగడటం మొదలుపెట్టారు. తర్వాత జాతీయ స్థాయిలో స్వర్ణం సహా 30కి పైగా పతకాలను సాధించా.

**ఫిజిక్స్ వద్దనుకొన్నా...** చిన్నప్పటి నుంచీ కోచ్ దేవదానం.. బాగా చదివితేనే ఆటలనే వారు. దీంతో చదువునెప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. బుల్లయ్య కాలేజ్‌లో డిగ్రీ చదివా. కళాశాల తరపున త్రోబాల్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లలో పతకాలూ సాధించా. ఫిజిక్స్‌లో పిజి చేద్దామనుకున్నా. కానీ నా మనసంతా ఆటమీదే! అందుకే కాలేజీ పిఇటి, కోచ్.. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చదవమన్నారు. అందులో ఎక్కువగా మగవారే ఉంటారని ఆలోచిస్తుంటే.. 'కొత్త దారిలో వెళ్లడానికి వెనకాడొద్దు. భవిష్యత్తు బాగుంటుందని' ప్రోత్సహించారు. అదయ్యాక కొన్నాళ్లకే ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు అనకాపల్లి జె. నాయుడి పాలెంలో పిఇటిని.

**అలా వెనుతిరగొద్దనీ..** ఉద్యోగంలో చేరిన కొత్తలో రోడ్డు మీద ఒకతనో అమ్మాయిని వేధిస్తుండటం చూశా. ఆ అమ్మాయి ఏడుస్తూ పారిపోయేది ఇలాంటి అనుభవాలు చాలామందికి ఎదురవుతూనే ఉంటాయి. అందుకే ఏడవడం కాదు.. ఎదురు తిరిగేలా చేయాలన్నిపించింది. అమ్మాయిలకు జూడోలో శిక్షణివ్వాలనుకుంటున్నా అని పైవాళ్లకు చెబితే వింతగా చూశారు. అది శారీరక, మానసిక ఆరోగ్యాలతోపాటు ఆత్మరక్షణకీ తోడ్పడుతుందని వివరించాక అవకాశమిచ్చారు. మొదట్లో అమ్మాయిలూ 'కాళ్లూ, చేతులూ విరుగుతాయి. మాకే ఇబ్బంది. వదిలేయండి మేడమ్' అనే వారు జూడోతో మానసికంగా దృఢంగా ఉంటూనే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చని చెప్పేదాన్ని. ఉద్యోగ సమయంలో ఎలా సాయపడుతుందో నన్నే ఉదాహరణగా చూపా. అంతేకాదు.. వాళ్లతో కలిసి సాధనా చేసేదాన్ని. అలా క్రమంగా మార్పు తీసుకొచ్చా. ఇతర పాఠశాల, కళాశాలల విద్యార్థులకూ ఉత్సాహం బాగా ఆడేతపన ఉన్న వాళ్లని శిక్షణ ఇచ్చి పోటీలకూ తీసుకెళ్లేదాన్ని. దానికి ఇంట్లో వాళ్ల వెనుకాడేవారు. తీసుకెళ్లడం నుంచి ఇంటి వద్ద దింపడం వరకూ నాదే బాధ్యత అని ఒప్పించే దాన్ని. అవగాహన సదస్సులూ నిర్వహించే దాన్ని ఈ ఆరేళ్లలో నా శిష్యులు ఇద్దరు జాతీయ పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయిలో 45పైనే! ఒలింపిక్స్‌లో ఆడాలి, నా విద్యార్థుల్నీ అక్కడి వరకు నడిపించాలన్నది నా కల. శిక్షణ ఇవ్వడమే కాదు.. నేనూ మరింత నేర్చుకుంటూ సిద్ధమవుతున్నా. మా వారు స్వామి శ్రీనివాస్ ఫుట్‌బాల్ కోచ్. ఆయన ప్రోత్సాహమూ ఎక్కువే. ❑

# త్వరిత యవ్వనానికి కారణం

**12-14 ఏళ్ల వయసుకి నెలసరి ప్రారంభమవ్వడం సాధారణంగా భావిస్తాం. 8-10 ఏళ్లలోపే యవ్వనంలోకి అడుగు పెడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనికి కారణమేంటీ? అలాంటప్పుడేం చేయాలి? నిపుణుల సూచనలివిగో!**



నెలసరి ప్రారంభమవడం అంటే ప్రత్యుత్పత్తి అవయవాలు అభివృద్ధి చెందుతుండటమని అర్థం. అమ్మాయిల శరీరంలో ప్రధాన మార్పులన్నీ ఈ దశలోనే మొదలవుతాయి. 12-14 ఏళ్లలోపు ప్రారంభమైతే దీన్ని సహజంగానే పరిగణిస్తారు. త్వరిత యవ్వనం కొత్తేమీ కాదు. 10లోపు పిల్లల్లో గతంలో చాలా కొద్ది మందిలో నెలసరి కనిపించేది. అయితే కొవిడ్ తర్వాత ఈ సంఖ్య రెట్టింపు, మూడొంతులు పెరిగిన దాఖలాలున్నాయి. అయిదేళ్ల వయసు వారిలోనూ కనిపిస్తుండటమే సమస్య.

**విదేశాల్లోనూ ఇదే పరిస్థితి..** కారణమేంటి? ఆటలకు దూరమవడం, టివిలు, ఫోన్లు, కంప్యూటర్లకు అతుక్కుపోవడం, చిరుతిళ్లు, ఊబకాయం.. ఇలా బోలెడు కారణాలు. నాడీవ్యవస్థపై పడే దుష్ప్రభావాలు, ఆహారం ద్వారా లోనికెళ్లే కొన్ని రకాల రసాయనాలూ కారణం కావొచ్చన్నది నిపుణుల అభిప్రాయం. లాక్‌డౌన్‌లో ఇంటికే పరిమితమయ్యాం. గోల చేస్తున్నారనో, చదువు కోసమనో గ్యాడ్జెట్లకే పరిమితం చేశాం. ఒళ్లు పెద్దగా కదలక బరువు పెరిగి, ఆ ప్రభావమూ ముందస్తు నెలసరికి కారణమవుతోందట.

**ఇది సమస్యేనా!** శరీరం త్వరగా అభివృద్ధి చెందినంత మాత్రన మనసై ఎదగాలనేం లేదు. రక్తాన్ని చూసి పిల్లలు అయోమయ పడొచ్చు. కొందరు భయపడతారు కూడా. ఒక్కసారిగా హార్మోనుల్లో వచ్చే మార్పులు వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. శరీరంలో వచ్చే మార్పుల్నీ సానుకూలంగా తీసుకోలేకపోవచ్చు. చాలామందిలో నెలసరి తర్వాత ఎత్తు పెరగడం నెమ్మదిస్తుంది. పిసిఒడి, హార్మోనుల్లో అసమతుల్యత వంటివీ కనిపిస్తున్నాయి. ఇతరులతో పోల్చుకొని కుంగిపోవడం, ప్రవర్తన సమస్యలు, ఒత్తిడి వంటివి కనిపిస్తుంటాయి. కొన్ని సార్లు డిప్రెషన్‌కూ దారి తీయొచ్చు.

**మన బాధ్యతేంటంటే..** ఆరోగ్యకరమైన జీవన శైలిని అందించగలగాలి. వాళ్లకు స్నేహితుల్లా మారాలి. శరీరంలో మార్పులపై అవగాహన కలిగించాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్.. చెప్పాలి. ఆకర్షణలు, వాటి ప్రభావం వంటివి సహజం. వాటిని గమనిస్తూ దిశానిర్దేశం చేయాలేగానీ.. నిందించడం, కొట్టడం చేయొద్దు. అవీ మానసిక సమస్యలకు కారణమవుతాయి. ఏ చిన్న సందేహమొచ్చినా వైద్యుల సాయం తీసుకోవాలి. వాళ్లన అర్థం చేసుకుంటూ ప్రోత్సమిస్తూ సరైన మార్గంలో నడిపించాలి. ఆ బాధ్యత మనదే. ❑







**చెలి చిట్కా**

బాదంలో విటమిన్-ఇ, మాంసకృతులు సమృద్ధిగా ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువే. బరువు తగ్గాలను కు నేవారు రోజుకు నాలుగైదు బాదం నానబెట్టి పొట్టు తీసి తినాలి. ఇవి నాలుగు తిన్నా. పొట్ట నిండిన భావన కలుగుతుంది. శక్తి కూడా అందుతుంది. ❑

# మెడచుట్టూతా నిండుగా..

మెడచుట్టూతా నిండుగా.. ముంజేతుల వరకు ఎంబ్రాయిడరీ, పామ్‌పామ్, టాజిల్స్, లేస్‌లతో కలిసి సప్తవర్ణాల్లో మెరుస్తోంది పోంఛో. చలి నుంచి వెచ్చదనాన్నిచ్చేలా ఈ ఖాదీ వస్త్రశ్రేణి జీన్స్‌పై లేటెస్ట్ అవుట్‌ఫిట్‌గానూ ఒదిగిపోగలదు. రెగ్యులర్ టాప్‌గా మారి యువత అభిరుచికి అద్దం పడుతున్న ఈ పోంఛో డిజైన్స్ మీ మనసునూ.. దోచుకుంటాయి మరి.









# ఆరోగ్య భాగ్యం

# వాంతులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



రకాలు : 1

ట్రూ వామిటింగ్స్: శరీరం తనకు తానుగా వెలువరించేవి.

**2. ఆండ్యూస్ట్ వామిటింగ్స్ :** కావాలని కొందరూ, బ్రష్ చేసుకున్నప్పుడు వ్రేళ్లను నాలుక లోపలి వరకు చొప్పించి వాంతి చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. కొందరు ఎక్కువగా తిన్నప్పుడు, పైత్యం వాంతులు, కొత్త ఆహారం తిన్నప్పుడు, ప్రయాణాలు చేసేటప్పుడు, ఎత్తైన ప్రదేశాలు ఎక్కినప్పుడు వాంతులు అవుతాయి.

**ఇతర వ్యాధి లక్షణాలు :** వాంతులతో పాటు నోరు పొడిబారడం, తలనొప్పి, కన్‌ఫ్యూజన్, చిరాకు ఏడుస్తున్నా కన్నీళ్ళు రాకపోవడం, తలనొప్పిఊ, నీరసం, మైకం, తల త్రిప్పు విరేచనాలు, దగ్గు, ఆయాసం, కన్‌ఫ్యూజన్, పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు నొప్పి, చెమటలు పట్టడం, యూరిన్, వైరల్ ఇన్ఫెక్షన్స్, మూత్రం సరిగా రాకపోవడం వంటి ఇతర లక్షణాలుంటాయి. వాంతి తీవ్రత, శారీరక కారణాల్ని బట్టి 1. ప్రొసెటింగ్ వాంతులు (పాలు త్రాగిన తర్వాత కొంత పాలు వాంతి కావడం) 2.రిఫ్లెక్స్ వాంతులు-ఇతర శారీరక కారణాలతో వాంతి కావడం. 3. ప్రొజెక్టైల్ వాంతులు : వాంతి ఒక్కసారిగా కావడం, ఇది బ్రెయిన్ వ్యాధులు, బలవంతంగా తినిపించడం వల్ల జరుగుతుంది.

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** ఆపరేషన్స్ అయిన తర్వాత, మోషన్ సిక్‌నెస్, మైగ్రేన్ తలనొప్పి, పోషకాహార లోపం, దీర్ఘకాలిక రోగుల్లో, ఆంగ్జెటీ, స్ట్రెస్ ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** ఆస్పిరేషన్ న్యూమోనియా, ఎలక్ట్రోలైట్ వాటర్ ఇంబాలెన్స్, మెనింజైటిస్, చెవి ఇన్ఫెక్షన్స్, నీరం, తలనొప్పి, కన్‌ఫ్యూజన్, పోషకాహార లోపం, బరువు తగ్గడం, దంతాల ఎనామిల్ పొర పోవడం, చెవి ఇన్ఫెక్షన్స్ ఈసోపాజియల్ మ్యూకోసా దెబ్బతినడం, రిఫ్లెక్స్ ఈసో ఫాజైటిస్, అల్సర్స్ంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు: ..** చంటి పిల్లలకి 10-15 నిమిషాల బర్పింగ్ అవసరం, పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు, ఘనాహారం ఇచ్చేటప్పుడు, ఆటలాడేటప్పుడు నోట్లో ఏమి పెట్టకోకుండా, ఇన్ఫెక్షన్స్ రాకుండా చూసుకోవాలి. బెడ్‌రెస్ట్, రిలాక్స్‌గా తేలికపాటి జీర్ణ మయ్యే ఆహారం కొద్ది కొద్దిగా తినాలి. నిమ్మరసం, గ్రీన్ టీ, అల్లం టీ, పండ్లు, కిచిడీ, ఇడ్లీ, బ్రెడ్ లాంటివి తీసుకోవాలి. పండ్ల రసాలు, క్రొవ్వు, మసాలాలు, స్వీట్స్, జంక్‌ఫుడ్ తీసుకో రాదు గంజి, ఓఆర్ఎస్ త్రాగించాలి.

కారణాన్ని బట్టి చికిత్స అందిఆంచాలి. ఫుడ్ ఫాయిజనింగ్ కారణాల్ని బట్టి 24 గంటలైనా వాంతులు అవుతుంటే ఇవి ఫ్లూయిడ్స్, ఎక్కించాలి. అవసరమైతే ప్రో బయాటిక్స్ ఆంటిబయాటిక్స్ చికిత్స అందించాలి. కాఫీ, టీలు, పచ్చికూరగాయలు తీసుకోరాదు. పరిశుభ్రత అవసరం. ఆహారంలో అల్లం, పసుపు, వెల్లుల్లి, పప్పు దినుసులు, సీజినల్ ఫ్రైట్స్ తీసుకోవాలి. అమసరమైతే రక్తమల మూత్ర పరీక్షలు, స్కానింగ్, పిహెచ్ మానిటడింగ్ ఎండోస్కోప్ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారించి చికిత్స అందించాలి. ❑

# తులసి మొక్క గుబురుగా..

**ఇంటి ముందు కళకళలాడే తులసి కొన్ని సార్లు వడలిపోయినట్లు కనిపిస్తుంటుంది.** కొత్తగా.. తీసిన కొమ్మలను ఒకచోట మట్టిలో వేస్తే వాటి విత్తనాలతో కొత్తమొక్కలు మొలుస్తాయి. వీటిని మరొక తొట్టెలో నాటుకుంటే వెంటనే పాతది పికెసి కొత్త మొక్కను నాటుతుంటారు. ఉన్న మొక్కనే గుబురుగా, ఆరోగ్యంగా పెరిగేలా చేయొచ్చు అంటున్నారు నిపుణులు.

ఏపుగా పెరిగాక ఎండిన కొమ్మలను విడదీయాలి. పొదవుగా పెరిగిన కొమ్మల చివర్లనూ తొలగించాలి. మొదళ్లలో మట్టిని తిరగేసి, నాలుగైదు ఎండిన ఆవు పేడ పెళ్లలు, గుప్పెడు ఎర్రమట్టి, కొంచెం వేప పొడి వేయాలి. కొత్తగా వేసి ఈ మట్టి మిశ్రమాన్ని తడపాలి. తగినన్ని నీళ్లు పోసి మొక్కను ఎండపడేలా ఉంచాలి. నెల రోజుల్లోపు ఎండిన కొమ్మలు తీసిన చోట తిరిగి చిగురించడం మొదలుపెడుతుంది.



వచ్చే తులసీదళాలను పూజకు వాడుకోవచ్చు. తొట్టెలో నల్లమట్టి, ఎర్రమట్టి, వర్మికంపోస్ట్, వేపపొడిని కలిపిన మిశ్రమాన్ని మూడొంతులు నింపాలి. చిన్నచిన్న మొక్కలను అయిదింటిని తీసుకొని తొట్టె మధ్య, నాలుగు వైపులా వచ్చేలా నాటాలి. రోజూ మొదళ్లనుతడిపితే చాలు నీటిని తగినంతగా ఇస్తుంటే నెలోపు చిగుల్లు తొడిగి, తొట్టె అంతా తులసి మొక్కలతో నిండి పోతుంది. ❑

# వోమ ఫలితం దక్కాలంటే..

**పూర్వం ఒకరోజు** ఆరుగురు వేదపండితులు సమావేశమయ్యారు. 'మన ఆత్మ ఎవరు? ఏది పరబ్రహ్మం' అంటూ చర్చ మొదలు పెట్టారు. ఎంతకీ సమాధానం లభించలేదు. అప్పుడు వారంతా కలిసి ఉద్దాలక మహర్షి ఆశ్రానికి వెళ్లారు. ఆయన కూడా తనకు సంపూర్ణంగా తెలియదన్నాడు. 'వైశ్వానర ఉపాసన విద్య' (జఠరాగ్ని రూపంలో ఉండే పరమాత్మను ఉపాసించే పద్ధతి) తెలిసిన కేకయ రాజకుమారుడైన అశ్వపతి వద్దకు తీసుకువెళ్లాడు. అశ్వపతి వారిని స్వాగతించి సత్కరించాడు. విషయం విని, వారి ఉపాసన పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నాడు. ఒకాయన దేవతా లోకాన్ని, ఏలే వేదవేత్త సూర్యభగవానుణ్ని, మూడో పండితుడు వాయుదేవుణ్ని, నాలుగో విద్యాంసుడు ఆకాశాన్ని, ఐదో సాధకుడు జలదేవతను, చివరిగా ఉద్దాలక మహర్షి భూమిని పరమాత్మ స్వరూపంగా భావిస్తున్నామని చెప్పారు. అశ్వపతి అందరి మాటలూ విన్నాడు. ఆయా పద్ధతులవల్ల వారెలాంటి ప్రయోజనాలు పొందుతున్నారో చెప్పాడు. అదే సమయంలో అవి సమగ్ర ఉపాసనా మార్గాలు ఎందుకు కావో విశ్లేషిచాడు. అంతేకాదు అసంపూర్ణ పద్ధతుల్ని అనుసరించటంవల్ల ప్రతికూల ఫలితాలు వస్తాయంటూ స్పష్టంచేశాడు. అది విన్న అరుగుతూ సకాలంలో తాము ఆశ్వపతి వద్దకు వచ్చామని అనుకున్నారు అశ్వపతి ఇలా అన్నాడు. 'జ్ఞానులారా పరమాత్మతత్త్వం అనంతరం. ఆ వైశ్వానరుడి శిరస్సు స్వర్గలోకం, ఆయన కంటిచూపే సూర్యుడు. ప్రాణశక్తే వాయువు, శరీర మధ్యభాగం ఆకాశం లేదా అంతరిక్షం మూత్రాశయం జలం, పాదాలు భూమండలం. అలా అంతటా, అన్నిటా నెలకొన్న పరమాత్మను ఏదో ఒక అంశానికే పరిమితం చేసి ఆ ఒక్క కోణంలోనే ఉపాసించడం అసమగ్రమౌతుంది. సకల లోకాల్లో, సర్వ భూతాల్లో పరివ్యాప్తమై, అనాదిగా, నిరవధికంగా ప్రకాశించే పరమాత్మని ఉపాసించడమే సంపూర్ణ ఉపాసనా విధానం. ఈ పద్ధతిని అనుసరించేవారు సమస్తాన్నీ అన్నంగా, స్వానుభూతిగా, స్వస్వరూపంగా స్వాదిస్తారు. ప్రాణ, వ్యాన, అపాన, సమాన, ఉదాన అనే పంచ ప్రాణాల రూపంలో వర్ధిల్లే వైశ్వానరుడికి అన్నాన్ని ఆహుతిగా సమర్పిస్తారు. 'సమగ్రం, సంపూర్ణం అయిన ఆ వైశ్వానర ఆత్మను నేనే' అని అనుభూతి చెందుతూ చేసే ఉపాసన వల్ల అన్ని జీవులకు, ఆత్మలకు ఆహుతులు సమర్పితమై, హోమ ఫలితం చేకూరుతుంది. ఆకలి వేసినప్పుడు అమ్మకోసం ఎదురుచూసే పిల్లల్లాగా సాధకులు దీన్ని అనుసరించాలి' ఆ వివరణతో ఉద్దాలకుడి తోపాటు మిగిలినవారూ సందేహ నివృత్తి పొందారు. కేకయ రాకుమారుడి వద్ద సెలవు తీసుకుని సంతృప్తిగా, సంతోషంగా వెళ్లిపోయారు. ఇది ఛాందోగ్య ఉపనిషత్తులోని కథ.

ఆధ్యాత్మికం



# ముగ్గులకు ఆహ్వానం

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com



# మూడు పప్పుల వడ..

**కావాల్సినవి:** మినపప్పు, శనగపప్పు, పెసర్లు-50గ్రాముల చొప్పున, అల్లం-చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు- పది, ఉప్పు- తగినంత, పసుపు చిటికెడు, కారం, మెంతు లు, పావు చెంచా చొప్పున, పుదీనా-పావు కప్పు, కరి వేపాకు -రెండు రెబ్బలు, పచ్చి మిర్చీ-రెండు (చిన్నగా కోసుకోవాలి), ఉల్లిపాయ, ఒకటి (ముక్కలు), గరం మసాలా-పావు చెంచా, మరియాలు-పావు చెంచా.

**తయారీ :** పప్పులన్నింటినీ దాదాపు నాలుగు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత కచ్చా నచ్చాగా రుబ్బుకోవాలి. ఇందులో పై చెప్పిన పదార్థాలన్నింటిని చేర్చి, తగినంత ఉప్పువేసి బాగా కలపాలి. ఇప్పుడు పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేసి కాగనివ్వాలి. ఆ తర్వాత కొద్దిగా పిండిని తీసుకుని చేతికి నూనె రాసుకుని వడల్లా చేసి కాగుతున్న నూనెలో వేసి బంగార రంగు వచ్చే వరకు చక్కగా వేయించాలి. వీటిని కొబ్బరి చట్నీతో తింటే చాలా బాగుంటాయి. సాయంత్రాలు చిన్నారు లకు చేసి పెడితే ఇష్టంగా తింటారు. ❑

# సెలక్షన్‌కమిటీ ఛీఫ్‌గా వెంకటేశ్‌ప్రసాద్?

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా వైఫల్యంతో టీమ్‌ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన బిసిసిఐ ముందు చేతన్‌శర్మ సారథ్యంలోని అఖిలభారతసెలక్షన్‌కమిటీపై వేటువేసింది. ప్రపంచకప్‌కు సరైన జట్టును ఎంపికచేయలేదన్న సాకుతోరద్దుచేసింది. దరఖాస్తులు 200కుపైగా వచ్చాయి. వారిలో ఎంపికయ్యే నలుగురిపైనే ఇపుడు ఉత్కంఠ రేగుతోంది. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గ ఆఎవరన్న చర్చకూడా పతాకస్థాయిలోనడుస్తోంది. మాజీ క్రికెటర్లు నయన్‌మోంగియా, మనీందర్‌సింగ్, నిఃల్‌చోప్రాలు ఈరేసులో ఉన్నారన్న వార్తలురాగా తాజాగా టీమిండియా మాజీపేసర్ వెంకటేశ్‌ప్రసాద్‌పేరు సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఖరారుచేసినట్లు తెలుస్తోంది కర్ణాటకకు చెందిన ఈ మాజీ పేసర్ అభ్యర్థిత్వానికి క్రికెట్ అడ్వయిజరీ కమిటీకూడా మొగ్గుచూపిస్తోందని అంచనా. త్వరలోనే ఆతని పేరును బిసిసిఐ అధికారికంగాప్రకటిస్తుందని ఒక అధికారి చెప్పినట్లు క్రీడా వార్తలు వెలువడ్డాయి. ఈనెలాఖరులోనే కమిటీ ఛైర్మన్‌తోపాటు సభ్యులపేర్లుప్రకటిస్తాం. ఛైర్మన్‌రేసులో టీమిండియా మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్ ముందున్నాడు. బహుశా ఆతడికే రావచ్చు అని ఒక అధికారి తెలిపాడు. వెంకటేశ్ చీఫ్‌సెలక్టర్‌గా ఎంపికయితే ఇక బిసిసిఐలో కన్నడిగులదే రాజ్యం అవుతుంది. ఇప్పటికే బిసిసిఐ అధ్యక్షుడిగా కర్ణాటకకు చెందిన రోజర్‌బిన్నీ ఉంటే టీమిండియా హెడ్‌కోచ్‌గా అదే రాష్ట్రానికి చెందిన రాహుల్‌ద్రవిడ్ ఉన్నాడు. వీరికి జతగా వెంకటేశ్‌ప్రసాద్ చీఫ్‌సెలక్టర్గఆ వస్తే బిసిసిఐ టాప్‌ప్లేస్‌లో కర్ణాటకకు చెందినవారే ముగ్గురుంటారు. సెలక్షన్‌కమిటీలో ఛైర్మన్‌తోపాటు నలుగురు సభ్యులుండగా వీరిలో ఒకరిని టి20 ఆడిన అనుభవం ఉన్న ఆటగాడిని తీసుకోవాలనిబిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్ ఆడిన అనుభవం ఉన్న వారిని సెలక్షన్‌కమిటీలో తీసుకుంటే ఆతడు ఈ ఫార్మాట్‌కు అనుగుణంగా ఆటగాళ్లను ఎంపికచేసే ఛాన్స్ ఉంటుందని బిసిసిఐ యోచనచేస్తోంది.



# మహిళా తొలి టి20 ముంబయిలో షురూ!

**ముంబయి:** ఆస్ట్రేలియా మహిళాజట్టుతో ముంబయి వేదికగా ఆరంభం అయిన తొలి టి20లో తలపడేందుకు భారత జట్టుసిద్ధం అయింది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్న భారత బ్యాటర్ దేవికా వైద్యకు తుదిజట్టులో చోటు లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంజలి శర్వాణి భారత్‌తరపున అంతర్జాతీయ అరంగేట్రంచేస్తోంది. ఈసిరీస్‌కు ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ లానింగ్ దూరం కావడంతో మీలీ కెప్టెన్సీ బాద్యతలునిర్వహిస్తుంది. కాగా భారత పర్యటనలోభాగంగా ఆస్ట్రేలియా జట్టు ఐదు మ్యాచ్ల టి20 సిరీస్ ఆడుతుంది. ఆస్ట్రేలియా జట్టులో కెప్టెన్‌గాఆలిస్సా హీలీ, బెత్‌మూనీ, తహ్లియామెక్‌గ్రాత్, ఆష్లీ గార్డనర్, ఎల్లీస్‌పెర్రీ, గ్రేస్ హారిన్, అన్నాబెల్ సదర్లాండ్, జెస్ జోనాసెన్, అలానాకింగ్, కిమ్‌గార్త్, మేగాన్‌షూట్ ఉన్నారు. అలాగే భారత జట్టులో స్మృతి మంథాన, షెఫాలీవర్మ, జెమీమారోడ్రిగ్స్,హార్మన్‌ప్రీత్‌కౌర్, దేవికా వైద్య, రిచాగోష్, దీప్తిశర్మ, రాధాయాదవ్, అంజలి శర్వాణి, మేఘనాసింగ్, రేణుకాసింగ్ తదితులను ఎంపికచేసారు.




# నాభార్య ఎమ్మెల్యే

## సతీమణితో జడేజా ఫొటో వైరల్




**అహ్మదాబాద్, డిసెంబరు 9:** గుజరాత్ ఎమ్మెల్యేగా ఎంపికైన తన సతీమణి రివాబా జడేజాను టీమిం డియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ప్రశంసించాడు. ఇక ట్విట్టర్ వేదికగా ఆమె విజయాన్ని ప్రస్తావించిన జడేజా హాలో ఎమ్మెల్యే అంటూ అభినందించాడు. గుజరాతీలో ట్వీట్‌చేసిన జడేజా ఈ విజయానికి రివాబా పూర్తి అర్హురాలని అన్నాడు.

జామ్‌నగర్‌ని యోజకవర్గంలో పనులన్నీ వేగంగాజరిగిపోతాయని హామీ ఇచ్చిన జడేజా తన సతీమణిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ట్వీట్‌కు రివా బాతో కలిసి ఉన్న ఫోటోను ట్వీట్‌చేసిన జడేజా దానిపై ఎమ్మెల్యే గుజరాత్ అని క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈట్వీట్ వైరల్ అవు తోంది. యూఆర్‌మె ఎమ్మెల్యే అని జడేజాపాడుకుంటున్నాడంటూ అభిమానులు తమ ట్వీట్లు వెల్లువెత్తించారు.


రివాబా జడేజా తన ప్రత్యర్థిపై 15వేల పైచిలుకు ఓట్ల మెజార్టీసాధించింది. సతీమణి ఎన్నికలప్రచారంకోసం గాయం సాకుతో బంగ్లా పర్యటనకు దూరంగా ఉన్న జడేజా దగ్గరుండి రివాబాను గెలిపించుకున్నాడు.

ఆమెకు 57శాతం ఓట్లు లభించాయి జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీచేసిన ఆమ్ ఆద్మీ అభ్యర్థి కర్షన్‌భాయ్ కర్మూర్ 23శాతం ఓట్లు దక్కించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి బిపేంద్రసింహ్ జడేజాకి 15.5శాతంఓట్లువచ్చాయి.

# ఫిఫాపోటీల్లో మిస్‌క్రోయేషియా అట్రాక్షన్!

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022 తుది దశకు చేరింది. ప్రీక్వార్టర్స్ దశ ముగిసి క్వార్టర్‌ఫైనల్‌సమరానికి సిద్ధమైంది. బ్రెజిల్‌క్రోయేషియా మద్యనేడు జరిగే మ్యాచ్‌తో క్వార్టర్‌ఫైనల్ దశకు తెరలేపనుంది. ఈమెగా టోర్నీకి ముస్లిం దేశం అయిన ఖతార్ ఆతిథ్యం ఇవ్వడంతో అభిమానులు కఠిన ఆంక్షలమధ్య మ్యాచ్‌లు చూడాలి. దాంతో అభిమానులు అందాల విందులు మిస్సయ్యాయి. ప్రతి ఫిఫా ప్రంచకప్‌మాదిరిగా ఈటోర్నిల్లో అందాల సుందరిల ఆగమనం కూడా పెరిగింది. క్రోయేషియా బ్యూటీ ఇవానా నోల్ ఈసారి ఫిఫా పోటీల్లోప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిస్ క్రోయేషియా అయిన ఇవానా నోల్ ఖతార్‌చట్టాలను లెక్కచేయకుండా తన అందాలుప్రనదర్శించింది. దాంతో ఆమె ఫిఫా వరల్డ్‌కప్ 2022 అందాలభామగా ఫ్యాన్స్ పోస్టులు పెట్టారు. స్టాండ్స్‌లోని ప్రతి ఒక్కరూ తల తిప్పుకోకుండా ఉండలేకపోయారు. ఇవానా నోల్‌స్టాండ్స్‌లో నడుస్తూండగా ఖతార్‌ఫ్యాన్స్ ఆమెను ఫోటోలుతీసారు. ఈ ఫోటోను షేర్‌చేసిన ఈక్రోయేషియా బ్యూటీ థాంక్యూ యువర్‌సపోర్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ అవుతోంది. అయితే ఖతార్‌చట్టాలు ఉల్లంఘించిందని చూపేందుకే ఈఫిర్యాదులకోసం ఈఫోటోలు తీసారని ఆదేశ వ్యాపారి ఒకరు ట్వీట్‌చేసారు. మహిళలు సాంప్రదాయ దుస్తులుమాత్రమే ధరించాలి.

జర్మనీలో జన్మించిన ఇవానానోల్ ఏడేళ్ల వయసులోనే తల్లితండ్రులతో క్రోయే షియాకు వెళ్లింది. ఆమెకు ఇన్‌స్టా ఫాలోవర్లు పదిలక్షలమంది. 2018 ఫిఫాకు వస్తేనే ఆమె అందరినీ ఆకర్షించింది. ఖతార్‌చట్టాలపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒళ్లు కప్పుకునే దుస్తులు తనకు లేవని ఖతార్‌లోప్రపంచకప్ అనగానే ఫాన్స్‌కు ఎలాంటి నిబందనలు లేకుండా అనుమతిస్తారని భావించానని, కానీ రూల్స్ ఉన్నాయని తెలిసి షాక్ అయినట్లు తెలిపింది. డ్రెస్ కోడ్‌పాటించాలన్న నిబంధన తనకు ఆశ్చర్యంగా ఉందని ఒళ్లుమొత్తంకప్పుకునే డ్రెస్‌లు నాదగ్గరలేవని ఆమె వ్యాఖ్యలుచేసింది. అయినా వారి హిజామ్, నిఖబ్ అంటే గౌరవం ఉందని వారుకూడా ఇతరుల ఆచారాలు వ్యవహారాలను గౌరవించాలని, మామతం ప్రకారం మేం మాకు నచ్చిన దుస్తులు వేసుకోవచ్చంటూ సమర్థించుకుంది.






# మూడుదేశాలకు 'ఫిఫా' భారీ జరిమానా

**దోహా:** ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో కొన్నిదేశాలుని బంధనలు ఉల్లంఘించినట్లు ఫిఫా గుర్తించింది. ఈ క్రమంలోనే మూడుదేశాలకు భారీ జరిమానా విధిస్తున్నట్లు వెల్లడించింది. ఈ జాబితాలో సెమిఫైనల్స్‌చేరిన క్రోయేషియాతోపాటు, సెర్బియా, సౌదీ అరేబియాలున్నాయి. ఈ మూడింటిపై కలిపి లక్ష స్విస్‌ఫ్రాంక్స్ అంటే 97 లక్షలకుపైగా జరిమానా విధిస్తున్నట్లు ఫిఫా వెల్లడించింది. క్రోయేషియాపైనే ఎక్కువ ఫైన్ విదించింది. ఈ జట్టు అభిమానులు కెనడా గోల్‌కీపర్ మిల్టన్ బోర్యాన్‌ను అవహేళనచేసినట్లు ఫిఫా దర్యాప్తులో తేలింది. మిలన్ తల్లితండ్రులు క్రోయేషియాలోభాగమైన సెర్బియాకు చెందినవారు. 1995లో క్రోయేషియా దళాలు ఆప్రాంతాన్ని ఆక్రమించినపుడు ఈప్రాంత వాసులు ట్రాక్టర్లలో పారిపోయారు. ట్రాక్టర్ ఉన్న జెండాను చూపుతూ మిలన్‌నుక్రోయేషియా అభిమానులు ఎగతాళిచేసారు. దీనితో ఆజట్టుపై 50వేలస్విస్‌ఫ్రాంక్‌లు జరిమానా విధించారు. ఇకబ్రెజిల్‌మ్యాచ్‌సమయంలో సెర్బియా డ్రెస్సింగ్‌రూమ్‌లో ఒకజెండా కనిపించింది. దీనిలో కొసావో ప్రాంతంకూడా సెర్బియాలో భాగంగా ఉంది. మేం లొంగిపోవడంజరగదు అనే నినాదంకూడా ఉంది. ఈ ఫోటోలను కొసావో మంత్రి సోసల్‌మీడియాలో పోస్టుచేసారు. ఇది తెలిసిన ఫిఫా సీరియస్‌గా పరిగణించి సెర్బియా జట్టుపై 20వేల స్విస్‌ఫ్రాంక్‌లను జరిమానావిధించింది. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సక్రమంగా లేదని చెప్పిన ఫిఫా అర్జంటీనా మెక్సికోతో జరిగినమ్యాచ్‌ల్లో అతిచేష్టలకు పోయారు. ఈ క్రమంలో అంపైర్లు వారికి హెచ్చరికలుచేసారు. సౌదీ ఆటగాళ్ల ప్రవర్తన సంమంజసంగా లేకపోవడంతో 30వేల స్విస్‌ఫ్రాంకుల జరిమానా విధించారు. ఇలాంటి ఘటనలు సహించేదిలేదని ఫిఫా పాలకవర్గం హెచ్చరించింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు డూప్రీజ్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళల జట్టు మాజీ కెప్టెన్ మిగ్నాన్ దూ ప్రీజ్ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లకు వీడ్కోలు చెప్పింది. ఇప్పటికే వన్డేలు, టెస్టులకు గుడ్‌బై చెప్పిన మిగ్నాన్ తాజాగా టి20లనుంచి కూడా తప్పుకుంటున్నట్లు వెల్లడించింది. ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన దూ ప్రీజ్ ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచై జీలీగ్‌లలో మాత్రం ఆడుతుంది. ఈ ఏడాది బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వె ల్త్‌గేమ్స్‌లో డుప్రీజ్ చివరిసారిగా టి20 మ్యాచ్ ఆడింది. తన టి20 అంతర్జాతీయ కెరీర్‌లో 114 టి20లు ఆడిన డుప్రీజ్ 1805 పరుగులుచేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో ఏడు అర్థసెంచరీలున్నాయి. ఏప్రిల్‌లోనే ఆమె వన్డే,టెస్ట్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటిం చింది. కాగా 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో మిగ్నాన్ డుప్రీజ్ అరంగేట్రంచేసింది. 2011నుంచి 2016వరకూ కెప్టెన్‌గా కూడా బాద్యతలునిర్వహించింది. దక్షిణాఫ్రికా తరపున అత్యధిక వన్డేలు ఆడిన మహిళాక్రికెటర్ డుప్రీజ్‌కావడం గమనార్మం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికాలో ప్రతికూల పరిస్థితుల కారణంగా ఐటి కంపెనీ స్టాక్స్‌లో 10-27 శాతం దిద్దుబాటు ఉండే అవకాశం ఉందని క్రెడిట్ సూయిస్ నివేదిక తెలిపింది. చైనాలో కొవిడ్ ఆంక్షల సడలింపు నేపథ్యంలో ఆసియా-పిసిఫిక్ సూచీలు శుక్రవారం లాభపడ్డాయి. సెన్సెక్స్ చివరికి 389 పాయింట్లు నష్టపోయి 62,181.67పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 112.75 పాయింట్లు క్షీణించి 18,496.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.27 వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫ్లేమ్ ఎంటర్‌ప్రైజెస్‌లో 100 శాతం వాటాలను రూ.660 కోట్లకు కొనుగోలుచేయాలని వీగార్డ్ ఇండస్ట్రీస్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ షేరు 3.49శాతానికి పైగా పెరిగి రూ.258 వద్ద నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధిపై హెచ్‌సిఎల్ టెక్నాలజీ సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో కంపెనీ షేరు శుక్రవారం 6.50శాతం క్షీణించి 1,029.80 రూపాయల వద్ద నిలిచింది.



# వర్క్ ఫ్రం హోమ్ యేడాది పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** వర్క్ ఫ్రం హోం వెసులుబాటు నుంచి ఆఫీసులకు వెళుతున్న పలు స్పెషల్ ఎకనామిక్ జోన్ల (సెజ్)లో పని చేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. దేశంలో ఐఆర్ ప్రత్యేక ఆర్థిక మంగళ్ల యూనిట్లలో ఉన్న ఐటి, ఐటి ఆధారిత కంపెనీల్లోని 100 శాతం మంది ఉద్యోగులకు ఇంటి నుంచి పూర్తి పనిని అనుమతించింది. వచ్చే యేడాది డిసెంబరు ఇంటే 2023 డిసెంబర్ వరకు ఇంటి నుంచే పనిచేసుకోవచ్చు. దీనికి సంబంధించి వాణిజ్య మంత్రిత్వ శాఖ కొన్ని షరతులతో కూడిన ఆదేశాలు జారీచేసింది. మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం ఒక యూనిట్ తన ఉద్యోగులను ఇంటి నుంచి లేదా సెజ్ వెలుపల ఏ ప్రదేశం నుండైనా పనిచేసుకోవడానికి అనుమతించవచ్చు. ప్రస్తుతానికి సెజ్‌లలో మొత్తం ఉద్యోగుల్లో సగం మంది, గరిష్టంగా ఒక సంవత్సరం పాటు ఇంటి నుంచి పని చేయడానికి అనుమతి ఉన్న విషయం విదితమే. సెజలలోని యూనిట్ యజమానులు సంబంధిత జోన్‌ల డెవలప్‌మెంట్ కమిషనర్‌కు సమాచారం అందించి సంబంధిత ఆమోద పత్రం పొందాలి. భవిష్యత్తులో ఇంటి నుంచి పని ప్రారాంభించాలనుకునే యూనిట్లు ఇంటి నుంచి పని ప్రారంభించే తేదీకి లేదా ముందు మెయిల్ చేయాల్సి ఉంటుంది. కానీ ఎవరెవరు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారనేది బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఉద్యోగులు ఇంటి నుంచి పని చేయడానికి ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు లేదా ఇతర పరికరాలను అందించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.



# ఆల్‌టైమ్ గరిష్టానికి ఎస్ బ్యాంకు

**ముంబై, డిసెంబరు 9:** భారతీయ రిజర్వ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగి యాజమాన్య బాధ్యతలతో పాటు కొత్త పెట్టుబడులు పెట్టడంతో ఎస్ బ్యాంకు మళ్లీ పుంజుకుంటోంది. శుక్రవారం మార్కెట్లో యేడాది గరిష్టానికి చేరుకున్న స్టాక్ రికార్డుల మోత మోగిస్తోంది. స్టాక్ తాజా పెరుగుదల రెండేళ్ల గరిష్ట ధర కావడంతో ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇంట్రాడేలో 14.93శాతం పెరిగింది. గతంలో కూడా ఇదే విధంగా భారీగా లాభపడింది. దీంతో స్టాక్ ధర బిఎస్‌ఇలో గత ముగింపు అయిన రూ.17.75 నుంచి రూ.20.40కు చేరుకుంది. ఈ క్రమంలో మొత్తం 616.23 లక్షల షేర్లు చేతులు మారగా వాటి విలువ రూ.120.47 కోట్లుగా నిలిచింది. దీంతో కంపెనీ మార్కెట్ టర్నోవర్ దాదాపు రూ.50వేల కోట్లకు చేరుకుంది. ఎస్ బ్యాంకు రెండు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం, ఇటీంల బ్యాంకింగ్ రంగంలోని షేర్లు భారీగా లాభపడడం వంటి కారణాలతో ఎస్ బ్యాంకు స్టాక్ భారీగా లాభపడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ఎస్ బ్యాంకులో రూ.8వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టాలని జులై రెండు ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ ప్రతిపాదించాయి. ప్రైవేట్ ఈక్విటీ మేజర్లు కార్లైల్, అడ్వెంట్ ఎస్ బ్యాంకులో 9.99 శాతం వరకు వాటాను కలిగి ఉండడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అంగీకారం తెలపడం ఇప్పుడు ఇన్వెస్టర్లకు కలిసొచ్చింది.




## వాణిజ్యం

# ఆటోమొబైల్ టాప్ గేర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** గత నెలలో వాహన రిటైల్ విక్రయాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయని వాహన డీలర్ల పరిశ్రమ సమాఖ్యా ఫాడా తెలిపింది. ప్రయాణికుల, ద్విచక్ర, వాణిజ్య వాహనాలు ఇలా అన్ని విభాగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. నవంబరులో మొత్తం వాహన రిటైల్ విక్రయాలు 26శాతం పుంజుకున్నాయని పేర్కొంది. క్రితం యేడాది ఇదే సమయంలో 18,93,647 యూనిట్లు విక్రయాలు జరగ్గా, ఈ యేడాది అది 23,80,465 యూనిట్లకు చేరినట్లు వెల్లడించింది. బిఎస్-IV నుంచి బిఎస్- VI కు మారిన 2020 మార్చి నెలకు పక్కనపెడితే, భారత వాహన పరిశ్రమ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు నవంబరులో జరిగాయి అని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. పండుగ సీజన్ ముగిసినప్పటికీ, విక్రయాలు భారీ ఎత్తున కొనసాగాయని పేర్కొన్నారు. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం అందుకు దోహదం చేసినట్లు తెలిపారు. ప్రయాణికుల వాహన విక్రయాలు 21శాతం పెరిగి 3,00,922 యూనిట్లకుచేరినట్లు సింఘానియా తెలిపారు. సరికొత్త మోడళ్ల అందుబాటులోకి రావడం, కొత్త వాహనాల విడుదల, గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడం వంటి అంశాలు విక్రయాల వృద్ధికి దోహదం చేసినట్లు పేర్కొన్నారు. కాంపాక్ట్ ఎస్‌యువి, ఎస్‌యువిల్లో పెద్ద వేరియంట్ మోడల్ కార్ల విక్రయాలు పెరిగాయని తెలిపారు. మరోవైపు ద్విచక్రవాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 14,94,797 యూనిట్ల నుంచి 24శాతం పెరిగి 18,47,708 యూనిట్లకు చేరినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో వాణిజ్య వాహన విక్రయాలు 33శాతం పెరిగి 79,369 యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 81శాతం, ట్రాక్టర్ల అమ్మకాల్లో 57శాతం వృద్ధి నమోదైంది. వాహన తయారీ సంస్థలు ధరల్ని పెంచుతున్నాయని ఫాడా గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో కిందిస్థాయి వేరియంట్ల వాహనాలపై సంస్థలు రాయితీ ప్రకటించే అవకాశం ఉందని తెలిపింది. అలాగే సంవత్సరాంతం నేపథ్యంలో పాత స్టాక్ పూర్తి చేయడం కోసమూ కంపెనీలు ప్రయోజనాలను ప్రకటించొచ్చని అంచనా వేసింది. ఫలితంగా డిసెంబరులోనూ విక్రయాలు భారీ ఎత్తున జరిగే అవకాశం ఉందని తెలిపింది. అయితే రానున్న రోజుల్లో దిచక్ర, ఎంట్రీలెవెల్ స్థాయి వాహన కొనుగోలు భారంగా మారొచ్చని తెలిపింది.



# ఎఫ్‌ఎంసిజిపై తగ్గుతున్న ఒత్తిడి: ఐటిసి సిఎండి

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఎఫ్‌ఎంసిజి రంగంపై ద్రవ్యోల్బణం పరమైన ఒత్తిడి కొద్దిగా తగ్గుతోందని ఐటిసి సిఎండి సంజీవ్ పురి తెలిపారు. ప్రస్తుతం భారీ ద్రవ్యోల్బణం కారణంగా గ్రామీణ మార్కెట్లలో అమ్మకాలు ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ రాబోయే రోజుల్లో మరింత మెరుగుపడనున్నాయని ఆయన చెప్పారు. పరిశ్రమల సమాఖ్య సిఐఐ నిర్వహించిన గ్లోబల్ ఎకనామిక్ పాలసీ సమ్మిట్ 2022 లో కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పురి ఈ విషయాలు వివరించారు. ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థానంలోనే ఉందని పురి చెప్పారు. గతంలో దాదాపు అయిదేళ్లలో పెరిగేంత స్థాయిలో ప్రస్తుతం చాలా మటుకు ఉత్పత్తుల ధరలు పెరిగిపోయాయని, వినియోగ ధోరణులపై ఇవి ప్రభావం చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే వర్ష పాత ధోరణులను బట్టి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ మెరుగ్గానే ఉండబోతోందని చెప్పారు. మరోవైపు పెట్టుబడులకు ప్రస్తుతం స్థూల ఆర్థిక పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని పురి తెలిపారు.




# హైదరాబాద్‌కు బిల్‌గేట్స్, సత్య నాదెళ్ల

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చేయేడాది ఫిబ్రవరి 24 నుంచి 26వ తేదీ వరకు బయో ఏసియా 20వ వార్షిక సదస్సు హైదరాబాద్ వేదికగా జరగనుంది. ఈ సదస్సులో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర ఎంఎస్‌ఎంఇ విభాగంతో బయో ఏషియా భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోనుంది. ఏషియాలో అతిపెద్దదైన లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్ వేదికగా బయో ఏసియా సదస్సుకు తెలంగాణ ప్రభుత్వం యేటా నిర్వహిస్తోంది. ఆ సదస్సులో ఎంఎస్‌ఎంఇలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయిస్తారు. ఇందులో వైద్య ఉపకరణాలు, ఫార్మా స్యూటికల్స్‌తో పాటు అనుబంధ పరిశ్రమలకు చెందిన 60 ఎంఎస్‌ఎంఇలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సదస్సులో హెల్త్‌కేర్, లైఫ్‌సైన్సెస్ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలతో పాటు స్థానిక సంస్థలు భాగస్వాములుగా ఉంటున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ వెల్లడించారు. సదస్సుకు అనేక మంది నోబుల్ బహుమతి విజేతలతో పాటు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల, నోవార్టిస్ సిఇఒ వాస్ నర్సింహన్, మెడ్‌ట్రానిక్స్ సిఇఒ జెఫ్ మార్తా వంటి ప్రముఖులు హాజరవుతున్నట్లు బయో ఏసియా సిఇఒ శక్తి నాగప్పన్ వెల్లడించారు.



# రియల్ మీ నుంచి 10ప్రో

**ముంబై, డిసెంబరు 9:** రియల్ మీ రియల్ మీ10ప్రో సిరీస్‌ను భారతదేశంలో ఆవిష్కరించింది. డేర్ టు లీప్ స్పిరిట్‌తో నంబర్ సిరీస్‌లోని ప్రతి ఉత్పత్తిలో గణనీయమైన సాంకేతిక పురోగతిని అందించడానికి కట్టుబడి ఉన్న ఎ-స్థాయి రియల్‌మీ 'స్పైర్' వ్యూహంతో రియల్‌మి తదితర దశ వృద్ధిలోకి ప్రవేశిస్తుంది. రియల్ మీ 10 ప్రొ 5జి భారతదేశపు మొదటి 2160 హెచ్‌జెడ్ పిడబ్ల్యూఎం డిమ్మింగ్‌తో ఫ్లాగ్‌షిప్-లెవల్ 120హెచ్‌జెడ్ కర్వ్ విజన్ డిస్‌ప్లేతో కూడిన సెగ్మెంట్ యొక్క మొదటి స్మార్ట్‌ఫోన్. డైమెన్సిటీ 1080 5జి చిప్‌సెట్ ద్వారా ఆధారితం, ఇది 173 గ్రాముల బరువున్న అల్ట్రా-లైట్ బాడీతో ఆకర్షనీయమైన హైపర్ స్పేస్ డిజైన్, భారత 5000ఎంఎహెచ్ బ్యాటరీ, ఫ్లాగ్‌షిప్ స్థాయి 108 ఎంపి ప్రోలైట్ కెమెరాను కలిగి ఉంది. ఇది గోల్డ్, డార్క్ మాటర్, నెవిలిబ్లూ రంగుల్లో లభ్యమవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.